# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 15, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- III నంబరు -- 6

శక సంవత్సరం - 1932, ఫాల్గుణం - 24

**TUESDAY, THE 15th MARCH, 2011**

**13 L.A. VII SESSION, VOL—III No. - 6**

***24 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి  బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ  ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : పద్దెనిమిదవ రోజు)**

మంగళవారం, మార్చి **15, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

3. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

4. ప్రకటన
ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి

5. సభా కార్యక్రమం
ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి చేసిన ప్రభుత్వ ప్రకటనపై లఘుచర్చ

---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## మంగళవారం, మార్చి 15, 2011

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ ముందు స్థానాలలోకి వచ్చి నిలబడి '' జై తెలంగాణా, జై జై తెలంగాణా, వియ్ వాంట్ తెలంగాణా '' అంటూ నినాదాలు చేయసాగారు. )

( అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Welcome back to the House.

(SOME MEMBERS FROM THE CONGRESS PARTY CONTINUED RAISING SLOGANS, "JAI TELANGANA, WE WANT TELANGANA")

I was very happy to see you in the House. That is why I said "welcome back to the House." But I did not expect this kind of welcome.

(SLOGANS CONTINUED)

Please ask your Members to go back to their seats. మీరు మీ స్థానాలలోకి వెళ్లి ప్రొటెస్ట్ చేయండి. నా ఛేంబర్‌లోకి రండి నేను మాట్లాడతాను. ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్. During tea break, please come to my chambers. I will discuss with you how to come in a different form. We can definitely talk about it. Please come to my chambers after this. I will talk to you. Now, please go back to your seats. I am in receipt of Adjournment Motions.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. Adjournment Motion given notice of by Sri Ambati Brahmanaiah Garu and others regarding the need to discuss the Award of Brijesh Kumar Tribunal on the Krishna Waters is disallowed.

2. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need to discuss the problem of drinking water likely to arise during the coming summer season especially in twin cities is disallowed.

3. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to render assistance to ryots who lost their crops due to cyclones and untimely rains in the State is also disallowed.

4. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the alleged scarcity of drinking water in the State is also disallowed.

All the Adjournment Motions are disallowed. Now let us move on to the question hour. దయచేసి అందరూ కూర్చోండి.

(గౌరవ ఉప సభాపతి సూచన మేరకు కాంగ్రెసు సభ్యులు వెనక్కి వెళ్లి తమతమ సీట్లలో ఆశీనులయ్యారు. )

Now, let us go on with the business. There are very good questions listed today.

( తెలుగు దేశం పార్టీకి చెందిన పలువురు సభ్యులు తమ సీట్లలో నిలబడి

'కృష్ణా జలాలను కాపాడాలి',
'ఆల్‌మట్టి పెంపుతో ఎడారిగా మారనున్న కృష్ణా పరీవాహక భూములు,'
'కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు పేలవంగా రాష్ట్ర వాదన,'
'రైతుల పట్ల శాపంగా మారిన బ్రిజేష్ కుమార్ తీర్పు' అనే ప్ల కార్డులను చూపసాగారు.

అనంతరం స్పీకర్ పోడియంలోకి వచ్చి
'రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను కాపాడండి.
'కాపాడాలి కాపాడాలి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి, ' అంటూ నినాదాలు చేయసాగారు. )

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): గవర్నమెంట్ ఏమీ మాట్లాడటం లేదు. బెల్లం కొట్టిన రాయిలాగా వుంది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): ప్రభుత్వం ఈ తీర్పుపై 100 రోజులలోగా నిర్ణయం తీసుకోవాల్సివుంది. కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ డెల్టా భూములు నీరు లేక ఎండిపోయే పరిస్థితులు ఏర్పడతాయి. కృష్ణా జలాలను కాపాడాలి.

MR.DEPUTY SPEAKER: Why don't you come in a different form? You have raised the matter in the BAC. We will take up the matter in the Short Discussion. I agree that it is an important matter. We will take it up for discussion.

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: Please give me mike Sir.

MR.DEPUTY SPEAKER: I can't give you mike to speak on the Adjournment Motion.

(MEMBERS FROM TDP CONTINUED RAISING SLOGANS)

I have already advised the Members to please come to my Chambers. We will discuss the issue. Now, please go back to your seats.

SRI P.KESHAV: Let the Government respond Sir.

MR.DEPUTY SPEAKER: Mr.Muddukrishnama Naidu does not want the Government to respond. I have been telling him. He does not want the Government to make an appeal. You please advice the Member. We cannot go on like this. Whatever priorities you have listed, as per the priorities we will go ahead. There are four different Adournment Motions given today. If I allow you to speak on the Adjournment Motion, I will have to allow others also. How is it possible?

ఉ.9.10

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు – కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు పేలవంగా రాష్ట్ర వాదనలు, ఆలమట్టి ఎత్తు పెంపుతో ఎడారిగా మారుతున్న కృష్ణా పరీవాహక భూములు, రాష్ట్ర రైతుల పట్ల శాపంగా మారిన బ్రిజేష్‌కుమార్ తీర్పు ... అని నినాదాలు చేస్తూ సభలో పేపర్ బ్యానర్స్‌ను ప్రదర్శించారు.)

MR.DEPUTY SPEAKER: There are several issues in the House today. Question hour is also very important. Whatever priorities you have given, I discussed those priorities with you in the BAC.

(కాపాడండి, కాపాడండి, రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను కాపాడండి అంటూ పెద్దపెట్టున పదేపదే నినాదాలు చేయసాగారు పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు .)

శ్రీ పి. కేశవ్ (మైకు లేకుండా) ః తమరి నియోజకవర్గం కూడా ఎఫెక్ట్ అవుతోంది సార్ దీని వల్ల . మీ నియోజకవర్గం కూడా ఎఫెక్ట్ అవుతుంటే గవర్నమెంటు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుంటోందేమి సార్? కనీసం రెస్పాండ్ అవమని చెప్పండి.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు ... మార్చొద్దు మార్చొద్దు రాష్ట్రాన్ని ఎడారిగా మార్చొద్దు – కాపాడాలి, కాపాడాలి రాష్ట్రరైతాంగ ప్రయోజనాలను కాపాడాలి అంటూ పదేపదే పెద్దపెట్టున నినాదాలు చేయసాగారు. )

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, ఛైర్‌తో సహకరించమని నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. Let the House be in order. Let all the Hon'ble Members of the Assembly cooperate with the Chair in keeping the House in order. When the Government is ready, ఈ మధ్యకాలంలో మీరు చూశారు అధ్యక్షా, గవర్నమెంటు ఎంత పాజిటివ్‌గా, సంబంధిత మంత్రులు గానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ ప్రజా సమస్యలపై తప్పకుండా స్పందించాలని ప్రతి విషయంలో స్పందిస్తుంటే – ప్రభుత్వం నుంచి స్పందన ఎక్కువైందని వీళ్లు భయపడుతున్నారు సార్ ! దయచేసి ఛైర్‌కు సహకరించమని కోరుతున్నాను. Let the House be in order. According to your direction, the Minister will definitely raise and tell as to the position of the Tribunal Orders. Let the House be in order.

MR.DEPUTY SPEAKER: There are other Adjournment Motions also. ఛైర్ నుంచి మీకు అనుమతి వచ్చినపుడు తప్పకుండా మీరు మాట్లాడతారు.  I cannot allow for a discussion on this.

(ఈ దశలో పోడియం వద్ద వున్న టిడిపి సభ్యులు ... రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను కాపాడండి, కాపాడాలి కాపాడాలి రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను అంటూ నినాదాలు చేయసాగారు. )

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: Speaker Sir, allow me to speak.

MR.DEPUTY SPEAKER: Muddukrishnama Naidu Garu, you have to understand. The Government is entitled to appeal to all the Members. Go back to your seats. I cannot give you mike to speak on Adjournment Motions.

(INTERRUPTIONS CONTINUED)

Many Hon'ble Members have attended the House today. I thought question hour will go on very well. But it is very unfortunate.

(INTERRUPTIONS)

The House is adjourned for half-an-hour.

(Then the House adjourned at 9.13 a.m.)

ఉ.11.10

***(THE HOUSE RE-ASSEMBLED AT 11.12 A.M. WITH THE HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)***

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(INTERRUPTIONS FROM SRI GALI MUDDUKRISHNAMA NAIDU, MEMBER, TDP)

MR.DEPUTY SPEAKER: Yes, the Minister will respond. There were some discussions inside the Chambers.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః మాకు మైకు ఇస్తే ఏమి కావాలో చెబుతాము. తరువాత మంత్రి గారిని చెప్పమనండి. ఇందులో మేము ఏమి అన్‌పార్లమెంటరీ మాట్లాడం కదా. పార్లమెంటరీ పద్ధతిలో సబ్జక్టు చెబుతాము. రాష్ట్రానికి సంబంధించిన సబ్జెక్టు.

MR.DEPUTY SPEAKER: On the subject, I cannot permit. I cannot give you mike to speak on Adjournment Motions.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః ఎన్నిసార్లు ఇవ్వలేదు సర్. లేదంటే ఎలా? ఇంతకుముందు అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మైకు ఇచ్చారా, లేదా అనేది రికార్డ్సు చూడండి. అర్థ గంట వాయిదా అన్నారు. రెండున్నర గంటలు వాయిదా వేశారు. మేము ఏమి అడుగుతామో దాని మీద గవర్నమెంట్ రియాక్ట్ అయితే బాగుంటుంది.

MR.DEPUTY SPEAKER: Yes, all the questions are postponed.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ముద్దుకృష్ణమ నాయుడు గారు ఆన్ ది సబ్జక్ట్ I cannot allow you to speak. Once again, If you want to make your demand to the Government, I will let you do that. సబ్జక్ట్ పైన మాట్లాడుతానని మీరు అడుగుతున్నారు. ఇంతసేపు మనం చర్చించుకున్నది ఆ సబ్జక్టుపైన ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం తరపున వాళ్లు ఇచ్చిన సమాధానానికి మీరు అంగీకరిస్తే...........

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః నాలుగు గోడల మధ్య కాదు సర్..........

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌ః అవునండీ, సబ్జక్టు మీద కాకుండా if you want to make a demand of what you wanted, I will allow you to speak. What is the demand? చెప్పండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః బచావత్ అవార్డు తరువాత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు వచ్చింది. దాని వల్ల ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల కాని, మహారాష్ట్ర, కర్నాటకకు ఎక్కువ నీళ్లు అలాట్‌మెంట్ ఇవ్వడం వల్ల మనకు మిగులు జలాల మీద ఉన్న హక్కును పూర్తిగా కోల్పోయేలా ఆ తీర్పు ఉంది. 75 శాతం ఉన్న డిపెండబిలిటీని 65 శాతం చేసి, లేని నీళ్లను ఉన్నట్టుగా సృష్టించి, అందులో వారికి వాటా ఇచ్చారు. మిగులు జలాల ఆధారంగా 11 ప్రాజెక్టు కడుతున్నారు. గాలేరు నగరి, హంద్రీ నీవా, కల్వకుర్తి, నెట్టెంపాడు, చీమకుర్తి, వెలిగొండ, హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కడుతున్నాము. వీటికి నీళ్లు కేటాయించలేదు. మన అడ్వకేట్సు సరిగా వాదించనందువల్ల అలా జరిగింది. అప్పీల్ చేయడానికి సమయం తక్కువ ఉంది. అసెంబ్లీలో చర్చ జరగాలని పట్టుబడుతున్నాము. కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ డెల్టా, హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్, కెసి కెనాల్, తుంగభద్ర హెచ్ ఎల్‌సి, ఎల్‌ఎల్‌సికి కాని, రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు మొత్తం దెబ్బతినే విధంగా ఉంది. దాని గురించి సమగ్రంగా చర్చించుదాము. ఇది భావితరాలకు సంబంధించిన సమస్య. మహారాష్ట్ర వాళ్లు పవర్ జనరేట్ చేసుకొని 300 టిఎమ్‌సిల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. దీని మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దీని మీద ప్రభుత్వం ఏమి చెబుతుందో చూసి, మాట్లాడుతాము.

శ్రీ డి. నాగేందర్ (కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి)ః బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్, బచావత్ ట్రిబ్యునల్ గురించి వాళ్లు చెబుతున్నారు. దీన్ని గురించి చర్చ కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ఆల్‌మట్టి డ్యామ్ పెంచినప్పుడు ఒక డెలిగేషన్ వెళ్లినప్పుడు, అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, లేదా?

(టిడిపి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఇటువంటివి చాలా వింటాము. అది కరెక్ట్ కాదు. మేము తలచుకుంటే మాట్లాడనివ్వకుండా చేయవచ్చు. సబ్జక్ట్ డీవియేట్ కావడానికి మాట్లాడడం లేదు. ఆల్‌మట్టి డ్యామ్ తరువాత నారాయణపూర్ డ్యామ్ ఎత్తు పెంచిన తరువాత............

(టిడిపి పక్ష సభ్యుల నుండి అంతరాయం)

అప్పుడున్న ప్రభుత్వం నిద్రపోయిందా? మహబూబ్‌నగర్, నల్గొండ, హైదరాబాదుకు రావలసిన డ్రింకింగ్ వాటర్‌కు నష్టం జరుగుతుందని అప్పుడే వారి దృష్టికి తెచ్చాము. ఇప్పుడు భయపడి పోయినట్టుగా వాళ్లు భావిస్తున్నారు. డిస్కస్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎవరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిందో చెప్పవలసిన బాధ్యత ఉంది.

ఉ.11.20

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి): అధ్యక్షా, కృష్ణా వాటర్ మీద వచ్చిన జడ్జిమెంట్ మన ఆంధ్రప్రదేశ్ రైతులకు ఫేవర్‌గా లేదు. దీని గురించి మేధావులతో, ఇంజనీర్లతో డిస్కస్ చేయడం జరిగింది. దీని మీద సుప్రీం కోర్టుకు వెళ్లడానికి ఏ విధంగా చేస్తే బాగుంటుందనే దాని గురించి వారితో చర్చించడం జరిగింది. ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి, అందరి సజెషన్సు తీసుకోవడం జరిగింది. సీనియర్ అడ్వకేట్సు ఉంటే బాగుంటుందని ఆల్ పార్టీ నాయకులు చెప్పడం జరిగింది. జడ్జిమెంట్‌ను ఆపడానికి , గతంలో ఎలా ఉందో అలా చేయడానికి సీనియర్ అడ్వకేట్ పరాశరన్ గారితో, హరీష్ సాల్వేగారితో మాట్లాడడం జరిగింది. మన కేసు వాదించడానికి వాళ్లు ఒప్పుకున్నారు. మన అధికారులు వారికి బ్రీఫింగ్ చేస్తున్నారు. వాళ్లందరూ ఢిల్లీలో ఉన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని మొన్ననే ముఖ్యమంత్రి గారు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టడం జరిగింది. 29వ తేదిన అప్పీల్ చేయాలని అనుకుంటున్నాము. దాన్ని గురించి 22వ తేదిన సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి గారి ఛాంబర్‌లో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం చేస్తాము.

MR.DEPUTY SPEAKER: As I assured in the meeting of the Floor Leaders, if you are not satisfied with the outcome of the discussion in the all party meeting them we will hold discussion immediately on the floor of the House.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు ఈ రాష్ట్ర రైతాంగం యొక్క ప్రయోజనాలు కాపాడడానికి అఖిలపక్షం మీటింగ్ పెట్టి వారి అభిప్రాయాలు తీసుకొంటాము. రైతాంగ ప్రయోజనాలే మాకు, వారికి కావలసింది. ఆ విధంగా ముందుకు వెళతాము. ప్రభుత్వం మీ సూచన మేరకు, మీ ఛాంబర్‌లో అఖిల పక్షం మీటింగ్ పెట్టాలని ఆలోచన చేయడం జరిగింది. అందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తే చాలా బాధ వేస్తుంది. ఇది చాలా సీరియస్ ఇష్యూ. కాంగ్రెస్ పార్టీకి బాధ లేదు. రాష్ట్రాన్ని మొత్తం తాకట్టు పెట్టినా, భ్రష్టు పట్టించినా బాధ లేదు. కృష్ణా జలాలు పూర్తిగా వేరే రాష్ట్రాలకు పోయినా బాధ లేదు. వీరికి ఏమీ పట్టదు. ఈ రోజు వారు పద్ధతి ప్రకారం సవ్యంగా మాట్లాడితే బాగుంటుంది. మంత్రి గారు చెప్పిన దానిలో మీ రూమ్‌లో మీటింగ్ జరిగిన తరువాత ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాలని మేము నిర్ణయించుకున్నామని అన్నారు. ఇది చాల బాధ్యతా రాహిత్యం .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అలా అనలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: మీ దగ్గర మాట్లాడిన తరువాత గవర్నమెంట్ డిసైడ్ చేసింది, ఆల్ పార్టీ మీటింగ్ పెడతామని అన్నారు. అది కాదు మినిస్టరు గారూ, క్వశ్చన్ ఏమిటంటే........

శ్రీ డి. శ్రీధర్‌బాబు: ఈ రోజు రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ సభ్యులు తప్పకుండా చర్చించాలని ఆలోచన చేసినప్పుడు అఖిల పక్షం విషయంలో మీరు ఆలోచన చేయమని అన్నప్పుడు, గవర్నమెంట్ ముందుకు వచ్చి అఖిల పక్షం ఏర్పాటు చేద్దామని అన్నాము. అడ్వకేట్సు నిర్ణయం చేయడం విషయంలో అందరి అభిప్రాయాలను తీసుకొని, రైతాంగం ఇంట్రస్టు కాపాడే విషయంలో మేము పాజిటివ్‌గా ముందుకు పోదామని మాట్లాడుతుంటే నెగెటివ్‌గా తీసుకుంటామంటే ఎలా సర్?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇష్యూ మొత్తం జరిగిన తరువాత పాజిటివ్‌గా ఉన్నామని అన్నారు. పరాశరన్ గారిని మరల అప్రోచ్ అయ్యామని అంటున్నారు. ఒరిజినల్‌గా ఉన్న అతనిని ఎందుకు తీసివేశారు. అతనిని తొలగించి మరల అతని వద్దకు వెళ్లామని చెబుతున్నారు. మూడు నెలలు టైమ్ ఇచ్చారు. 2050 వరకు ఈ ట్రిబ్యునల్ అవార్డు అమలులో ఉంటుంది. దీని వల్ల మనకు చాలా నష్టం జరిగింది. అసెంబ్లీలో, బయట ముక్త కంఠంతో ఖండించడం జరిగింది. మనకు చాలా అన్యాయం జరుగుతుంది. దాని వల్ల శాశ్వతంగా రైతులు నష్టపోతారు. ఈ వ్యవహారంలో సరిగా వ్యవహరించడం లేదు. చాలా స్పష్టంగా మీరు ఒప్పుకుంటున్నారు. చాలా బాధాకరము. మూడు నెలల టైముంటే లాస్ట్‌డేస్‌లో 22, 23 తేదిలలో మొన్ననే మీటింగ్ పెట్టారు. ఆల్‌పార్టీ మీటింగ్‌తో పరిష్కారం అయ్యే సమస్య కాదు. మనందరం అసెంబ్లీలో చర్చిద్దాము. అవసరమైతే ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రం పైన, ట్రిబ్యునల్ పైన ఒత్తిడి తెస్తే తప్ప మనకు న్యాయం జరగదు. అన్ని రాజకీయ పార్టీల సూచనలు తీసుకోవాలి.

MR.DEPUTY SPEAKER: That is what you have already said.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): ఏ అంశమైనా అసెంబ్లీలో చర్చ చేయడానికి వెనుకకు పోవలసిన అవసరం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తరువాత మన రాష్ట్రానికి వ్యతిరేకంగా వచ్చిందనే దాని మీద అందరం ఏకాభిప్రాయంతో ఉన్నాము. ప్రభుత్వం ఫెయిల్ అయింది, మీరు ఫెయిల్ అయ్యారంటే మేము ఒప్పుకోము. పరాశరన్ గారు అటెండ్ కాలేకపోయారు. కాబట్టి వేరే అడ్వకేటును చూసుకోవలసి వచ్చింది. పరాశరన్ గారిని, హరీష్ సాల్వేగారిని కన్‌సల్ట్ చేయడం జరిగింది. మన అధికారులు కూడా ఢిల్లీలో ఉన్నారు. They are sitting with the advocates for legal verdicts. మనం కొన్ని అంశాల వాదనలు ఎలా చెబుతున్నామో, మన రాష్ట్ర ఇంట్రస్టుకు వ్యతిరేకం అయ్యే పరిస్థితి ఉంది . మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే అంశంపై అఖిల పక్షం మీటింగ్‌కి పిలిచినప్పుడు, నేను అటెండ్ అయ్యాను. ఈ విషయాలు మీడియా ముందు మాట్లాడవద్దని తమరు మమ్ములను రెక్వెస్ట్ చేశారు. మన రాష్ట్ర ఇంట్రస్ట్ దెబ్బతినే విధంగా ఉందని ఆనాడు మీరే పిలిచి చెప్పారు. ఆల్‌రెడీ అఖిల పక్షం మీటింగ్ పెట్టడం జరిగింది. వారితో మాట్లాడిన తరువాత మన వ్యూస్ అన్నీ ఏ విధంగా డిఫెండ్ చేయబోతున్నామో అన్ని పార్టీలను కాన్ఫిడెన్సులోకి తీసుకొని మన వాదన పెట్టడం జరుగుతుంది. అఖిల పక్షం అయిన తరువాత నెసిసిటీ అనుకుంటే ఖచ్చితంగా పెట్టడం జరుగుతుంది. తీర్పుకు వ్యతిరేకంగా మనకు అప్పీల్ ఉన్నప్పుడు రెజల్యూషన్ పాస్ చేద్దాము. అఖిల పక్షం అయిన తరువాత we can do that మనకు అభ్యంతరం లేదు.

MR.DEPUTY SPEAKER: After the meeting still if you are not satisfied then we can have discussion on the floor of the House.

ఉ.11.30

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సి.యం గారు చెప్పినట్లు ఒక ఆల్ పార్టీ మీటింగ్ కాదు నంబర్ ఆఫ్ ఆల్ పార్టీ మీటింగ్స్ అప్పుడు పెట్టాము. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ పరాశరన్ గారు కూడా వచ్చారు. ఆయన ముందరే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టినప్పుడు అందరూ సజెషన్స్ ఇచ్చారు. కేస్ డీటెయిల్స్ అర్థం చేసుకొని చాలాసార్లు స్పందించారు. దురదృష్టం అధ్యక్షా, ఈ ట్రిబునల్ వచ్చిన తరువాత మేము

ఎన్నోసార్లు డిమాండ్ చేసాము. ఒక్క ఆల్ పార్టీ మీటింగ్ పెట్టలేదు, అసెంబ్లీలో చర్చించలేదు. అడ్వొకేట్, పనిచేయలేకపోయానని అన్నాడని మాట్లాడారు. గంగూలుని, పరాశరన్‌ని ఇద్దరినీ మార్చేసారు. కర్నాటకలో అడ్వొకేట్ 15 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. మహారాష్ట్రలో సేమ్ అడ్వొకేట్ ఇరవై సంవత్సరాల నుండి కంటిన్యూ అవుతున్నారు. ప్రభుత్వాలు మారినా అడ్వొకేట్లను మార్చలేదు. మీరు మాత్రం మార్చే పరిస్థితికి వచ్చారు. మా ఆందోళన ఏమిటంటే, మూడు నెలలు అయిపోయింది. మీరు ఈ నెల 29 లోపల అపీల్‌కి వెళ్లాలి, లేకపోతే ట్రిబ్యునల్‌లో ఫైల్ చేయాలి. అందుకని మేము చాలా స్పష్టంగా చెబుతున్నాను. గవర్నమెంట్‌కి బాధ్యత ఉంది. మీరు చాలా తప్పులు చేశారు. మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అవన్నీ వదలిపెట్టి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి ముందుకు రమ్మంటున్నాము. ఆ విషయాన్ని చర్చిస్తున్నాము.

MR. DEPUTY SPEAKER: We can talk in the meeting.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, 22 వ తేదీన ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాము. ఆ తరువాత డిస్కస్ చేద్దాము.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : 22వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు ఆల్ పార్టీ మీటింగ్ ఉంటుంది. After that we can discuss.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (ఐటి శాఖ మంత్రి): అధ్యక్షా, మీ అనుమతితో ఈ స్టేట్‌మెంట్‌ను చదువుతున్నాను.

## ప్రకటన

## ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి

**ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిపై శాఖ ముఖ్యకార్యదర్శి గారు చేసిన వివరణ**

ప్రకటన

విద్యుత్ డిమాండ్ నిత్యం విపరీతంగా పెరిగిపోతున్నది. ప్రస్తుతం, ఎపిడిస్కామ్‌లు రోజుకు సుమారు 257 ఎంయులను సరఫరా చేస్తూ, 11700 ఎండబ్ల్యు పీక్ డిమాండ్ అవసరాలను తీరుస్తున్నాయి, ఇది అన్ని కాలాలలో గరిష్ఠస్థాయి. ఈ సంవత్సరంలో 2011, మార్చి 7 తేదీ వరకు ఏదేని రంగానికి ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ సరఫరా చేస్తున్న ఎపిజెన్‌కోకు చెందిన 4 యూనిట్లు ( 880 ఎండబ్ల్యు ), రెండు ప్రయివేటు గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల యూనిట్లు (380 ఎండబ్ల్యు), ఒక మర్చెంట్ ప్లాంటు యూనిట్ ( 160 ఎండబ్ల్యు )లు పని చేయని కారణంగా 2011, మార్చి 8వ తేదీ నాటికి 1420 ఎండబ్ల్యుల ఉత్పాదనను కోల్పోవడం జరిగింది. పైన పేర్కొన్న వాటిలో 1260 ఎండబ్ల్యులను పునరుద్ధరించడమయింది. మిగిలిన సరఫరా చేయలేని 160 ఎండబ్ల్యును మార్చి 20వ తేదీ నాటికి పునరుద్ధరించడమవుతుందని ఆశించడమయింది. పైన పేర్కొన్న కాలానికి, శ్రీశైలం నుండి హైడల్ ఉత్పాదన పెంచడం, గృహ సంబంధిత రంగానికి పగటి సమయంలో లోడ్ రిలీఫ్ ఇవ్వడం ద్వారా ఈ కొరతను అధిగమించడమయింది.

మార్చిలో ( 12వ తేదీ వరకు ) రోజుకు సగటు విద్యుత్ వినియోగం 250.8 ఎంయులు కాగా, గత ఏడాది ఇదే సమయానికి 225.7 ఎంయులుగా వుండి, 11.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2011, మార్చిలో ( 12వ తేదీ వరకు ) పీక్ డిమాండ్ వినియోగం 11700 ఎండబ్ల్యులు కాగా, గత ఏడాది ఇదే సమయానికి 10497ఎండబ్ల్యుగా ఉండి, 11.5 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

సరఫరా చేసే గరిష్ఠ విద్యుత్ 2004లో రోజుకు 157 ఎంయులు కాగా, ఇది 63.8 శాతం పెరుగుదలతో 2011లో రోజుకు 257 ఎంయులకు పెరిగింది. వినియోగదారుల సంఖ్య 2004లో 1.57 కోట్లు కాగా, ఇది 45.8 శాతం పెరుగుదలతో 2011లో 2.29 కోట్లకు పెరిగింది. పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం అన్ని చర్యలను

-2-

తీసుకొంటున్నది. 2004 నుండి ఇప్పటి వరకు 4247 ఎండబ్ల్యుల సామర్థ్యాన్ని ఇదివరకే ప్రారంభించడమయింది. దరిమిలా, 12వ ప్రణాళిక కాలం చివరినాటికి ( 2017, మార్చి ) 18503 ఎండబ్ల్యుల సామర్థ్యాన్ని అదనంగా చేర్చాలని ప్రతిపాదించడమయింది.

ప్రస్తుత రబీ సీజను, వేసవి కాలంలో డిమాండ్ పెరుగుదలను ఊహిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం 2010, నవంబరులోనే అదనపు విద్యుత్ కొనుగోలుకు ఆమోదించింది. ఎపి డిస్కామ్‌లు ముందస్తు చర్యలను తీసుకొని 2010, నవంబరులోనే 2011, మార్చిలో 1000 మెగావాట్లు, 2011, ఏప్రిల్‌లో 800 మెగావాట్ల కొనుగోలుకు ఆర్డర్లను ఇచ్చాయి. పై విద్యుత్ కొనుగోలు కోసం 3 నెలల ముందే ట్రాన్స్‌మిషన్ కారిడార్‌ను బుక్ చేయడమయింది.

కెజి డి-6 బేసిన్‌లో ఆర్‌ఐఎల్ తగ్గించిన ఉత్పత్తి వల్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలకు సహజ వాయువు సరఫరాను తగ్గించడమయింది. ఫలితంగా గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలలో 800 మెగావాట్ల మేరకు ఉత్పత్తి తగ్గింది. గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలకు గ్యాస్ లభ్యతను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వంతో సంప్రదించింది. ఈ దిశగా, గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల నుండి 500 మెగావాట్ల ( రోజుకు 12 మెగా యూనిట్లు ) అదనపు ఉత్పాదనకు వీలుకల్పించేందుకు గెయిల్ నుండి 2.6 ఎంఎంఎస్‌సిఎండి రీ-గ్యాసిఫైడ్ - ఎల్ఎన్‌జి ( ఆర్ - ఎల్ఎన్‌జి ) సేకరణకు కృషి చేయడమవుతున్నది. గెయిల్ ఎల్‌పిజి ప్లాంట్లకు కేటాయించిన 2.6 ఎంఎంఎస్‌సిఎండి ఆర్‌ఐఎల్ డి-6 గ్యాస్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులకు మళ్లింపు, గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల కోసం గెయిల్ సేకరించబోయే సమాన ఆర్ - ఎల్ఎన్‌జి పరిమాణంతో బదులుగా చేర్చడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. పై సర్దుబాటు కార్యరూపంలోకి తీసుకొనిరావడం కోసం కేంద్రప్రభుత్వం ఈ విషయాన్ని చురుకుగా పరిశీలిస్తున్నది.

ఆయా డిస్కామ్‌లు ప్రకటించే గ్రూపుల ప్రకారం వ్యవసాయ రంగానికి ఏడు గంటల ఉచిత వ్యవసాయ సరఫరా వుండేలా కట్టుదిట్టం చేయడమవుతున్నది. కోతకు సిద్ధంగా వున్న పంటలను రక్షించేలా చూడటానికి అన్ని చర్యలను తీసుకోవడమవుతున్నది.

-3-

గ్రామీణ, పట్టణ త్రాగునీటి పథకాలకు విద్యుత్ సరఫరాను ఇవ్వడానికి ప్రాధాన్యతను ఇవ్వడమవుతున్నది. సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థి వర్గానికి అనువుగా సాయంత్రం 6.00 గంటల నుండి ఉదయం 6.00 గంటల వరకు 12 గంటల లైటింగ్ లోడ్ సరఫరాకు చర్యలను తీసుకోవడమవుతున్నది. గ్రిడ్ అవసరాల ఆధారంగా పగటి సమయంలో పట్టణాలు, మండల ప్రధాన కార్యస్థానాలలో లోడ్ రిలీఫ్‌ను ఉపయోగించుకోవడమవుతున్నది. థర్మల్ యూనిట్లు విద్యుత్‌ను సరఫరా చేయలేని సమయంలో, విద్యుత్ రంగానికి అవసరమైనన్ని గంటల సరఫరాకు వీలుకల్పించడానికి పారిశ్రామిక వినియోగదారులకు పరిమిత లోడ్ రిలీఫ్‌ను విధించడమవుతున్నది. రక్షణ, భద్రతపరంగా గ్రిడ్ నిర్వహణ కోసం ఈ లోడ్ రిలీఫ్ ఆవశ్యకం.

అవరోధాలు వున్నప్పటికీ, ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా రైతుల ప్రయోజనాలను కాపాడటానికి పూర్తిగా కట్టుబడి వుంది.

[redacted]

## సభా కార్యక్రమం

## ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి చేసిన ప్రభుత్వ ప్రకటనపై లఘు చర్చ

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే చాలా బాధ కలుగుతుంది. గతంలో కూడా ఈ సభలో రెండు, మూడు ప్రశ్నలు వచ్చినప్పుడు మంత్రి గారు నిలబడి చాలా గట్టిగా రైతులకు ఏడు గంటల కరెంట్‌ను ఇస్తున్నాము. ఎక్కడా కోతలు లేవు, మేము ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఇస్తున్నామని ఎంత గట్టిగా ఆయన చెబుతున్నారో అంత ఎక్కువగా బయట తీసేస్తున్నారు. ఆ రోజు కూడా మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చాము. సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారు, కష్టాలలో ఉంటున్నారు. రోజుకి నాలుగుసార్లు కరెంట్ పోతుంది, తడిసిన చేనే తడుస్తూ ఏమి చేయాలో తెలయని పరిస్థితుల్లో ఉంటే ఇక్కడేమో మంత్రి గారు బ్రహ్మాండంగా మేము చేస్తున్నాము, ఎక్కడా ఇబ్బందులు లేవు, రైతులు బ్రహ్మాండంగా, సంతోషంగా ఉన్నారని ఆయన సమాధానం చెబుతున్నారు. రైతులు ఏ విధంగా ఉన్నారో క్రిందికి వెళ్లి చూడాలి. ఈ స్టేట్‌మెంట్‌లో ఏముంది? ప్రతి సంవత్సరం డిమాండ్ ఎంత పెరుగుతుంది? ఎంత రాష్ట్రానికి అవసరమో దీంట్లో ఉన్నాయి. మీరు రెండవసారి అధికారంలోకి వచ్చారు. గత ఆరు సంవత్సరాల నుండి మీరు అధికారంలో ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇంత డిమాండ్ పెరుగుతుంది, గృహపరంగా ఇంత మంది వినియోగదారులు పెరుగుతున్నారు అని చెబుతున్నారు. ప్రతి సంవత్సరం పదకొండు శాతం వినియోగం పెరుగుతుందని చెబుతున్నారు. 2004 లో ఇంత ఉంది, 2009 సంవత్సరానికి వచ్చేసరికి ఈ విధంగా డిమాండ్ పెరిగింది అన్న లెక్క తప్పితే ఏమి లేదు. మీరు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పాదనను పెంచడానికి, రైతుల అవసరాలు కావొచ్చు, గృహపరమైన అవసరాలను తీర్చడానికి ఒక్క విషయమైనా ఉందా ఈ సమాధానంలో అని అడుగుతున్నాను.

ఉ.11.40

నాకైతే ఎక్కడా కనపడలేదు. మంత్రిగారు ప్రకటన చేస్తూ, ఈ రాష్ట్రంలో మార్చి 7వ తేదీ తర్వాత విద్యుత్ అత్యయిక పరిస్థితి వచ్చింది, పని చేసే ప్లాంట్లు ఆగిపోయాయని చెబుతున్నారు తప్ప ఎక్కడా కూడా మీరు ఏ విధంగా మీ ప్రభుత్వానికి నిర్దిష్టమైన ప్రణాళిక చేస్తున్నారో, అందుకోసం ఏమి చేయబోతున్నారో తెలియజేయడంలేదు. రాష్ట్రంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఏ విధంగా మీరు నిధుల కేటాయింపుగానీ, చేపట్టబోయే ప్రాజెక్టులకుగానీ ఏ విధంగా చేయబోతున్నారనేది ఎక్కడా కూడా స్పష్టం చేయకపోవడం బాధాకరం. 7వ తేదీ నుంచి కొన్ని యూనిట్లు ఆగిపోయాయని, దీనిలో రిలయెన్స్ సంస్థ నుంచి కూడా గ్యాస్ ఉత్పత్తి తగ్గడం వలన గ్యాస్ ఆధారిత ప్లాంట్లలో ఉత్పత్తి తగ్గిపోయిందని చెబుతున్నారు. రిలయెన్స్ సంస్థలో ఎంత గ్యాస్ ఉత్పత్తి అవుతోంది, దానిని మన రాష్ట్ర అవసరాలకే వాడుతున్నారా? ఇప్పటికి కూడా మన రాష్ట్రం నుంచి బయటకు వెళుతున్న పరిస్థితి ఉంది. రెండోది, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొన్ని ప్రతిపాదనలు మనం కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, అవి కేంద్ర ప్రభుత్వం వద్ద చురుకుగా పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. ఎప్పుడు పంపించారు? మన ఇల్లు తగలబడిపోతుంటే ఆ సమయానికి వచ్చి ఆదుకోవలసిన పరిస్థితి కేంద్రంలో ఉందా? అవసరమైతే కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా, ఇబ్బంది ఎదురైనపుడు కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి కేంద్ర ఏజెన్సీల ద్వారా మన రాష్ట్ర విద్యుత్ అవసరాలు

తీర్చే విధంగా అదనంగా విద్యుత్‌ను తెచ్చుకోవలసిన బాధ్యత మీ మీద లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆ బాధ్యతను మీరు నిర్వర్తించకుండా, కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురాకుండా ప్రభుత్వం చేష్టలుడిగిందని తెలియజేస్తున్నాను.

మీ పార్టీ నుంచి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ దాదాపు 33 మంది పార్లమెంట్ సభ్యులున్నారు. గతంలో ఈ సభలో స్వర్గీయ రాజశేఖరెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏ చర్చ వచ్చినా ఒక మాట చెప్పేవారు. కేంద్రంలో మీకు ఇంత మంది పార్లమెంటు సభ్యులున్నారు, వారి మద్దతు విత్‌డ్రా చేసుకుంటామని కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొస్తే రాష్ట్ర అవసరాలు తీరతాయి కదా అని అడిగేవారు. ఇవాళ మేం ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. మీ పార్టీకి చెందిన 33 మంది పార్లమెంట్ సభ్యులు లోక్‌సభలో ఉండి కూడా రాష్ట్ర అవసరాలకోసం ఒక మెగావాట్ కూడా అదనంగా ఎందుకు తెచ్చుకోలేకపోతున్నారో, ఎందుకు తేలేకపోతున్నారో స్పష్టం చేయాల్సిన అవసరముందని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే, ఇవాళ రాష్ట్రంలోని రైతాంగాన్ని, రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఒక వైపు అధిక వర్షాలు పడి పంటలు నష్టపోయి, పెట్టిన పెట్టుబడులు రాక, మరలా పంటలు వేసి రైతులు రాత్రి సమయాల్లో మోటార్ల దగ్గర కాపలా కాసే తీరు చూస్తుంటే చాలా బాధగా ఉంది. ఎంత బాధాకరంగా పరిస్థితులు ఉన్నాయింటే, ఈ ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వాటిని మార్చే దిక్కులేని పరిస్థితి ఉంది. ఎందుకంటే చివరకు రైతులే డబ్బులు పోగు చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్లు తీసుకెళ్లి వేసుకుంటే తప్ప ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్లు వేయలేని పరిస్థితిలో విద్యుత్ శాఖ ఉన్నదంటే ఈ ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందో దానిని బట్టి ఆలోచించాలి. ఇవాళ ట్రాన్స్‌ఫార్మర్లు పోయినా పట్టించుకొనేవారు లేరు. కరెంట్ ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో మంత్రి గారు ఈ సభలో గట్టిగా మాట్లాడితే సరిపోదు. ఎందుకంటే ఏం జరిగినా ఫర్వాలేదని వారు అనుకుంటున్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి మా ప్రాంతానికి రావాలని మంత్రి గారిని కోరుతున్నాను. మా ప్రాంతానికి వచ్చి ఆ ప్రాంతంలోని సబ్ స్టేషన్లను చూడండి. సలహా కమిటీ సమావేశాలు పెట్టమన్నారు. మేం మీటింగ్స్ పెట్టాం.

మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరవాత అధికారులను అడిగితే మంత్రి గారు ఏదైతే చెప్పారో, ఎక్కడ కూడా మేం వాటిని కట్ చేయడంలేదు, షెడ్యూలు ప్రకారం సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు. కానీ వాస్తవంగా జరుగుతున్నదేమంటే, అధికారులను ప్రశ్నిస్తే తప్పనిసరి పరిస్థితుల్లో పవర్ కట్ చేయాల్సిన పరిస్థితి వస్తున్నది, ఇచ్చే ఫేజుల్లో కూడా రెండు మూడు సార్లు కట్ చేస్తున్నామని వారు తెలియజేస్తుంటే ఈ ప్రభుత్వం, మంత్రి గారు చెబుతున్న మాటల్లో ఎంత నిజాయితీ ఉందో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చినా కూడా అవి ఈ రాష్ట్ర అవసరాలకోసం ఉపయోగించుకోలేకపోతున్నారు. గతంలో మనం ఎన్నో సార్లు ఈ సభలో ఈ విషయాలపై చర్చించుకున్నాం. గతంలో సింహాద్రి యూనిట్ మన రాష్ట్రానికి వస్తే పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేసే విద్యుత్ కూడా మన రాష్ట్రావసరాలకే వినియోగించుకొనే విధంగా ఆనాడు తెచ్చుకున్నాం. ఇవాళ ఆ విధంగా మనం ఎందుకు సాధించుకోలేకపోతున్నాం? సింహాద్రి ఫేజ్-2 వస్తే దానిలో మిగిలిన రాష్ట్రాలకు కూడా కేటాయింపులు ఇస్తున్నారంటే మన రాష్ట్ర ప్రభుత్వ సమర్థత ఏమిటో ఆలోచించుకోవాలి. ఇక్కడ ఉన్న ప్రాజెక్టులలో మనం ఏ విధంగా మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సింహాద్రి పవర్ ప్రాజెక్ట్‌ను ఎక్స్‌క్లూజివ్‌గా మన రాష్ట్రం కోసం సాధించుకున్నామో అదే విధంగా కూడా భవిష్యత్తులో రాబోయే విద్యుత్ ప్లాంట్లలో మన రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకొనే విధంగా ఎందుకు మీరు సాధించలేకపోతున్నారో ఒకసారి

చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇవాళ మంత్రి గారు సర్‌ఛార్జీల మీద సర్‌ఛార్జీలు వేస్తున్నారు. అధికంగా బిల్లులు వసూలు చేస్తున్నారు. చివరికి రైతులు ఏ పరిస్థితికి వచ్చారంటే అయ్యా, మాకు ఉచిత విద్యుత్ కాదు, ఇచ్చే విద్యుత్ నిరంతరంగా కూడా ఇచ్చి, అవసరమైతే మా దగ్గర డబ్బులు వసూలు చేసుకోండి మహాప్రభో అనే స్థాయికి వారిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఉచిత విద్యుత్ ఇస్తున్నారని అంటున్నారు. అది సక్రమంగా ఇవ్వకుండా నిరంతరం దానిలో కోతల వల్ల పొలంలో తడిసిన భాగమే మరలా తడుస్తూ మిగిలిన పొలం ఎండిపోతూ వేల రూపాయల పెట్టుబడి పెట్టిన రైతుల గుండె కోత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాల్సిన అవసరముందని మంత్రి గారిని కోరుతున్నాను. ఇది చాలా ప్రధానమైన చర్చ అయినపుడు మేం ఈ సభలో లేవనెత్తే ప్రయత్నం చేస్తే మంత్రిగారి సమాధానం రాష్ట్ర విద్యుత్ రంగం మీద వారు ఇచ్చిన వివరణ చాలా అసమగ్రంగా, అసంబద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. రాష్ట్ర రైతాంగ అవసరాలను గురించి సభలో చాలా సార్లు చెప్పాం. మన రాష్ట్రంలో దాదాపు 9000 ఫీడర్లు ఉన్నాయి వాటిలో 50 శాతం ఫీడర్లలో ఏడు గంటల విద్యుత్ నిరంతరాయంగా ఇస్తున్నామని, దాదాపు 65 ఫీడర్లలో మాత్రమే కోత వస్తుందని సభలో చెప్పారు. అందుకే మేం మంత్రి గారిని కోరుతున్నాను. మా నియోజకవర్గాలలోని సబ్ స్టేషన్లకు రండని మంత్రి గారిని సభా ముఖంగా ఆహ్వానిస్తున్నాం. అక్కడున్న వాస్తవ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో, మీరు వస్తే మీకు నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నామని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. కింది స్థాయిలోకి అనగా గ్రామాలలోకి వెళదాం, గ్రామాలలోకి వెళ్లి రైతులు ఏమి చెబుతున్నారో వినండి, ఏ విధంగా మన రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు ఏడు గంటలు విద్యుత్ ఇస్తున్నాయో ప్రత్యక్షంగా చూడవచ్చు. ఆ విధంగా వచ్చినపుడే రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులు మీకు తెలుస్తాయని చెబుతున్నాను. ఈ విధంగా వాస్తవ పరిస్థితులంటే, మంత్రి గారు తాత్కాలికమైన సమస్యలాగా మార్చి 7వ తేదీనుంచి రాష్ట్రంలో విద్యుదుత్పత్తి పడిపోవడంవలన వచ్చిన సమస్య లాగా స్టేట్‌మెంట్‌లో తెలియజేయడం బాధాకరం. నేను మంత్రి గారిని కోరేదొకటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఏడు గంటల విద్యుత్ ఇస్తామన్నారు. అలాగే 2009లో తిరిగి అధికారంలోకి వచ్చిన తరవాత 9 గంటల విద్యుత్ ఇస్తామన్నారు, తొలి సంతకం పెట్టిన పరిస్థితి ఉంది. తొలి సంతకం అని చెప్పిన 9 గంటల విద్యుత్ ఎప్పటినుంచి ఇవ్వబోతున్నారో మంత్రి గారిని అడిగినా సభలో సమాధానం చెప్పకపోతే ప్రజలను మోసం చేసినట్లు కాదా? ఇవాళ రైతాంగ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొనాలి. గత యాభై సంవత్సరాలలో రాష్ట్ర రైతాంగం ఇటువంటి పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదు కాబట్టి రైతులను ఆదుకొనే విధంగా రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వాల్సిన అవసరముంది. అవసరమైతే పొరుగు రాష్ట్రాలనుంచి వెయ్యి మెగావాట్లు కొనుగోలు చేసి అయినా సరే రైతులకు విద్యుత్ అందించేందుకు సిద్ధం చేశామని చెబుతున్నారు. అలాంటప్పుడు మీకు తాత్కాలికమైన అంతరాయాలు వచ్చినపుడు మీరు ఎందుకు ఈ విధంగా పవర్ కట్స్ విధిస్తున్నారు? అడ్వాన్స్‌గా అన్నీ ప్లాన్ చేసుకొన్నామని చెప్పినపుడు రెండు మూడు జనరేషన్ పాయింట్లలో అవాంతరాలు వచ్చినపుడు మీరు ఎందుకు ఈ విధమైన కోతలు విధిస్తున్నారో స్పష్టం చేయాల్సిన అవసరముంది. మంత్రి గారు ఈ విషయాలపై స్పష్టమైన సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే వారిని సభ ద్వారా కోరేది ఒకటే, అవసరమైతే మీరు ఈ సభలో అన్ని పక్షాలతో ఒక కమిటీని మీ ఆధ్వర్యంలోనే నియమించి, రాష్ట్రంలోని అని ప్రాంతాలకు వెళదాం. వాస్తవ పరిస్థితి ఏ విధంగా ఉందో మనం ప్రత్యక్షంగా చూద్దాం. మంత్రి గారు ఈ సభలో చేసిన స్టేట్‌మెంట్ వాస్తవమా, కాదా అని తేలాల్సిన అవసరముంది. అన్ని పక్షాలతో ఒక కమిటీని వేయండి, గ్రామాలలో తిరుగుదాం. ఇపుడు చేసిన స్టేట్‌మెంట్, అక్కడ వాస్తవంగా జరుగుతున్న విషయాలకు ఎంత విరుద్ధంగా ఉందో అప్పుడు మనకు ప్రత్యక్షంగా అర్థమవుతుంది. కాబట్టి మేం కోరేది, డిమాండ్ చేసేది ఒకటే. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, మీరు విద్యుత్ కొనుగోలు కోసం ఎంత మొత్తం కేటాయిస్తారు, ఎంత విద్యుత్ కొనుగోలు చేస్తారనేది

మీకు సంబంధించిన విషయం. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరముంది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. తప్పనిసరిగా ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని మరొకసారి డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.50

శ్రీ గుండా మల్లేశ్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మంత్రి గారు నేడు శాసన సభలో చేసిన ప్రకటన వాస్తవానికి సత్యదూరంగా ఉంది. వాస్తవానికి మన అవసరానికి సరిపోయే విద్యుత్తు లేదు. అది లేనందువల్ల సరఫరాకు ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉన్నది. వ్యవసాయానికి సంబంధించిన అవసరాలకు విద్యుత్తు సరిపోక సగం పంటలు ఎండిపోయే దుస్థితి, పరిస్థితి ఉన్నది. గృహావసరాలకు కూడా కోత విధించబడుతున్నది, పరిశ్రమలకు కోత విధించబడుతున్నది. ఇప్పుడు మార్చి నెలలో ఉన్నాం. విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్నాయి. ఇప్పటికే కొంత కోత విధిస్తున్నారు. కరెంటు కోత వలన ఏప్రిల్‌లో విద్యార్థులు పరీక్షలు రాయడం ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ పరిస్థితిని తట్టుకోవడానికి అవసరమైన విధి, విధానాల గురించి ప్రభుత్వం చెప్పినంత స్పష్టంగా స్టేట్‌మెంటులో లేదు. దీని మీద ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకుని ఈ రాష్ట్రంలో విద్యుత్తు సమస్యను పరిష్కారం చేయవలసిన బాధ్యత ఉంది. అంకెల గారడీతో ఇచ్చిన నివేదికను పునః సమీక్షించాలి. హౌస్ కమిటీ వేయండి. మీరు చెప్పింది వాస్తవానికి ఎంత దగ్గరగా ఉందో పరిశీలన చేయాలంటే ఒక టైము బౌండ్ పెట్టి హౌస్ కమిటీ వేయండి. ఇప్పటికిప్పుడే అనడం లేదు. ప్రభుత్వాన్ని విమర్శించాలనే భావన కూడా కాదు. మీరు హౌస్ కమిటీ వేసి వాస్తవంగా ఎంత వరకు రీచ్ కాగలుగుతున్నాం, మనం చెప్పిన మాటలు అమలు జరుగుతున్నాయా లేదా అనే విషయం తేలడానికి హౌస్ కమిటీ ఉపయోగపడుతుంది. అందువల్ల తమరి ద్వారా ప్రభుత్వాన్ని వెంటనే హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాను.

(టిడిపి సభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : స్టేట్‌మెంటు తరువాత క్లారిఫికేషన్ ఆ విధంగా ఉండదు. మీరు కూర్చోండి. You first find out the procedure. Please sit down. I will give you towards the end. Please sit down. Please advise your Members how to go about in the Business of the House (Addressing the TDP Leaders).

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్(పిఠాపురం) : అధ్యక్షా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రతి సంవత్సరం ప్రభుత్వం అన్ని రకాలుగా రైతులను, విద్యార్థులను, ఆదుకుంటామని చెబుతున్నది. కానీ వాస్తవ పరిస్థితి వచ్చేటప్పటికి కొన్ని రకాల ఇబ్బందులున్నాయి. ముఖ్యంగా త్రాగు నీటికి, సాగు నీటికి విద్యుత్తు మీద ఆధారపడటం వల్ల రైతాంగం చాలా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులున్నాయి. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో పూర్తిగా బోర్ల మీద ఆధారపడటం వలన విద్యుత్ సరఫరా లేనట్లైతే పంటలు పాడయ్యే పరిస్థితులుంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో మా జిల్లాలో ఉన్న కొన్ని ప్రాంతాల్లో గానీ ఇతర ప్రాంతాల్లో గానీ మెట్ట ప్రాంతాలలో ఎక్కడైతే పూర్తిగా బోర్ల మీద ఆధారపడుతున్నారో అక్కడ రైతాంగం పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఇప్పటికే లోడ్ రిలీఫ్ అని ఉదయం నుంచి మూడు దఫాలుగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతోంది. ఒక్కోసారి 6 గంటలు అని చెబుతున్నారు. కానీ అంత కంటే ఎక్కువగానే విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతోంది. అందువల్ల ఎవరైతే విద్యార్థులున్నారో వారంతా ఇబ్బంది పడటమే కాకుండా, రైతాంగం కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాల్లో ఎప్పుడు విద్యుత్ విషయమై సమావేశాలు

జరిగినా కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అంశం ఏమిటంటే ఏడు గంటలు నిరాటంకంగా విద్యుత్ రావడం లేదనేది. 5 గంటలు గానీ 6 గంటలు గానీ ఇస్తున్నారు తప్ప మిగతా గంట రైతులకు విద్యుత్ సరఫరా చేయడం లేదనేది ప్రధానమైన సమస్య. ఈ సమస్య మీద ప్రధానంగా దృష్టి పెట్టనట్లైతే మనమిచ్చే వాగ్దానం వాగ్దానంగా మిగిలి పోవడమే కాకుండా రైతాంగం చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది. ఎందుచేతనంటే ప్రకృతి ఒక వైపు విలయతాండవం చేస్తూ తుపాన్ల రూపంలో, వరదల రూపంలో భారీ వర్షాల రూపంలో రైతాంగాన్ని చాలా ఇబ్బందులు పెట్టే పరిస్థితులున్నాయి. పురుగు మందులు, ఎరువులు పాడై పోయే పరిస్థితులున్నాయి. విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి రైతులకు సరిగా అందించక పోవడం వలన పంట నష్టమయ్యే పరిస్థితులున్నాయి. నిన్న ఏలేరు మీద ఆధారపడ్డ రైతాంగం అంతా ఆయకట్టుకు చివరన భూములు ఎవరివైతే ఉన్నాయో వారికి ఆ ఏలేరు ద్వారా నీరు అందక పోవడంతోపాటు బోర్లు ఉన్న వారికి విద్యుత్ సరఫరా లేకపోవడం వలన ఇప్పుడే ఈ నెలలోనే భూములు నెర్రెలిచ్చిన పరిస్థితి ఉంది. ఈ పరిస్థితి నుంచి రైతులను కాపాడాలంటే తప్పనిసరిగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 7 గంటలు నిరాటంకంగా విద్యుత్‌ను రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం డిమాండ్‌కు అనుగుణంగా చేయడం జరుగుతుందని చెబుతున్నారు. ఏదైతే ప్రభుత్వం చెబుతున్నదో దానికి వాస్తవ రూపంగా రైతులకు అందే విధంగా చేయాలని కోరుతున్నాను. కేజీ బేసిన్ ద్వారా గ్యాస్ సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో వెంటనే చర్చలు జరపాలని తరువాత గ్యాస్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ ప్రాజెక్టుల్లో ఏదైతే అంతరాయం కలిగిందో వీటన్నింటిని తొందరలోనే పునరుద్ధరిస్తామని వారు చెప్పడం జరిగింది. వీటన్నింటిని తొందరలో పునరుద్ధరించకపోతే వీరందరి అవసరాలకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంది. అంతేకాకుండా గ్రామీణ నీటి సరఫరాను ప్రతి సంవత్సరం సమ్మర్ సీజన్‌లో పెట్టడం జిల్లా పరిషత్ నుంచి అడగటం ఈ విధంగా చేయడం కాకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నీటి సరఫరా చేసేలా చేయాలని కోరుతున్నాను. కేజీ డి6 బేసిన్‌లో RIL ఉత్పత్తి తగ్గించి నందువల్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలకు సహజ వాయువు సరఫరాను తగ్గించడమైనది. ఫలితంగా గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల్లో 800 మెగావాట్ల మేరకు ఉత్పత్తి తగ్గిందని చెప్పడం జరిగింది. దీన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల నుంచి 500 మెగావాట్లు అదనంగా ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేజీ బేసిన్‌లో గ్యాస్ వెళుతున్నది కాబట్టి జిల్లాలో ఉండే అన్ని ప్రాజెక్టులకు గ్యాస్ ఇవ్వకుండా బయట ప్రాంతాలకు ఎందుకు వెళుతుందని చాలా ఇబ్బంది పడుతూ ప్రశ్నించడం జరుగుతోంది. ప్రభుత్వం ఈ స్టేట్‌మెంటులో మెన్షన్ చేసిన విధంగా తొందరగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏవైతే గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులున్నాయో వాటన్నింటికీ కూడా మన రాష్ట్రంలో ఉన్న అవసరాలను తీర్చిన తరువాతే మిగతా రాష్ట్రాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో కోత వల్ల విద్యార్థులు గానీ, గ్రామీణులు గానీ, రైతాంగం గానీ ఇబ్బంది పడకుండా వారికి విద్యుత్‌ను సరఫరా చేసి పంటలను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, తిరిగి అధికారంలోకి వస్తే 9 గంటలు కరెంట్ సరఫరా చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచి, ఆ విధంగా ప్రజల్లోకి వెళ్లి తిరిగి అధికారంలోకి వచ్చారు. రైతులను కూడా నమ్మించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆనాటి ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా ఎన్ని ఆటంకాలు ఎదురైనా రైతాంగానికి 9 గంటల కరెంటు సప్లై చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రెండు సంవత్సరాలు అవుతున్నా 9 గంటల కరెంటు సప్లై అనేది మీరు చేయలేకపోతున్నారు. విపరీతంగా

కరెంటు కోత విధిస్తున్నారు. మరి ఇది కోతల ప్రభుత్వం అనాలో లేక ఇంకేమనాలో చెప్పాలి సార్. మీరు 9 గంటలు కరెంటు సప్లై ఇస్తామన్నారు కాబట్టి చేతల ప్రభుత్వంగా రుజువు చేసుకోవాలంటే 9 గంటలు కరెంటు సప్లై మీరు చేస్తే మీది చేతల ప్రభుత్వం అవుతుంది. మీది కోతల ప్రభుత్వంగా కరెంటు షాక్ ఏ విధంగా ఉంటుందో ఆ విధంగా రైతాంగానికి షాక్ ఇస్తున్నారు. కాబట్టి మీది నిజంగా కోతల ప్రభుత్వం తప్ప చేతల ప్రభుత్వం కాదని ఈ రెండు సంవత్సరాల్లో తేలిపోయింది. ఇక మీరిస్తామన్న 7 గంటల కరెంట్ సప్లై అనేది సక్రమమైన పద్ధతిలో రైతాంగానికి అందించడం లేదు. చీటికీ మాటికీ కరెంటు సప్లై ఆగిపోవడం, మరలా ఆన్ చేయడం, మరలా ఆగిపోవడం వలన మొదటి ఒకటి, రెండు మళ్లు కూడా నీరు పారని పరిస్థితి వస్తున్నది. కరెంటు సప్లై సక్రమంగా వచ్చి పంటలకు నీరందితే అదనంగా కరెంటు కావాలని ఏ రైతూ కోరడు. గ్రామాల్లో రైతాంగం ఈ కరెంట్ కోత వల్ల రాత్రి పూట పొలాల్లో పడుకోవడం వల్ల పాము కాటుకుగురై చనిపోయిన సంఘటనలు చూస్తున్నాం.

మ.12.00

ఇప్పుడూ.. మీరు వాస్తవ పరిస్థితులు వినడానికి కూడా సిద్ధంగా లేకపోతే రైతులు మిమ్మల్ని క్షమించరు. నేను చెప్పేది వాస్తవం. మీరు కూడా రైతు కుటుంబాల నుండి వచ్చిన వాళ్లే. రైతు బిడ్డలందరం ఇక్కడికి వచ్చాము. కరెంటు కోతల వల్ల పంటలు దెబ్బతింటున్నాయి, ఎండిపోతున్నాయి. పొట్ట దశలో వున్న వరి పొలాలు ఎండిపోతున్నాయి. ఆ వాస్తవాలు వినడానికి కూడా మీరు సిద్ధంగా లేకపోతే, ఏది చెప్పినా కూడా వినడానికి మీరు సిద్ధంగా లేకపోతే, ఇక మిమ్మల్నెవరు కాపాడతారో అర్థం కానటువంటి విషయం తప్ప, ఇంకొకటి కాదు. అందుకనే మీరు మాటలు చెప్పడం కాదు, మీకు ఏ మాత్రం చిత్త శుద్ధి వున్నా కేకలు వేసే గౌరవ సభ్యులందరూ కూడా సక్రమమైన పద్ధతుల్లో కరెంటు సప్లై ఇప్పించండి. మీకు నిజంగా చిత్త శుద్ధి వుంటే 9 గంటల పాటు కరెంటు సప్లై ఇప్పించేందుకు పోరాటం చేయండి. రైతులు కూడా మిమ్మల్ని గౌరవిస్తారు. అవన్నీ వదిలిపెట్టి, నేను సమస్య మీద మాట్లాడుతుంటే మీరు కేకలేస్తే దాన్ని ఎవరూ క్షమించరు.

అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్‌లోడ్ అయి కాలిపోతున్నాయి. ఓవర్‌లోడ్ అయి కాలిపోయినప్పుడు మామూలుగా అయితే రోలింగ్ స్టాక్ వుండాలి. ఒక ట్రాన్స్‌ఫార్మర్ తీసుకుపోయి అక్కడ రిపేర్ల కోసం పెడితే, ఇంకొక ట్రాన్స్‌ఫార్మర్ తీసుకువచ్చి ఫిట్ చేసేటట్లు వుండాలి. వారం రోజులైనా, పది రోజులైనా, పదిహేను రోజులైనా కూడా తిరిగి ట్రాన్స్‌ఫార్మర్ పెట్టే పరిస్థితి లేక, రైతులు ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్ల దగ్గరే పడుకుని వుండాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. రోలింగ్ స్టాక్ కూడా వెంటనే ఏర్పాటు చేసి, ఎక్కడైతే ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్‌తో కాలిపోతుందో, అక్కడ వెంటనే మరొక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి కావాల్సినటువంటి చర్యలు తీసుకోవాలి. తరువాత ప్రస్తుతం విద్యార్థుల పరీక్షలు జరుగుతున్నాయి. ఇవాళ టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థుల పరీక్షలు ప్రారంభమయ్యాయి. రాత్రి సమయంలో కరెంటు సప్లై లేక విద్యార్థులు చదువుకోలేకపోతున్నారు. ఇది వాస్తవం. విద్యార్థుల జీవితాలు పాడైపోతున్నాయి. కరెంటు కోతల వల్ల విద్యార్థులు చదువుకోలేని పరిస్థితులు వస్తున్నాయి.

అదే విధంగా గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టులన్నీ కూడా గ్యాస్ కొరత వల్ల 600 మెగా యూనిట్లనేమో చెప్పారు. మామూలుగా 600 మెగావాట్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోయిందని చెబుతున్నారు. 3 నెలలుగా గ్యాస్ సరఫరాకు రిలయన్స్ వారు కోత పెట్టడంతో రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి 600 మెగావాట్లు

తగ్గిందని చెబుతున్నారు. ఇవాళ గ్యాస్‌కు సంబంధించి కేంద్రంలో మన రాష్ట్రానికే చెందిన మంత్రి గౌరవనీయులు జైపాల్ రెడ్డి గారున్నారు. కాబట్టి, జైపాల్ రెడ్డి గారి పలుకుబడిని ఉపయోగించి, మనకు అవసరమున్న గ్యాస్ తీసుకోవడానికి కూడా మనకు చేత కాదా సార్? మన దగ్గర ఉత్పత్తి అయ్యి, మన దగ్గర నుండే గ్యాస్‌ను గుజరాత్ రాష్ట్రానికి తీసుకువెళుతున్నారు. ఆ గ్యాస్‌ను గుజరాత్‌లోని గృహ అవసరాలకు, పవర్‌కు ఉపయోగిస్తున్నారు. మనకు చేతకానటువంటి పరిస్థితి వస్తోంది. ఇదంతా మన చేతగానితనం, మన వైఫల్యం తప్ప మరొకటేమున్నది సార్? అందుకనే, దయచేసి మీరు కేంద్ర ప్రభుత్వం దగ్గరకి, అదేవిధంగా మన రాష్ట్రం నుండి ఎన్నికైనటువంటి మంత్రి గారున్నారు కాబట్టి, జైపాల్ రెడ్డి గారి మీద ఒత్తిడి తీసుకువచ్చి, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి, మనకు ఈ గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టు ఏవైతే వున్నాయో, వాటిని నడపడానికి కావాల్సిన గ్యాస్‌లో కోత పెట్టకుండా వాటిని నడిపించవలసిన అవసరముంది సార్. మేము ఒక్కటే చెబుతున్నాం. కరెంటు కోతనేది రాష్ట్రవ్యాప్తంగా వున్నది. దీనివల్ల వ్యవసాయం దెబ్బతింటుంది, పంటలు ఎండిపోతున్నాయి. ఇది వాస్తవం. దీనివల్ల విద్యార్థులు చదువుకోలేకపోతున్నారు.

అలాగే మంచినీటి స్కీములు సార్. మీరు కూడా చూసే వుంటారు. ఓవర్‌హెడ్ ట్యాంకులున్నాయి. ఆ ఓవర్‌హెడ్ ట్యాంకులను కూడా కరెంటు కోతల వల్ల నింపలేకపోతున్నాము. కనీసం 10, 12 గంటలన్నా కరెంటు సప్లై వున్నట్లయితే, రెగ్యులర్‌గా 7 గంటలున్నా కూడా ఆ ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీరు నింపుకుని, నల్లాల ద్వారా నీళ్లివ్వడానికి అవకాశముంటుంది. కరెంటు కోతల వల్ల ఓవర్‌హెడ్ ట్యాంకులకు నీళ్లు నింపుకోలేకపోతున్నాము. దానివల్ల మంచినీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తున్నది. ఇది వాస్తవం. అందుకనే ఈ కరెంటు కోతలు నివారించడానికి, కరెంటు సప్లై చేయడానికి ప్రభుత్వ పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోతే మాత్రం రైతులు నష్టపోతున్నారు, విద్యార్థులు నష్టపోతున్నారు. మంచినీళ్లకు ఇబ్బందులొస్తున్నాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కూడా కరెంటు కోతల వల్ల ఇవాళ మూసేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వాటి మీద ఆధారపడి బ్రతికే కార్మికులకు పనిలేనటువంటి పరిస్థితి వస్తోన్నది.

అదే విధంగా సిబ్బంది కొరత కూడా వున్నది. ఏ.ఇ.లు వుండరు, లైన్‌మెన్లు వుండరు. సిబ్బంది కొరత వల్ల కూడా ఎప్పటికప్పుడు పవర్ గ్రిడ్‌లు ట్రిప్ అయ్యి, సప్లై అంతా కూడా ఆగిపోవడం జరుగుతున్నది. అందుకనే ఈ సమస్యలున్నాయి కాబట్టి, ఇది వాస్తవమా, కాదా అనేది తెలుసుకునేందుకు దయచేసి గౌరవ మంత్రుల్ని, ఎలక్ట్రిసిటీకి సంబంధించిన అధికారులను రమ్మని చెప్పండి. మేము చూపిస్తాం. కరెంటు కోతల వల్ల పంటలు ఎండిపోతున్నాయా, లేదా, నష్టం జరుగుతున్నదా, లేదా అనేది చూస్తే, మీరు ఏ జిల్లా అయినా తీసుకోండి, ఏ ప్రాంతాన్నైనా తీసుకోండి. ఇవాళ కరెంటు మీద ఆధారపడి, వ్యవసాయం నడిచేటటువంటి రాయలసీమ, తెలంగాణా జిల్లాలు గానివ్వండి, ఏ ప్రాంతమైనా తీసుకోండి. వాస్తవంగా ఇవాళ నష్టం జరుగుతున్నది. మీరు మాతోబాటు రండి. మీకు ప్రత్యేకంగా మేము చూపిస్తాం. దీంట్లో రాజకీయాలక్కర్లేదు. రైతాంగం పంటలు నష్టపోకుండా, వ్యవసాయ రంగం బాగున్నప్పుడే ఇవాళ మనకు రాష్ట్ర అభివృద్ధి గాని, సమాజానికి ఉపయోగమున్నది గాని జరుగుతుంది. వ్యవసాయం దెబ్బతిన్నాక, పంటలు దెబ్బతిన్నాక, రైతులు నష్టపోయిన తరువాత ఇక్కడ మన వ్యవస్థ వుండదు, మన ప్రభుత్వం వుండదు, మనం అభివృద్ధి అయ్యేటటువంటి పరిస్థితి వుండదు. బాగా వర్షాలు రావడం వల్ల, అతిగా కురిసిన వర్షాల వల్ల పంటలు ఆలస్యంగా వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకనే ఈ ఇబ్బందులన్నీ వున్నాయి కాబట్టి, చిత్తశుద్ధితో మీరు తీసుకోవాల్సిన చర్యలు తీసుకుని రైతులు నష్టపోకుండా కాపాడటానికి కావాల్సిన ప్రయత్నం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

కరెంటు కోతలనేవి వాస్తవం. మీరు ఒట్టి మాటలు చెప్పి, కోతలు కోసి మేము అది చేస్తున్నాం, ఇది చేస్తున్నామని చెప్పి, కరెంటు సప్లై చేస్తున్నామని చెప్పడం సరైంది కాదు. మీకు నిజంగా ఏ మాత్రం చిత్త శుద్ధి వున్నా కోత లేకుండా 9 గంటలు కరెంటు సప్లై ఇస్తామని మీరు ఏదైతే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకున్నారో, తరువాత ముఖ్యమంత్రి గారు అనాడు ప్రమాణ స్వీకారం రోజు ఏదైతే చెప్పారో, దాన్ని అమలుచేయడానికి కావాల్సిన విధంగా మీరు ప్రయత్నం చేయండి. అప్పుడు మాత్రమే మీ చిత్తశుద్ధి ఏమిటో మీరు రుజువు చేసుకోవడానికి అవకాశముంటుంది తప్ప ఇంకొకటి కాదు. అందువల్ల ఈ కరెంటు సప్లై విషయంలో తగినటువంటి ప్లాన్‌తో రైతాంగాన్ని, విద్యార్థులని, పరిశ్రమలను ఆదుకోవడానికి, త్రాగునీటి పథకాలకు ఇబ్బంది లేకుండా పరిష్కారం చేయడానికి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ప్రజలను ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, విద్యుత్ రంగాన్ని మించినటువంటి కీలకమైన రంగం ఆర్థికాభివృద్ధికి ఇంకొకటి లేదు. మంత్రి గారి ప్రభుత్వ ప్రకటనంతా ఎట్లా వుందంటే, ఏడు సంవత్సరాల కాలంలో 63 శాతం విద్యుత్ వినియోగం పెరిగింది., 45 శాతం వినియోగదారులు పెరిగారని అటువైపు చూపిస్తూ నొక్కి మరీ చెప్పారు. అధ్యక్షా, 9 శాతం ఆర్థికాభివృద్ధి దేశంలో జరుగుతుంటే, మన రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మనం అనుకుంటుంటే, ఏడేళ్లలో 63 శాతం మీరు ఊహించలేదా? నిజానికి ఏడేళ్లలో వంద శాతం పెరగాలి. అలాంటిది ఆర్థికాభివృద్ధి శరవేగంగా జరుగుతున్న కాలంలో, 63 శాతం మాకు వినియోగం పెరిగింది కాబట్టి, మేము చేతులెత్తేస్తున్నాం అంటున్నారంటే, ప్రభుత్వానికి ఏ రకమైన ముందుచూపు గాని, ఆలోచన గాని, ఆర్థికాభి వృద్ధి పట్ల దృష్టిగాని కనిపించడం లేదు.

అధ్యక్షా, ఇదేదీ ప్రజలు అడుక్కోవడం లేదు. అయ్యా మాకేదన్నా ఇవ్వండని అడగడం లేదు. వినియోగదారుల్లో వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు 26 లక్షల మంది మినహాయిస్తే, ప్రతి ఒక్కళ్లకీ మీటర్లున్నాయి. ప్రతి ఒక్కళ్లకీ బిల్లులు వేస్తున్నారు. ప్రతి ఒక్కళ్ల దగ్గర ముక్కు పిండి చార్జీలు వసూలు చేస్తున్నారు. సకాలంలో డబ్బులు చెల్లించకపోతే, మీటర్లు కట్ చేసి విద్యుత్ లేకుండా చేస్తున్నారు. మనం 2011 వ సంవత్సరంలో వున్నాము. ప్రభుత్వ లెక్కల ప్రకారమే.. జాగ్రత్తగా చూశాను. ఇవాళ 15 వేల కోట్ల రూపాయల పైచిలుకు విద్యుత్ రంగంలో వినియోగదారుల నుంచి అంటే వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నా కూడా, దాన్ని ప్రక్కన పెట్టినా కూడా 15 వేల కోట్ల రూపాయల పై చిలుకు వినియోగదారుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. వ్యవసాయం కోసం ప్రభుత్వ ఖజానా నుండి దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు సబ్సిడీగా ఇస్తున్నారు. అంటే 19 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నాము. అధ్యక్షా, 2011 వ సంవత్సరంలో – బాబ్బాబూ... మాకు విద్యుత్ ఇవ్వండి, మేము డబ్బులు కడతామని అడుక్కునే పరిస్థితికి వచ్చిందంటే ఇవాళ మంత్రి గారు ఏం చెబుతున్నారు? పదజాలం విషయంలో కూడా euphemisms ఎంత బాగా వాడారో చూడండి. 'They are availing the facility of power cut.' పవర్ కట్ అనకుండా మేము load shedding చేస్తున్నామన్నారు. ఎక్కడన్నారు? ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల్లోనూ, మండల కేంద్రాల్లోనూ పగటి పూట కూడా లోడ్ షెడ్డింగ్ చేస్తున్నామని చాలా గొప్ప విషయంగా, ఘన కార్యంగా చెబుతున్నారు అధ్యక్షా.

మ.12.10

డబ్బులు చెల్లించి మాకు విద్యుత్తు కావాలి, మా పిల్లలు చదువుకోవడానికి, మా పరిశ్రమలను నడుపుకోవడానికి, మేము టీవీ చూడటానికి, ఫ్యాన్లు తిరగడానికి, వేసవి కాలంలో హాయిగా నిద్రపోవడానికి డబ్బులు చెల్లించి మేము విద్యుత్తు కొనుక్కుంటామంటే, ప్రస్తుత సంవత్సరంలో కూడా, వర్షాలు బాగా కురిసి, రిజర్వాయర్లన్నీ పూర్తిగా నిండి ఉండి, మనం ఇంకా మార్చి మాసము లోనే ఉన్నాము, ఇంకా వేసవి కాలం కూడా ప్రారంభం కాలేదు. మాములు సంవత్సరాల కంటే ఈ సంవత్సరం చలి కూడా ఎక్కువగా ఉన్నది. పుష్కలంగా నీళ్లొచ్చి నీళ్లెక్కువైపోయి పంటలు కుళ్లిపోయాయి అనుకుంటున్న ఈ సంవత్సరంలో కూడా, మాకు బ్రహ్మాండంగా వినియోగం పెరిగింది కాబట్టి మేము విద్యుత్తును ఇవ్వలేకపోయాం అంటున్నారు. ఇది నిజంగా ఆర్థికాభివృద్ధిని సాధించే పద్ధతేనా అధ్యక్షా? ఈ ప్రశ్నను సూటిగా అడగాలి. ఏదో ఈ రోజు ఒక load sheding అయ్యింది, ఒక వంద మెగావాట్లు నష్టపోయింది, ఈ పూట కలిసొచ్చింది అవన్నీ మాకు అనవసరం. మీరు ఏమి తంటాలు పడతారో మాకు అనవసరం. 2011వ సంవత్సరంలో మేము డబ్బులిచ్చి విద్యుత్ కొంటామని అంటే ఆ విద్యుత్తును ॒జీఞఖిజ ఇవ్వలేకపోతున్నారంటే అటువంటి ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత ఉన్నదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, విద్యుత్తు సరఫరాలో కూడా క్వాలిటీ అధ్వాన్నంగా ఉంటుంది. సరఫరా ఉండటం లేదు అది వేరే విషయం. హైదరాబాదు నగరం నడిబొడ్డులో కూడా, నా నియోజకవర్గమైన కూకట్‌పల్లిలో ఇబ్బడి ముబ్బడిగా విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. ఇప్పటికి కూడా 220 కిలో వాట్ల సబ్ స్టేషన్‌ను అక్కడ ఏర్పాటు చేయాలని చాలా కాలం నుంచి ప్రతిపాదనలు ఉన్నప్పటికీ, ఈ నాటికి కూడా కనీసం ప్రారంభం కాలేదు. అంటే ఉన్న విద్యుత్తును ఎలా పంపిణీ చేయాలి నష్టాన్ని ఎలా నివారించాలి, క్వాలిటీని ఎలా పెంచాలి అనే విషయంలో ప్రభుత్వానికి కనీసమైన అవగాహనగానీ, శ్రద్ధ గానీ లేదని స్పష్టంగా అర్థమవుతుంది.

విద్యుత్తు వాడకం ఇంకా పెరగబోతుంది. ఎందుకంటే మంత్రి గారు వారి ప్రకటనలో మన రాష్ట్రం ఎంత అధ్వాన్నంగా ఉందో చెప్పలేదు. ఇప్పటికీ కూడా మన రాష్ట్రంలో సగటు విద్యుత్తు వినియోగం ఒక సంవత్సరానికి కేవలం 900 యూనిట్లు. రోజుకి కేవలం రెండున్నర యూనిట్లను మాత్రమే వినియోగిస్తున్నాము, ఇంకా వెయ్యి యూనిట్లు కూడా దాటలేదు. ప్రపంచంలో ఉన్న నిరుపేద దేశాలలో కూడా సంవత్సరానికి రెండు వేలు, మూడు వేల యూనిట్ల వినియోగం ఉంది. 900 యూనిట్లు వినియోగం ఉంటేనే మనం ఈ స్థాయిలో చేతులెత్తేస్తుంటే, రేపు మధ్య స్థాయి దేశంగా ఈ దేశం ఎదిగితే, ఆర్థికాభివృద్ధిని ఈ ప్రభుత్వం దారుణంగా చేసినా, పూర్తిగా విఫలమైనా, అవినీతి భయంకరంగా ఉన్నా, ప్రజల ప్రయత్నం వల్ల ఆర్థికాభివృద్ధి పెరిగితే, రేపొద్దున కనీసం 15 వందలు, 2 వేల యూనిట్లకు వినియోగం పెరగాలని కోరుకుంటున్నాం. ఆ విధంగా పెరిగితే, ఇక ప్రభుత్వం ఇంట్లో పడుకోవడమే జరుగుతుంది.

ఈ నేపథ్యంలో నేను నిర్దిష్టమైన కొన్ని క్లారిఫికేషన్లను అడుగుతున్నాను. మొట్టమొదటిది, ఏపీ జెన్‌కో నుంచి పవర్ పర్చేజ్ అగ్రిమెంటు చేసిన ప్రైవేటు ప్రాజెక్టుల నుంచి, మర్చెంట్ పవర్ ప్లాంట్ల నుంచి విడివిడిగా సగటున పర్చేజ్ కాస్ట్ ఎంత ఉంటున్నది? ఉదాహరణకి మార్చి మాసంలో 250 మిలియన్ యూనిట్లు దాటి రోజువారీ వినియోగం పెరిగిపోయింది – మేము చాలా కష్టాల్లో ఉన్నామన్నారు. మంచిది. అయితే, మీరు సగటున ఎంతకు కొంటున్నారో స్పష్టంగా ఈ సభ ముందు పెడతారా? ఇప్పుడు చెబుతారా? పెడతారా అంటే రేపొద్దున పెడతామంటారు, వచ్చే నెల అంటారు, ఎవరికీ అర్థం కాదు. ఇప్పుడు చెప్పాలి. నిర్దిష్టంగా ఏ.పీ జెన్ కో ప్లాంట్లకు పవర్ పర్చేజ్ అగ్రిమెంటు చేసిన ప్రైవేటు ప్రాజెక్టుల నుంచి, మూడవది మర్చెంట్ పవర్ ప్లాంట్ల

నుంచి కొంటున్నామంటున్నారు. కాబట్టి, ఆ మూడింటికీ విడివిడిగా average cost for the month of March, మార్చి ఉంటే మార్చి, ఫిబ్రవరి ఉంటే ఫిబ్రవరి ఇవ్వండి.

రెండవది, ఈ మూడు రంగాలలో ఉన్న ప్లాంట్లకు జెన్‌కోగానీ, ప్రైవేటు ప్లాంట్లు గానీ, మర్చెంట్ పవర్ ప్లాంట్లుగానీ, ప్లాంటు వారీగా మొత్తంగా ప్లాంటు లోడ్ ఫ్యాక్టర్లను ఇవ్వండి. మూడు రంగాలకు సంబంధించి విడివిడిగా ఇవ్వండి, కలిపి ఇవ్వకండి. ఎందుకంటే, ఇరవై ముప్పయి ఏళ్ల క్రితం కూడా పిఎల్ఎఫ్ ఈ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నది. జలగం వెంగళరావు గారి కాలం నుంచి నార్ల తాతారావు గారి పుణ్యమా అని చెప్పి, అప్పటి నుంచి 90 శాతం, 97 శాతం పిఎల్ఎఫ్‌లో ఒక్క ధర్మల్ పవర్ స్టేషన్‌లో భారతదేశంలో తప్ప ప్రపంచంలో ఇంకెవరూ చూడలేదు. కాబట్టి, స్పష్టంగా ఇక్కడ ఉన్న కెపాసిటీని మనం ఉపయోగిస్తున్నామా అన్నది అబ్జర్వ్ చేసే హక్కు ఈ సభకు ఉన్నది.

మూడవది, ఇందాక పెద్దలు డి.నరేంద్ర కుమార్ గారు మెన్షన్ చేశారు. సెంట్రల్ పవర్ గ్రిడ్ నుంచి మన రాష్ట్రానికి అతి పెద్ద వాటా ఎప్పుడు వస్తోంది? నిర్దిష్టంగా మాసం వారీగా ఎంత షేరు వస్తోంది? అసలు సెంట్రల్ పవర్ గ్రిడ్‌లో ఎన్ని యూనిట్లు నెల వారీగా ఉత్పత్తి అవుతున్నాయి? దానిలో ఆంధ్రప్రదేశ్ వాటాగా ఎంత వస్తున్నది? నిర్దిష్టంగా సభ ముందు పెట్టండి. మిగిలిన నాలుగు రాష్ట్రాల వాటాలను కూడా తెలియజేయండి.

నాలుగవది, ఇంత చేసినా ఇప్పటికీ కూడా ఈ రాష్ట్రంలో మర్చెంట్ పవర్ ప్లాంట్ల కోసం అదే పనిగా వెంపర్లాట జరుగుతున్నది. ఇప్పటికీ కూడా ప్రభుత్వం దానిని ప్రోత్సహిస్తోంది. రేప్పొద్దున మీకు విద్యుత్తు కొరత ఉన్నప్పుడు కొనాలంటే వాళ్లు ఎంత చెబితే అంతకు యూనిట్‌రూ.11, రూ.12 కొనాల్సిందే. మన రైతులకు భూములు పోతాయి, మనకు పొల్యూషన్ మిగులుతుంది, మనకు ఉద్యోగాలు రావు, మన రాష్ట్రంలో అన్నీ రకాలుగా నష్టపోయి చివరకు విద్యుత్తును కొనాల్సి వస్తే, యూనిట్ రూ.11, రూ.12 వెచ్చించి కొనుక్కొని, మన ఖజానాను లూటీ చేయడమేనా మన ఉద్దేశం? మర్చెంట్స్ పవర్ ప్లాంట్స్ విషయంలో ఇప్పటికైనా మేము ఆపేస్తున్నామనే విధానాన్ని మీరు చేపడతారా లేదా?

అయిదవది, 2017 మార్చి నాటికి 18 వేల మెగావాట్లు ఉత్పత్తి క్రొత్తగా వస్తుందని చెబుతున్నారు. కేవలం కెపాసిటీ కాకుండా, ప్లాంటు వారీగా వేరియబుల్ కాస్ట్, ఫ్యూయల్ కాస్ట్ ఈ రోజు మనం చెప్పలేము దానిని ప్రక్కన పెడదాం, ఫిక్స్‌డ్ కాస్ట్‌ను మీరు నిర్ధారించారా? నిర్ధారిస్తే, ప్లాంట్ వారీగా ఫిక్స్‌డ్ కాస్ట్ పర్ యూనిట్ ఎంత పడబోతున్నది? ఏ రూపేణ నిర్ధారణ చేశారు?

ఆరవది, గతంలో సింహాద్రి పవర్ ప్రాజెక్టు నుండి ఏ రేటుకైతే మనం కొంటున్నామో అదే రేటుకి హిందుజా నుంచి కొంటామన్నారు. ఇటీవలి కాలంలో వస్తున్న వార్తలు, సభలో చేస్తున్న స్టేట్‌మెంట్లు కూడా తికమకగా ఉన్నాయి. స్పష్టంగా నిర్దిష్టంగా ఎన్‌టీపీసీ నుంచి సింహాద్రి పవర్ ప్రాజెక్టు నుంచి ఏ రేటుకి కొంటున్నారో అంతకు మించి ఒక్క పైసా కూడా ఎక్కువ పెట్టి మేము కొనము, ఖచ్చితంగా రాష్ట్ర అవసరాల మేరకు, ఆ రేటుకు రాష్ట్రానికి సరఫరా చేసేటట్లయితే ఆ ప్రాజెక్టుని రానిస్తాము అన్న ప్రకటన ఈ సభ నుంచి మంత్రి గారి ద్వారా వస్తుందా, రాదా?

ఏడవది, ఇప్పటికీ 24 గంటల విద్యుత్తు పట్టణ ప్రాంతాలలోని పారిశ్రామిక అవసరాలకు కూడా అందడం లేదంటే, నిజంగా సభలో – ప్రభుత్వం, శాసన సభ్యులుగా మనమంతా సిగ్గుపడాలి. ప్రపంచంలో బాగా వేగంగా ఎదుగుతున్న ఏ దేశంలో కూడా 24 గంటలు విద్యుత్తు లేకుండా లేదు. మన దేశంలోని గుజరాత్ రాష్ట్రంలో అగ్రికల్చర్ ఫీడర్స్‌ని మిగిలిన ఫీడర్స్ నుంచి వేరు చేసిన తరువాత, ప్రతి గ్రామానికీ ఢంకా భజాయించి గుండె మీద చెయ్యి వేసుకొని, 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకోగలుగుతున్నారు. లోక్‌సత్తా ఒక ఉద్యమంగా ఎన్నో సంవత్సరాల క్రితం, పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల చెరువులో 24 గంటల విద్యుత్తును ఎట్లా ఇవ్వాలో మేము చేసి చూపించాము. ఒక ఫీడర్ లైన్ తీసుకొని, అక్కడ ఏ రకంగా ఓల్టేజ్ ఫ్లక్చువేషన్స్ లేకుండా, రైతులకు అసౌకర్యం లేకుండా, నూటికి నూరు పాళ్లు వ్యవసాయేతర పనులకు గ్రామీణ ప్రాంతాలలో 24 గంటల విద్యుత్తు ఇవ్వడం మేము చేసి చూపించాం.

ఈ సభలో వేరే సందర్భంలో అడిగితే, ఇప్పటికైనా గుజరాత్‌లో చేసిన రీతిగా మీరు franchising పెట్టుకొని, డీ–సెంట్రలైజేషన్ డిస్ట్రిబ్యూషన్ పెట్టుకొని, విధిగా అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫార్మర్లను వేరు చేసి, గ్రామీణ ప్రాంతాలలో 24 గంటల విద్యుత్తును ఇస్తారా? దానికి స్పష్టమైన పథకం ఉన్నదా? అది చేస్తారా అంటే నీళ్లు నములుతున్నారు తప్ప, నిర్దిష్టంగా ఫలాన కాలానికి ఇంత పెట్టుబడి పెట్టి ఇన్ని సంవత్సరాలలోపు, ఈ సభలో ఈ విధమైన చర్చ లేకుండా, 24 గంటలు ప్రతి గ్రామానికి విద్యుత్తునిస్తామని చెప్పే పరిస్థితి లేదు, సిగ్గుచేటు. ఇప్పుడు కూడా పట్టణాలకు, మండల కేంద్రాలకు కూడా load sheding పగలు చేస్తున్నామని చెప్పే ప్రభుత్వం, రాత్రి ఎట్లాగు పవర్ రాదు, ఈ రోజు ఒక్క గ్రామమంటే ఒక్క గ్రామానికి కూడా ఆంధ్రప్రదేశ్‌లో 24 గంటలు విద్యుత్ సరఫరా ఉందని చెప్పే పరిస్థితి లేదు. ఇప్పుడు సరే, అయిదేళ్లకు ఇస్తాము, దానికి ఈ పథకం ఉంది, ఇంత ఖర్చు పెడుతున్నామని చెప్పమనండి. అది కూడా చెప్పలేకపోతే ఎందుకు ఉన్నదీ ప్రభుత్వం? విద్యుత్తును గ్రామాలకు, పట్టణాలకు అందించలేకపోతే ప్రభుత్వం ఎందుకు? ప్రణాళికలు ఎందుకు? పన్నులెందుకు? ఈ బడ్జెట్లెందుకు?

నీరు గురించి ఈరోజు చేసిన ప్రకటనలో చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్‌ను ఖాళీ చేసి మరీ క్రింద ప్రాంతాలకు అవసరం ఉన్నా లేకపోయినా సంక్షోభాన్ని గట్టెక్కించడానికని అర్జెంటుగా జలవిద్యుదుత్పత్తి చేశాము. ఆ తరువాత నాగార్జున సాగర్‌ని ఖాళీ చేస్తారు సముద్రంలోకి పంపించేస్తారు. నీళ్లు ముఖ్యమా? విద్యుత్తు ముఖ్యమా? మనం మన అసమర్థత వల్ల పూర్తిగా ప్రభుత్వానికి దూరదృష్టి లేకపోవడం వలన ఉన్న నీటిని తగలబెట్టేసుకొని, రేప్పొద్దున నీళ్లు లేవని చేతులెత్తడం కంటే ప్రమాదం మరొకటి లేదు. ఇప్పటికే కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్‌లో వాళ్లు ఏమి చెబుతున్నారు? మీరు 150 టిఎంసీలను carry over గా ఉంచుకోండి, ఇక నుంచి వచ్చే సంవత్సరం వర్షాలు కురవకపోతే మీ కర్మ, మీరు ఉంచుకోండని చెప్పారు. మనం ఏమంటున్నాం, మేము 75 శాతం మాకు గ్యారంటీ ఇచ్చిన తరువాత, డిపెండబిలిటీ ఇచ్చిన తరువాత, దానిలో ఫస్ట్ ఛాయిస్‌గా పెట్టమని మనం కోరుతున్నాం, వాళ్లు నేటి వరకు దానికి ఒప్పుకోలేదు.

మ.**12.20**

**అటువంటి దానిని నీరు, విద్యుత్ కోసం వదిలేస్తారంటే రేపు ఈ రాష్ట్రంలో నీరు, విద్యుత్ ఉండదు. ప్రభుత్వానికి జల విద్యుత్‌ని ఎప్పుడు తీసుకువస్తామనే విషయంలో స్పష్టమైన అవగాహన ఉందా? ఆపద్ధర్మంగా అప్పుడు, ఇప్పుడని చెప్పడం కాదు. పరిస్థితుల దృష్ట్యా రేపు చేతులు ఎత్తేదామనే విధంగా కాదు. నీరు అంతా**

ఇప్పుడే వినియోగం చేసి రేపు విద్యుత్, నీరు లేకుండా చేస్తారా? చివరి విషయం, భవిష్యత్తులో మరింత సంక్షోభంలో జల, విద్యుత్‌ని తీసుకురావడం కాదు. కృష్ణా జల వివాద ట్రిబ్యునల్‌లో వారు ఇచ్చిన తీర్పులో మార్పులు చేస్తారని అనుకొన్నా, ఈ రాష్ట్రం తట్టుకోవాలంటే, నాగార్జునసాగర్ దిగువకి నీరు ఒక చుక్క కూడా వెళ్లే అవసరం లేకుండా చేసి కృష్ణా డెల్టా అవసరాలను కేవలం నాగార్జునసాగర్ దిగువ ఉన్న ప్రాజెక్టుల ద్వారా లేదంటే, గోదావరి నుండి వాటిని మళ్లీ కృష్ణా డెల్టాకి వినియోగించేలా చేయాలి. దాని వల్ల ఎగువన ఉన్న తెలంగాణా, రాయలసీమకి , నాగార్జునసాగర్, శ్రీశైలం నీటిని పూర్తిగా వినియోగించే అవకాశం ఏర్పడుతుంది.

రాష్ట్రంలో జలవనరులున్నాయి. **1670** మెగావాట్ల జల విద్యుత్ నాగార్జునసాగర్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్రభుత్వానికి ఏ మాత్రం ఇంగిత జ్ఞానం, ముందు చూపు, దూరదృష్టి ఉన్నా, **1670** మెగావాట్లు భవిష్యత్తులో ఉండదని అనుకోవాలా? అంతేగానీ అది ఇరిగేషన్, ఇది పవర్ అని లెక్కలు వేసుకోవాలంటే కాదు. **1670** మెగావాట్లు సమీప భవిష్యత్తులో మనకు అందదు. నాగార్జునసాగర్ నుండి నీరు క్రిందకు రాకుండా మేనేజ్ చేస్తున్నాము, గోదావరి నుండి జల విద్యుత్ పైన నుండి రాదని లెక్క వేసుకొన్నా, అవసరాలను బట్టి ఇప్పటికయినా తెస్తారా? ఈ పనులు రేపు చేస్తామని అనడం కాదు. **30** సంవత్సరాల నుండి చూస్తున్నాము. కాబట్టి భవిష్యత్తులో చేయడం కోసం నిర్దిష్టమైన ప్రమాణాలు చేయాలి. మంత్రి గారు మాట ఇవ్వాలి. ఆ విధంగా మాట ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి **(భూపాలపల్లి)**: అధ్యక్షా, విద్యుత్ అవసరాలపైన రైతుల పరిస్థితుల మీద మాట్లాడుతున్న పెద్దలు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విమర్శించడానికి సమయాన్ని పెట్టినట్లుంది. ఈ ప్రభుత్వం రైతులకు, ముఖ్యంగా **2004**వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి ఈ రోజు వరకూ ఒక్క రూపాయి డబ్బు తీసుకోకుండా మేలయిన విద్యుత్‌ని నేటికీ సరఫరా చేస్తున్న విషయం అందరికి తెలుసు. ఈ రోజు రైతే దేశానికి వెన్నెముక, రైతు సుభిక్షంగా ఉంటే రాష్ట్రాభివృద్ధి అనుకొన్న లక్ష్యంతో నెరవేరుతుందని ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఆ రోజు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా, ఉచిత విద్యుత్‌ని రైతులకు ఇస్తామని చెబితే, ఆ రోజు నేటి ప్రతిపక్ష పార్టీ నాయకులు రైతులకు ఉచిత విద్యుత్‌ని ఇస్తే ఆ తీగలు కేవలం బట్టలు ఆరవేసుకోవడానికి పనికి వస్తాయి తప్ప అందులో కరెంటు ఉండదని చెప్పిన మాట ప్రజలు మరచిపోరు.

ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఉంది. రైతులకు మేలైన విద్యుత్‌ని ఇవ్వడానికి అవసరమైన సబ్ స్టేషన్స్ నిర్మాణం చేయడం, రైతుకు కావలసిన అన్ని రకాల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. వారి పరిపాలన ఉన్నప్పుడు వర్షాలు పడడం తక్కువ, కరెంటు అవసరం తక్కువ ఉండింది. వారి హయాంలో రైతులు ఏ విధంగా ఇబ్బండి పడ్డారో ఒక రైతుగా నేను ఎంత ఇబ్బంది పడ్డానో నాకు తెలుసు. ఈ రోజు రైతులను ఆదుకోవాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది.

( అంతరాయం )

అధ్యక్షా, వారు మాట్లాడినంత సేపూ మేము విన్నాము. మేము మాట్లాడుతూ ఉంటే వినే ఓపిక లేకుంటే ఎలా? ప్రభుత్వం మంచి చిత్తశుద్ధితో రైతులకు మంచి చేస్తోంది.

( అంతరాయం )

**9** గంటల కరెంటు గురించి కూడా చెబుతాను. వారి పరిపాలన సమయంలో విద్యుత్ సంగతి ప్రజలందరికీ తెలుసు. డబ్బులకు కూడా విద్యుత్‌ని ఇవ్వలేని పరిస్థితి ఉండింది. కరెంటు ఛార్జీలు తగ్గించమంటే, బషీర్‌బాగ్‌లో జరిగిన సంఘటన అందరికీ తెలుసు.

( అంతరాయం )

మేము మాట్లాడేటప్పుడు వినాలి. అంతరాయం కలిగించకూడదు. మాట్లాడకుండా ఇలా చేయడం ఏమిటి? మా గొంతు నొక్కే ప్రయత్నం చేయడం మంచిది కాదు.

( అంతరాయం )

ఏమి చెప్పాలన్నా చరిత్ర చెబితే అర్ధమవుతుంది. వారి హయాంలో జరిగింది చెప్పవలసిన అవసరం ఉంది. ఆ విషయాలను మాట్లాడే అవసరం ఉంది. మాట్లాడనివ్వకుండా అడ్డుపడితే ఎలా? వాస్తవాలు వినమనండి. ఈ ప్రభుత్వం రైతుల పక్షాన, రైతుల సంక్షేమం కోసం పాటుబడుతోంది. సోదర సభ్యులు రంగారెడ్డి గారు ఇందాక మాట్లాడారు. ఈ రోజు **24** గంటలు విద్యుత్ ఇవ్వాలనే ఆలోచన ఉన్నా **9** గంటలని మ్యానిఫెస్టోలో ఉన్నా విద్యుత్‌ని ఒక రోజులో తయారుచేసే పరిస్థితి లేదు. కాబట్టి **7** గంటల నాణ్యమైన విద్యుత్‌ని ఈ ప్రభుత్వం ఇస్తుందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఇచ్చిన హామీలను మా నాయకులు భవిష్యత్తులో తప్పకుండా పూర్తి చేస్తారు. అనేక సందర్భాలలో కూడా వారు చెబుతున్నారు. ఈ రోజు మేలైన విద్యుత్‌ని ఇచ్చే ప్రభుత్వం ఏదంటే, అది ఈ ప్రభుత్వమని చెప్పడానికి ఎంతో గర్వపడుతున్నాము. నేను, వారి ప్రభుత్వ హయాంలో ఒక జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటే, రైతుల పంటలు ఎండిపోయి ఉంటే, రైతుల పక్షాన ధర్నా చేస్తే, కేసులు పెట్టిన చరిత్ర వారిది. ఇప్పుడు పంట పొలాలు ఎండిపోకుండా ప్రభుత్వం విద్యుత్‌ని ఇస్తోంది.

ప్రభుత్వం కొత్తగా విద్యుత్ స్టేషన్లని ఏర్పాటు చేసే ప్రయత్నం కూడా చేస్తోంది. ఏపి జెన్కో ద్వారా గ్యాస్ ఆధారిత కంపెనీల ద్వారా చేస్తోంది. ఇక్కడ ఉండే కొన్ని ప్రైవేట్ కంపెనీల విషయంలో విద్యుత్ సరఫరా కొంత వరకూ ఇబ్బందిగా ఉందంటే, దమ్ము లేదా, ధైర్యం లేదా అని సభ్యులు అంటున్నారు. దమ్మూ, ధైర్యం అన్నీ ఉన్నాయి. ఆగిన వాటిని తప్పకుండా పునరుద్ధరించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని చెప్పడానికి గర్వపడుతున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా ఛార్జీలు పెంచకుండా మేలైన విద్యుత్‌ని ఇవ్వగలుగుతోంది. విద్యుత్ అవసరం దాదాపు **12** శాతం పెరిగిందంటే, వర్షాలు బాగా పడడం, భూగర్భ జలాలు పైకి రావడం వల్ల, రైతులంతా రెండవ పంటగా వరి నాట్లు వేసుకోవడం, వాణిజ్య పంటలైన మొక్కజొన్న మొదలైనవి వేసుకోవడంవల్ల కూడా విద్యుత్ అవసరాలు పెరిగాయి.

రైతులను ఆదుకొనే విషయంలో ప్రభుత్వం ప్రప్రథమంగా ముందుకు పోతోంది. కొన్ని సందర్భాల్లో థర్మల్ పవర్ స్టేషన్‌లను ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ముందుకు పోతున్నదో ప్రజలు చూస్తున్నారు. విద్యుత్ అవసరాలకు అవసరమైన థర్మల్ స్టేషన్ల ఏర్పాట్లను అవసరాన్ని బట్టి చేస్తున్నారు. మా జిల్లాలో కాంతనపల్లి ప్రాజెక్ట్ గోదావరి మీద నిర్మాణం చేయాలి. దాని వల్ల విద్యుదుత్పత్తి పెరిగే అవకాశం ఉంది. మంత్రి గారు ఆ విషయంలో మాట్లాడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం దూరదృష్టితో రాబోయే రోజులకు విద్యుత్ ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకొని ఎన్నో కార్యక్రమాలను చేస్తుంది. ఈ ప్రభుత్వం రైతుల

ప్రభుత్వమని చెప్పడానికి సంతోషిస్తూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

మ.12.30

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): جناب ڈپٹی اسپیکر صاحب! سب سے پہلے تو میں کہوں گا کہ یہ ایک ایسا بنیادی اور اہم مسئلہ ہے۔ اس سلسلہ میں ریاستِ آندھراپردیش میں، خصوصاً حیدرآباد میں اور عموماً پرانے شہر میں اس کے بے شمار مسائل ہیں جس کی وجہ سے عوام نہایت ہی پریشانی سے دوچار ہوتی جارہی ہے۔ میں ابتدا میں منسٹر صاحب کو یاددلانا چاہتا ہوں کہ رمضان سے قبل انتظامات سے متعلق ایک میٹنگ ہوتی ہے، جس میں حکومت کی طرف سے تیقن دیا جاتا ہے کہ تمام محکمہ جات خصوصی انتظامات کریں گے۔ الکٹرسٹی کے عہدہ داروں کو بھی پابند کیا گیا، لیکن پورا رمضان ہم کو اندھیرے میں گزارنا پڑا۔ اتفاق سے رمضان کی عید کے دن تقریباً بارہ بجے منسٹر صاحب نے مجھے ٹیلیفون کرکے عید کی مبارک باد پیش کی، تو میں نے منسٹر صاحب سے کہا کہ آپ مبارک باد دے رہے ہیں، شکریہ، لیکن میں بھی یہ اطلاع دینا چاہتا ہوں کہ صبح نو بجے سے تقریباً دوپہر تک پرانے شہر میں لائٹ بند ہے۔ منسٹر صاحب بڑے پریشان ہوئے، حیرت کرنے لگے کہ ایسا کیسا؟ میں ابھی آفسروں سے بات کرتا ہوں۔ ڈپٹی اسپیکر صاحب! میرے بتانے کا مقصد یہ ہے کہ آج حیدرآباد میں اور خصوصاً پرانے شہر میں برقی کے تعلق سے عوام جو پریشان ہے، وہ ناقابلِ بیان ہے۔ زندگی کے ہر شعبہ کے لئے، انسان کی ضرورت کے لئے برقی کا ہونا بے حد ضروری ہے، لیکن power supply میں shortage ہے، اور اس کے بعد عہدہ داروں کی لاپرواہی بھی اس میں شامل ہے۔ صرف جنوری کے مہینہ کا اگر data دیکھا جائے جو میرے پاس موجود ہے، جو سردی کے دن ہیں، جس میں برقی کا زیادہ مسئلہ نہیں رہتا، تو جنوری کے مہینہ میں جو ٹرانسفارمر خراب ہوئے اور repair کے لئے گئے، تو تین تین دن تک repair ہوتے رہے، اور ان علاقوں میں لائٹ بند رہی۔ رنگاریڈی ساؤتھ میں 168 ٹرانسفارمر repairing کے لئے گئے، رنگاریڈی نارتھ میں 37 ٹرانسفارمر، حیدرآباد نارتھ میں 10، حیدرآباد ساؤتھ میں 13 ٹرانسفارمر، اور حیدرآباد سینٹر میں تین ٹرانسفارمر، تو یہ جنوری کا موقف تھا، کہ ٹرانسفارمرس کو repairing کے لئے بھیجا گیا اور وہ repair ہوکر آنے تک ان علاقوں میں اندھیرا چھایا رہا۔ ہمارا مطالبہ یہ ہے کہ شہر حیدرآباد میں برقی کی سربراہی کو بلا وقفہ یقینی بنایا جائے۔ ہم نے یہاں پر Adjournment Motion ڈالا، منسٹر صاحب نے میٹنگ لی اور وعدہ کیا، لیکن آج تک اس وعدہ پر کوئی عمل آوری نہیں ہوئی۔ پرانے شہر میں چھ چھ گھنٹے لائٹ بند ہوتی ہے، اور یہ سلسلہ آج بھی جاری ہے۔ جب کبھی کوئی complaint کرے تو شیورام پلی سب اسٹیشن کی خرابی بتاتے ہیں، اس لئے کہ پرانے شہر میں برقی سربراہی خصوصاً شیورام پلی سے آتی ہے، لیکن وہاں پر ہمیشہ خرابی بتاتے ہیں۔ ہم نے پرانے شہر میں نئے سب اسٹیشن کے قیام کے لئے proposals دئے تھے، لیکن آج دو سال ہونے کے بعد بھی ہمارے کسی proposal کو منظوری نہیں دی گئی۔ شمشیر گنج کے سب اسٹیشن کو منظور ہوئے دو سال ہوئے، راج شیکھر ریڈی صاحب اس کا inauguration کرنے والے تھے، لیکن آج تک نہ اس کا inauguration ہوا اور نہ وہاں پر کام شروع کیا گیا۔ اسی طرح سے بنڈلہ گوڑہ میں ٹرانسفارمر ریپیر سنٹر قائم کرنے کے لئے ہمارے اکبرالدین اویسی صاحب نے ہاؤز میں بھی کہا اور میٹنگ میں بھی بتایا، لیکن وعدہ کئے جانے کے باوجود اس پر عمل آوری نہیں کی گئی۔ آج پرانے شہر میں کوئی ٹرانسفارمر خراب ہوتا ہے، تو ایرہ گڈہ اور صنعت نگر سے متبادل ٹرانسفارمر آنے کے لئے چھ سات گھنٹے لگ جاتے ہیں، اور اس وقت تک پرانے شہر کے لوگ اندھیرے میں رہنے کے لئے

مجبور ہو جاتے ہیں۔ Bifurcation اور Underground Cableing, Sub Station کے لئے ہم proposals دیتے ہیں، تو ان کو منظور نہیں کیا جاتا ۔ آپ دو سال کا ریکارڈ اٹھا کر دیکھئے، پرانے شہر کے لئے ایک کام بھی منظور نہیں کیا گیا ۔ میرے پاس پورا ریکارڈ ہے۔ اس کے برخلاف نئے شہر کے لئے 87.00 کروڑ کے Sub Stations اور Underground Cableing کے کام منظور کئے گئے، لیکن پرانے شہر میں ایک پیسہ کا بھی کام منظور نہیں کرایا گیا۔ آج پرانے شہر کے ساتھ برقی عہدہ داروں کا تعصب کیوں ہے؟ کیوں ہمارے ساتھ ایسا سلوک کیا جاتا ہے؟ ہم مسلسل احتجاج کرتے ہیں، لیکن اس پر حکومت کی کوئی توجہ نہیں ہوتی۔ پرانے شہر کے لوگ تمام عیدیں اور تہوار اندھیروں میں گزارتے ہیں، لیکن حیدرآباد آندھرا پردیش کا کٹا ہوا حصہ معلوم ہوتا ہے۔ اصل جو حیدرآباد ہے، وہ پرانا شہر ہے، اور وہاں پر برقی کی سربراہی کا یہ حال ہے کہ چھ چھ گھنٹے تک لائٹ بند رہتی ہے۔ کل ہی مصطفیٰ نگر میں رات میں برقی کا ایک live وائر گرا، تو دو گھنٹے تک کسی عہدہ دار نے آکر نہیں دیکھا۔ بچے دیکھ کر اطلاع دیتے ہیں تو دو گھنٹے کے بعد انجینیر آکر دیکھتا ہے اور پھر کام کرتا ہے۔ محکمہ کی جانب سے یہ لاپرواہی ہوتی ہے، کئی بچے مر جاتے ہیں، H.T.Line گھروں پر سے جاتی ہے، Underground Cableing کے کام میں کئی لوگ مر گئے، cableing کے لئے proposals دئے گئے، لیکن اس کی منظوری نہیں دی جاتی۔ Maintenance کے کاموں کو تک روک دیا گیا۔ اب موسم گرما ہے، یہاں پر چھوٹے موٹے maintenance کے کام ہوتے ہیں، لیکن برقی کے اعلیٰ عہدہ داروں نے maintenance کے کاموں کو بھی روک دیا۔ برقی shut-downs کو دور کرنے کے لئے حیدرآباد میں جن سب اسٹیشنوں کی ضرورت ہے، ان کے proposals محکمہ برقی کے عہدہ داروں کے پاس رکھے ہوئے ہیں، لیکن ان میں سے ایک کو بھی منظوری نہیں دی گئی۔ اس کے برخلاف نئے شہر میں 37 سب اسٹیشنس کو منظور کیا گیا۔ ڈپٹی اسپیکر صاحب! میں آپ کے ذریعہ بتانا چاہتا ہوں کہ اچانک برقی کی کٹوتی سے پانی کی سربراہی متاثر ہوتی ہے، لوگوں کو پانی وقت پر نہیں ملتا۔ یہ امتحانات کے دن ہیں، طلباء کو امتحانات کی تیاری میں دشواری ہوتی ہے، ان کی پڑھائی متاثر ہوتی ہے، لوگ گھروں میں بیمار رہتے ہیں، دواخانوں میں مریضوں کے آپریشن ہوتے ہیں، لیکن اچانک شٹ ڈاؤن کی وجہ سے لوگوں کو مشکلات کا سامنا کرنا پڑتا ہے۔ میں آپ کو بتانا چاہتا ہوں کہ ٹرانسفارمرس کی منظوری بھی جلد نہیں دی جاتی۔ اضافی ٹرانسفارمر کے لئے بھی ہم لیٹر دیتے ہیں تو اس کی بھی منظوری نہیں دی جاتی۔ اس طریقہ سے یہ ایک نہایت ہی سنگین مسئلہ بنتا جا رہا ہے۔ حیدرآباد میں بھی یہ عالم ہو چکا کہ بڑی بڑی سڑکوں پر لائٹ کا انتظام کیا جاتا ہے اور ہائی ماسٹ لگائے جاتے ہیں، بے جان پتلیوں پر جو شو کیسوں میں رکھے جاتے ہیں، وہاں روشنی ہوتی ہے، لیکن جہاں غریب انسان رہتے ہیں، ان کی بستیاں اور آبادیاں اندھیروں میں نظر آتی ہیں۔ غریبوں کی بستیوں اور سلم علاقوں میں اندھیرا ہوتا ہے، اور پرانے شہر کے تمام علاقوں میں اندھیرا نظر آتا ہے، یہ محکمہ برقی کے عہدہ داروں کی لاپرواہی ہے۔ میں آپ سے کہنا چاہتا ہوں کہ برقی کی پیداوار کے لئے ریاستی حکومت ٹھوس اقدامات کرے اور ایک جامع منصوبہ بنائے۔ برقی کی پیداوار میں آندھرا پردیش خود مکتفی ہونا چاہئے، دیگر ریاستوں کے لوگ آندھرا پردیش سے برقی کے لئے مدد طلب کریں، لیکن ہمارا یہ عالم ہے کہ ہم صحیح طریقہ سے اپنے شہریوں کو اپنی ریاست میں برقی کی

سر براہی کے ذریعہ خود مکتفی بنانا نہیں چاہتے۔ میں آخر میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرنا چاہتا ہوں کہ وہ شہر حیدرآباد کے اراکین اسمبلی کا فوری ایک اجلاس طلب کرے، ہماری دشواریوں کو تفصیل سے سنے اور ان کو دور کرے۔ میں بتانا چاہتا ہوں کہ دو سال سے حیدرآباد کے لوگ پریشان ہیں، حیدرآباد میں پرانے شہر کے لوگ اندھیرے میں ہیں، اور آج بھی روزانہ چار چار گھنٹے پرانے شہر میں لائٹ بند ہوتی ہے، لیکن اس سلسلہ میں قبل از وقت کوئی اعلان نہیں ہوتا۔ اگر آپ کو کوئی ضرورت ہو، کوئی کام ہونے والا ہو، تو آپ اخبار میں اعلان کیجئے کہ فلاں وقت سے فلاں وقت تک لائٹ بند رہے گی، یہ اعلان نہیں ہوتا، unofficial طور پر اچانک دو دو گھنٹے، چار چار گھنٹے لائٹ بند کردی جاتی ہے۔ لائٹ بند ہونے کی وجہ سے شادی خانوں میں چوریاں ہو رہی ہیں، کئی حادثات ہو رہے ہیں، کئی جرائم میں اضافہ ہو رہا ہے، یہ تمام تر ذمہ داری حکومت پر عائد ہوتی ہے کہ وہ محکمہ برقی کے لوگوں کو پابند کرے۔ ایک تو یہ کہ آندھرا پردیش میں برقی کی سر براہی کے لئے حکومت موثر اقدامات کرے اور ریاست کو برقی کی پیداوار کے ذریعہ خود مکتفی بنائے، اور دوسرے یہ کہ حیدرآباد اور پرانے شہر کے ساتھ عہدہ داروں کا جو غلط رویہ ہے، ان کے رویہ کو سدھارے یا ان کو ہٹا کر سیکولر ذہن رکھنے والے ایمان دار عہدہ داروں کو لائے تا کہ وہ حیدرآباد کے تمام علاقوں سے انصاف کریں، ہر جگہ روشنی پہنچائیں اور حیدرآباد کو جگمگا تا ہوا شہر بنادیں، یہی ہمارا مطالبہ ہے۔ میں پھر ایک مرتبہ آپ کے ذریعہ حکومت سے مطالبہ کروں گا کہ وہ حیدرآباد کے اراکین اسمبلی کا فوری اجلاس طلب کرے۔ ہمارے لئے یہ ایک سنگین مسئلہ ہے، اس کے لئے جتنا جلد ہو سکے، اجلاس طلب کرکے ہماری مشکلات سے واقفیت حاصل کرے اور ان کو دور کرنے کی کوشش کرے، اور حیدرآباد میں برقی کی سر براہی کو بلا وقفہ یقینی بنانے کے لئے حکومత موثر اقدامات کرے۔ شکریہ۔

మ.12.40

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రభాకర్ రావు గారు, Yes, very briefly.

శ్రీ టి. ప్రభాకర్ రావు: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని నేరుగా అడుగుతున్నాను. వారిచ్చిన క్లారిఫికేషన్‌లో చెప్పినట్టుగా, "ఆ యా డిస్కంలు ప్రకటించే గ్రూపుల ప్రకారం వ్యవసాయ రంగానికి ఏడు గంటల ఉచిత విద్యుత్ సరఫరా ఉండేలా కట్టుదిట్టం చేయడమవుతున్నది. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను రక్షించేలా చూడటానికి అన్ని చర్యలను తీసుకోవడమవుతున్నది" అని స్పష్టత లేకుండా మంత్రి గారు చెప్పారు. గతంలో అంటే నాలుగు రోజుల క్రిందట కూడా సభలో ఇదే అంశంపై మంత్రి గారిని మీ ద్వారా అడగడం జరిగింది. ఆ రోజు ఆయన అంకెల గారడీ చేస్తున్నారు. కానీ, విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో చాలా ఇబ్బందికరమైన పరిస్థితిని ప్రజానీకం ఎదుర్కొంటున్నారని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాం. ఆ తరువాత స్వయంగా నేను వెళ్లి ఆయన గారిని కలవడం కూడా జరిగింది. కానీ, ఈ డిస్కంలు ప్రకటించేటటువంటి గ్రూపులు ఎన్ని? ఆ గ్రూపుల యొక్క వివరాలేమిటి? ఆ రోజు ఆయన చెప్పింది, రెండు గ్రూపుల క్రిందే మేము కరెంటును రైతులకు ఇస్తున్నామని చెప్పారు. ఆ మాటను చెబుతూ, మా దృష్టిలో లేనటువంటి మరొక విషయాన్ని వారు చెప్పారు. ఒక 55 ఫీడర్లలోనే ఇబ్బంది ఉన్నది, మిగిలినదంతా సవ్యంగా జరుగుతున్నదని, చెప్పడం జరిగింది. ఆ రోజున వారు చెప్పినటువంటి విషయాలన్నీ కూడా సత్య దూరమైనటువంటి విషయాలని ఈ సందర్భంగా నేను మీ ద్వారా మంత్రి గారికి మరొకసారి తెలియజేస్తున్నాను.

అంతే గాకుండా, ఈ రోజున మంత్రి గారి వద్ద సరైనటువంటి సమాచారం ఉందో, లేదో నాకైతే తెలియదు. 'ఏ' గ్రూప్ అంటే ఉదయం గం. 4.30 నిమిషాల నుండి పగలు గం. 11.30 నిమిషాల వరకు, 'బి'

గ్రూప్ అంటే పగలు గం. 11.30 ని.ల నుండి సాయంకాలం గం. 6.30 ని. వరకు, అలాగే ' సి' గ్రూప్ అంటే, మరీ దారుణమైనటువంటి గ్రూప్, రాత్రి పూట గం. 11.30 ని.లకు కరెంటు ఇచ్చి తెల్లవారుఝామున గం. 4.30 ని.ల వరకు విద్యుత్తును సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో త్రాగు నీరు లేదు. ఓ.హెచ్.ఎస్.ఆర్‌లోకి నీళ్లు ఎక్కాలంటే, ఏ టైమ్‌లో కరెంటు వదులుతారో తెలియదు. దాని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు ఏ టైమ్‌లో నీళ్లు నింపుకోవాలో అర్థం కానటువంటి పరిస్థితి గ్రామాల్లో కనబడుతోంది. అంటే పట్టణాలతో సమానంగా పల్లెలను ప్రభుత్వం చూడదా? పల్లెలకు ఒక న్యాయం, పట్టణాలకు ఒక న్యాయమా అధ్యక్షా? ఈ ' సి ' గ్రూప్‌లో ఉన్నటువంటి ప్రజానీకం ఏమై పోవాలి? రెండు గ్రూపులు నడుస్తున్నాయని మంత్రి గారు చెప్పారు. ఇదే విషయం కాదు, ఇంకా చాలా విషయాలను మీ దృష్టికి తీసుకురావల్సినవి ఉన్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సరే అండి. You can't ask more than that. మంత్రి గారు క్లారిఫికేషన్ ఇచ్చాక మళ్లీ మీరు అడగండి.

శ్రీ టి. ప్రభాకర్ రావు (నందిగామ): ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ పైనే మాట్లాడుతున్నాను. నేనేమి వేరే విషయాలను గురించి మాట్లాడలేదు. ఒక్కో సభ్యునికి అంతంత సమయాన్ని మీరు ఇచ్చారు? స్థానికంగా ఉన్న విషయాలను గురించి మేము చెబుతుంటే, మీరు సమయం ఇవ్వకుంటే ఎట్లా సార్? ఆ విషయాన్ని మేము చెప్పకుంటే మరెవరు చెబుతారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కావాలంటే తెలుసుకోండి. మంత్రి గారు స్టేట్‌మెంట్ సభలో చేసినప్పుడు ఒకే ఒకరికి క్లారిఫికేషన్‌లో మాట్లాడడానికి దొరుకుతుంది. నేను మీకు స్పెషల్‌గా కన్సిడర్ చేశాను. You can't still go on saying that.

శ్రీ టి. ప్రభాకర్ రావు: మేము ఎప్పుడు మాట్లాడాలి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు పదే, పదే అడిగారు కాబట్టి మిమ్మల్ని కన్సిడర్ చేసి ఇంకోసారి మీకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. త్వరగా కంప్లీట్ చేయండి.

శ్రీ టి. ప్రభాకర్ రావు: అవకాశం కల్పించకపోతే మేము ప్రజా సమస్యలపై ఎక్కడ మాట్లాడాలి? మీరే చెప్పండి. మా బాధను కొంచెం అర్థం చేసుకోండి సార్.

అధ్యక్షా, నేను గ్రామం నుంచి వచ్చాను. ప్రభుత్వం గ్రామాల్లో 18 గంటల కరెంటు కూడా సరఫరా చేయడం లేదు. దీని వలన ప్రజానీకం చాలా తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు. సింగల్ ఫేజ్ కరెంటు కూడా సక్రమంగా సరఫరా కాక గృహ అవసరాలకు ఇబ్బంది కల్గుతోంది. గ్రామాలకు ఒక న్యాయం, పట్టణాలకు ఇంకో న్యాయం క్రింద నడుస్తోంది. తమరి నియోజక వర్గంలో కూడా రూరల్ ప్రాంతం ఉంది. ఈ సమస్య గురించి తమరికీ కూడా తెలియనటువంటి విషయం కాదు. మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తే, కొంత మేరకైనా పరిష్కారం లభిస్తుందేమోననే ఉద్దేశంతో మాట్లాడుతున్నాను. కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమల విషయంలో కరెంటు సరఫరా విషయం కూడా కొంత వరకు ప్రభుత్వం ఆలోచించాలి. గౌరవ పెద్దలందరూ కూడా చాలా విషయాలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. దాని మీద నేను ఎక్కువగా

మాట్లాడదలచుకోలేదు. మంత్రి గారిని నేను మీ ద్వారా కోరేదేమిటంటే, ఈ గ్రూప్‌ల విషయంలో మీరు స్పష్టమైనటువంటి ఒక హామీని సభకు ఇవ్వండి. దీని ద్వారా కొంత వరకు సమస్య పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే గ్రామాల్లో ఉన్నటువంటి రైతాంగం చాలా తీవ్రమైనటువంటి గందరగోళంలో ఉన్నారు. మొన్న సార్వా పంట పోయింది. ఈ రోజు మొక్కజొన్నను వేస్తే, తడిసి ఒక్కో మొక్క 8 అడుగుల ఎత్తు పెరిగింది. ఆ పొలంలో రాత్రి పూట కరెంటు సరఫరా చేస్తుంటే, ఏ రైతు గానీ, రైతు కూలీ గానీ ఆ 8 అడుగుల ఎత్తు ఉండే ఆ మొక్క జొన్న పొలంలో నీరు కట్టేందుకు ముందుకు వస్తాడా? అది సాధ్యపడే విషయమేనా? ఆ విధంగా గ్రూప్‌లుగా విడదీసి ప్రభుత్వం రాత్రిపూట ఇచ్చే కరెంటు సరఫరా రైతాంగానికి ఉపయోగపడేదేనా? మీ ద్వారా గౌరవ మంత్రి గారిని మా యొక్క బాధను, అంటే మా తరపున ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేద రైతాంగం యొక్క సమస్యను అర్థం చేసుకుని, విద్యుత్తు సరఫరాలో రెండు షిఫ్ట్‌ల విధానాన్నే కొనసాగించేలా చర్యలు తీసుకుంటారని మేము ఆశిస్తున్నాం. కాబట్టి తప్పకుండా మంత్రి గారు సభకు స్పష్టమైనటువంటి సమాధానం ఇవ్వాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు,

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, మంత్రి గారి సమాధానంపైననే నేను మాట్లాడదలచాను. ఎందుకంటే దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారో నాకు తెలియదు. మంత్రి గారు అసెంబ్లీలో సమాధానాలు చెప్పడానికే పరిమితం. కాబట్టి వారు ఏదైనా చెప్పొచ్చు గానీ, బయట మాత్రం వారికి బాధ్యత లేదు. సరే ముఖ్యమంత్రి గారు కొత్తగా వచ్చారు. నేను కూడా కొత్తగా వచ్చాను, నాకు కూడా బాధ్యత లేదని వారు చెప్పే అవకాశం వస్తుంది.

MR. DEPUTY SPEAKER: Statement is laid on behalf of Chief Minister in the House. Every one is accountable. Minister has been delegated.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: నో, అది కాదండి. నాలుగు నెలల ముఖ్యమంత్రిని బాధ్యుడిగా చేయలేం కదండి. ఏడు సంవత్సరాల పర్‌ఫార్మెన్స్‌ను నాలుగు నెలల నుంచి ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని పూర్తిగా బాధ్యులను చేయలేం అధ్యక్షా. కానీ, కాంగ్రెస్ పార్టీని పూర్తిగా బాధ్యత చేస్తున్నాం. ఏడు సంవత్సరాలు అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు ఒక మాట అన్నారు.

(తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు, మీరేమి చేశారంటూ ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి మైక్ లేకుండా మాటలు వినిపించాయి).

అదే, అక్కడికే వస్తాను. అవన్నీ కూడా మాట్లాడుకుందాం. డిబేట్ చేద్దాం. ఏమీ బాధ లేదు. ప్రజల్లోకి సమస్యను తీసుకెళ్దాం. ఆ రోజున ప్రజలకు మేము ఏం చేశాం, ఈ రోజున వారికి మీరేమి చేస్తున్నారనే విషయంపై డిబేట్ పెడదాం. వాస్తవాలన్నింటిపై డిబేట్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

అధ్యక్షా, డా.జయప్రకాష్ నారాయణ్ గారు చెప్పినట్టుగా "ఆర్థిక అభివృద్ధి జరగాలంటే, పేదరికం నిర్మూలన కావాలంటే అన్నిటికీ మూలం పవర్ కంజమ్షన్" అని. విద్యుచ్ఛక్తి కనుక సరిగా లేకపోతే, మనం అనుకున్న ప్రణాళికలు గానీ, మనం అనుకున్న పనుల్లో ఏమి అభివృద్ధిని సాధించలేం. ఈ రోజు మంత్రి గారు

మాట్లాడుతూ, 11.1% గ్రోత్ పోయిన సంవత్సరం నుంచి ఈ సంవత్సరానికి పెరిగిపోయిందని, దీన్నే మేం విజువలైజ్ చేయలేకపోయామనే మాటను వారు చెప్పారు. 2004వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు అంటే 2011వ సంవత్సరం వరకు ఏడు సంవత్సరాల్లో వారు చెప్పింది, మొత్తం పెరిగింది 63.8%, పెరుగుదల అధ్యక్షా. అయితే వీళ్ల బడ్జెట్ పెరిగింది నాలుగు రెట్లు. ఆనాడు 35,000 కోట్ల రూపాయలుండే బడ్జెట్ ఈ రోజున ఒక లక్షా 25 వేల కోట్లో, లక్షా 23 కోట్ల రూపాయలుగానో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. బడ్జెట్ నాలుగింతలు పెరిగింది. మీ ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. కానీ ఇక్కడ పెరిగింది 63 శాతం మాత్రమేనని వారే చెప్పారు.

అధ్యక్షా, వాళ్లు ఇంకా బేషజాలకు పోతున్నారు. రాష్ట్రంలో మేమెక్కడా పవర్ కట్ పెట్టలేదని, ఇంకా ఆలోచిస్తున్నాం, మేనేజ్ చేస్తామనే విధంగా మాట్లాడుతున్నారు. ఈ రోజు అప్రకటిత కరెంటు కోత రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉంది. లో వోల్టేజి సమస్య అన్ని ప్రాంతాల్లో ఉంది. ఈ రోజున సదరన్ పవర్ డిస్కం అయితే, మొన్ననే అనౌన్స్ చేశారు ఏమిటంటే, ఆరు నుంచి ఎనిమిది గంటల వరకు విద్యుత్తు కోత ఉంటుందని స్పష్టంగా అనౌన్స్ చేశారు. ఆ విషయాన్ని ఎందుకు ఇక్కడ మీరు చెప్పలేకపోతున్నారని నేను అడుగుతున్నాను. ఎందుకు మీకు ఈ భేషజం అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మీరేమో చాలా చక్కగా అందరు అనౌన్స్ చేశారు, ఒక వైపు ఇంప్లిమెంట్ చేస్తున్నారు, కానీ ఇక్కడ మాత్రం చెప్పలేకపోతున్నారు. నిన్న అన్ని టి.వి. ఛానళ్లలో అనౌన్స్‌మెంట్ వచ్చింది. ఆ విషయాన్ని కూడా చెప్పలేకపోతున్నారు.

ఇంకో వైపు ఈ రోజున చూసినట్లైతే గ్రామాల్లోనైతే పదిహేడు గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారు. అంటే ఏడు గంటలు కరెంటు ఇవ్వలేమని చెప్పేశారు. మునిసిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాల పరిధిలో రెండు గంటల కరెంటు కోత విధించారు. మరో వైపు తిరుపతి పట్టణంలో ఎప్పుడూ పవర్ కోత ఉండేది కాదు, అలాంటి తిరుపతిలో కూడా కరెంటు కోత పెట్టే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం అందరం గుర్తు పెట్టుకోవాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆలిండియా లెవెల్‌లో చాలా రివార్డ్స్ మీరు తీసుకున్నారు. ఈ రోజు ఎ.పి. జెన్‌కో బాగా పనిచేస్తోంది. డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు బాగా పనిచేస్తున్నాయి. అలాగే పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ వచ్చాయి. ఈ రిఫార్మ్స్ వల్ల మనం ఆలిండియా లెవెల్‌లో చాలా అవార్డ్స్ తీసుకునే పరిస్థితి ఏర్పడింది. కానీ మీరు అవార్డ్స్ తీసుకోవడానికి ఏ ప్రాధాన్యతనైతే ఇచ్చారో, తరువాత పర్‌ఫార్మెన్స్‌కు మాత్రం ఆ ప్రాధాన్యత ఇవ్వలేక పోయారు. ఆ రోజు, అంటే తొమ్మిది సంవత్సరాల కంటే ముందు, 1994వ సంవత్సరంలో ఇదే హౌస్‌లో మీరు చూస్తే, ప్రతి రోజు అసెంబ్లీలో పవర్ కోత, కరెంటు కోత, లో వోల్టేజి, పంట పైర్లు ఎండిపోవడంపై చర్చ తప్ప వేరే ఏ చర్చ ఉండేది కాదు. అలాంటిది 2004వ సంవత్సరంలో మీరు అధికారంలోకి వచ్చినప్పుడు పవర్ సర్‌ప్లస్‌తో మీకు అందజెప్పాం. మిగులుతో మీకు అప్పజెప్పాం. ఆనాడు రాష్ట్రంలో ఎక్కడా కరెంటు కోత అనే మాటనే లేకుండా చేసింది తెలుగు దేశం ప్రభుత్వం అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. 5,000 మెగా వాట్ల కరెంటును అదనంగా ఉత్పత్తి చేస్తే, మీరు ఏడు సంవత్సరాల్లో 1,725 మెగా వాట్ల విద్యుత్తును అదనంగా పెంచగల్గారు.

మ.12.50

అలాంటిది 2004 సంవత్సరానికి వచ్చేసరికి మేం పవర్ సర్‌ప్లస్‌తో మీకు అప్పజెప్పాం, మిగులుతో మీకు అప్పజెప్పాం, అప్పుడు ఎక్కడా కరెంట్ కోత లేకుండా చేసింది కేవలం తెలుగుదేశం ప్రభుత్వమే. అయిదు వేల

మెగావాట్ల కరెంటును అదనంగా ఉత్పత్తి చేస్తే మీరు ఏడు సంవత్సరాలలో 1785 మెగావాట్లు మీరు యాడ్ చేయగలిగారు. పవర్ సెక్టార్స్‌లో భారత దేశంలో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఎవరూ కాదనలేని నగ్న సత్యమిది. ఈ రోజు డిస్కమ్‌లు పెట్టడం గాని అదే విధంగా జనరేషన్ కంపెనీలు పెట్టడం గానీ ఇంకొక పక్క ట్రాన్స్‌మిషన్ కంపెనీలు పెట్టడం గానీ ఎక్కడికక్కడ అకౌంటబిలిటీని తీసుకొచ్చాం, ఎనర్జీ ఆడిట్ తీసుకొచ్చాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

ఇవి డిమాండ్స్ కావు. ఈ రోజు మీ ప్రభుత్వం యొక్క చేతగాని తనం వల్ల మళ్లీ కరెంటు కోత పెట్టే పరిస్థితికి మీరు తీసుకొచ్చారనే విషయాన్ని మీకు గుర్తు చేయడం కోసం మాత్రమే చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకప్పుడు పవర్ సెక్టార్‌లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటే ఇప్పుడది అంధకారమయ్యే పరిస్థితికొచ్చింది. ఏ ఇంట్లో కూర్చున్నా ఎప్పుడు పవర్ వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితి వచ్చింది. ఆ రోజు ఎనర్జీ ఆడిటింగ్ పెట్టి ఎక్కడ కూడా లెక్క లేకుండా ఉంటే ఇరవై పర్సెంట్‌కో, పందొమ్మిది పర్సెంట్‌కో లాసెస్‌ను తగ్గించింది తెలుగుదేశం ప్రభుత్వం. ఇప్పుడు రాష్ట్రంలో లో ఓల్టేజీ సమస్య వచ్చింది. డిస్ట్రిబ్యూషన్‌కు మీరు డబ్బులు ఖర్చు పెట్టరు. ఇంకొక పక్కన ఇండ్లలో బల్బులు కాలిపోతున్నాయి. పంప్‌సెట్లు కాలిపోతున్నాయి, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే మార్చడానికి ఎన్ని రోజులు అవుతుందనేది తెలియని పరిస్థితి. ఒకప్పుడైతే నాలుగు గంటల నుంచి పదహారు గంటలలో ట్రాన్స్‌ఫార్మర్ రిప్లేస్ చేస్తే ఇప్పుడు పదహారు రోజులు అవుతుందా, నెల అవుతుందా, రెండు నెలలు అవుతుందా అన్నది తెలియక వాళ్లే డబ్బులు కట్టే పరిస్థితికి వస్తున్నారు. ఇండ్లలో ఉండే ఎలక్ట్రానిక్ పరికరాలన్నీ కాలిపోతున్నాయి. దీనివల్ల కూడా ప్రజలు చాలా నష్టపోతున్నారు.

మా హయాంలో ట్రాన్స్‌ఫార్మర్లను అగ్రికల్చర్‌కు సెపరేట్‌గా, డొమెస్టిక్‌కు సెపరేట్‌గా పెట్టి ఇరవై నాలుగు గంటలు ఇండ్లకు కరెంటు సప్లై ఇవ్వాలనే ప్రతిపాదన మేం పెట్టాం. అదే విధంగా మేజర్ పంచాయతీలకు కూడా ఇరవై నాలుగు గంటలు కరెంట్ సప్లై ఇచ్చాం. ఆ విధంగా మండల కేంద్రాలకు కూడా ఇచ్చాం. కావాలంటే అవన్నీ రికార్డ్స్‌లో ఉన్నాయి మీరు చూసుకోవచ్చు. తొమ్మిది గంటల కరెంట్‌నిచ్చాం, ఆ తొమ్మిది గంటలు కూడా ఎలా సప్లై ఇచ్చామంటే ఎక్కడైనా గాని అర్ధ గంట కరెంటు గనుక పోతే దానికి కాంపెన్‌సేషన్ కింద అర్ధ గంటకు బదులుగా ఒక గంట కరెంటునిచ్చాం. మా హయాంలో ఎవరైనా టైం చూసుకోవాలంటే ఎప్పుడు కరెంటు వస్తుందో దానిని బట్టి టైం కూడా కరెక్ట్ చేసుకునే విధంగా క్వాలిటీ కరెంటే కాకుండా రిలయబుల్‌గా టైం ప్రకారం కరెంట్ ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం.

మీ హయాంలో మీరు చేసిన నిర్వాకం వల్ల ముఖ్యమంత్రి గార్కి అర్థం అవుతుందో లేదో నాకు తెలియదు, మంత్రి గార్కైతే బాధ్యత లేదు ఎందుకంటే ఆయన ఐ.టి మినిస్టర్. కరెంట్ విషయంలో మొత్తం ప్రణాళిక కోసం సంవత్సరం సంవత్సరం అంటే 1997-98 లో 956 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం, 1998-99 లో 878 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం, 2003-04 లో 2968 కోట్ల రూపాయలు ప్రణాళికకు ఖర్చు పెడితే 13,517 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, మీరు ఎనిమిది సంవత్సరాలలో ఖర్చు పెట్టింది 2, 338 కోట్ల

రూపాయలు మాత్రమే. ఈ రోజు మీరు పెట్టుబడులు పెట్టకపోతే కరెంట్ ఎక్కడినుంచి వస్తుంది, డిస్ట్రిబ్యూషన్ ఎలా సెట్ చేస్తారు? ఇవి నేను చెప్పే ఫిగర్స్ కాదు, ఇవి మీ దగ్గర ఉండే ఫిగర్సే.

2009-2010 సంవత్సరం బడ్జెట్‌లో మీరు కేటాయించింది రూ.6124 కోట్లు. కానీ మీరు రిలీజ్ చేసింది మాత్రం రూ. 3,22 2 కోట్లు. అంటే యాభై శాతం కూడా మీరు రిలీజ్ చేసే పరిస్థితిలో లేరు. రెండవది మీరు ఉచిత కరెంట్‌నిచ్చామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో తొమ్మిది గంటల కరెంట్‌నిచ్చాం, మీ హయాంలో కేవలం ఏడు గంటలు మాత్రమే ఇచ్చారు. మాకన్నా రెండు గంటలు తక్కువ ఇచ్చారు. మొన్ననే ముఖ్యమంత్రి గారు అయిదు వేల కోట్ల రూపాయలు మేం సబ్సిడీ కింద ఇచ్చామని అన్నారు. అంటే తొమ్మిది గంటలు వేసుకుంటే గంటకు అయిదు వందల రూపాయల చొప్పున వెయ్యి కోట్ల రూపాయలకు పైన ఈ రోజు కోత పెట్టారు. రెండు గంటలు సేవ్ చేసిన కరెంట్‌ను వీళ్లు ఇండస్ట్రీలకు అమ్ముకుంటే యూనిట్‌కు మూడు రూపాయల యాభై పైసలు వేసుకున్నా అది పదిహేను వందల కోట్ల రూపాయలు అవుతుంది. అంటే రైతులకు కరెంట్‌ను తగ్గించి ఆ కరెంట్‌ను ఇండస్ట్రీల కిచ్చుకొని మీరు పదిహేను వందల కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం తెచ్చుకునే పరిస్థితికి వచ్చారు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరమున్నది.

వీళ్లు ఏడు గంటల కరెంట్ అని చెప్పారు కానీ మొత్తం ఏడు గంటలు ఇవ్వాలంటే ఇరవై వేల మిలియన్ యూనిట్లు కావాలి. అయితే ఈ రోజు పదిహేను వేల మిలియన్ యూనిట్లు మాత్రం 2008-09 సంవత్సరానికి ఇచ్చారు. అంటే దీనిని బట్టి అర్థమవుతున్నదేమిటంటే ఇరవై అయిదు శాతం ఏడు గంటలు సప్లై ఇవ్వాలన్నా కూడా కోతలు పెట్టే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగా కూడా మీరు కరెంట్ ఇచ్చే పరిస్థితిలో లేరు. రాష్ట్రంలోని రైతుల బకాయిలన్నీ క్లియర్ చేస్తామని చెప్పారు. 2009 రెగ్యులేటరీ కమిషన్ ప్రకారం 17,181 కోట్ల రూపాయలు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు బకాయిలున్నారు. మీరు రిలీజ్ చేసింది 6040 కోట్ల రూపాయలని చెప్పి 3,566 కోట్ల రూపాయలు రిలీజ్ చేశారు. ఇప్పటికి కూడా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు మొత్తం 13,000 కోట్ల రూపాయలు బకాయిలున్నాయి. ఈ ప్రభుత్వం వారికి ఏం చెబుతున్నదంటే మీరు అప్పులు తెచ్చుకోండి, బాండ్ల ద్వారా తెచ్చుకోండి, మీ ప్రాపర్టీస్ తాకట్టు పెట్టుకోండి, మేం ఇవ్వలేం కాబట్టి మీరు అప్పులు తెచ్చుకోమనే విధంగా మాట్లాడుతున్నారు. మేం పెట్టిన రిఫామ్స్ స్ఫూర్తిని మీరు చూసినట్లైతే భారతదేశంలో మొట్టమొదటిసారిగా రెగ్యులేటరీ కమిషన్‌కు ఆంధ్రప్రదేశ్‌లో మనమే పెట్టుకున్నాం. రెగ్యులేటరీ కమిషన్ పెట్టడానికి ముఖ్యమైన ఉద్దేశ్యం గవర్నమెంటు ఏ సెక్టార్‌కు కావాలంటే ఆ సెక్టార్‌కు సబ్సిడీ ఇవ్వొచ్చు గానీ మీరు ఒప్పుకున్న సబ్సిడీని డబ్బుల రూపకంగా ఇవ్వాలి. డబ్బులు ఇస్తే ఆ సెక్టార్ బాగుపడుతుంది. ఈ రోజు వినియోగదారుడు ఎక్కడికక్కడ క్వాలిటీ కరెంట్ డిమాండ్ చేసే విధంగా రెగ్యులేటరీ కమిషన్‌ను మనం పెట్టుకున్నాం, ఈ రోజు వినియోగదారుడికి క్వాలిటీ కరెంట్ రావడం లేదు. ఇంట్లో పరికరాలు గాని, వ్యవసాయ పనిముట్లు గాని, పంప్‌సెట్లు గాని కాలిపోయే పరిస్థితికి వచ్చింది. దీనికి కారణం ఈ ఏడు సంవత్సరాలు మీరు చూపించినటువంటి అసమర్థ పరిపాలన, లేదంటే డబ్బులు ఇవ్వకపోవడం వంటి వాటివల్ల మళ్లీ మన రాష్ట్ర అభివృద్ధి వెనక్కి వెళ్లిపోయింది. అసలు ఈ డిపార్ట్‌మెంటును ఇంకా ముందుకు తీసువెళ్లాల్సింది పోయి పది సంవత్సరాలు వెనక్కిపోయే పరిస్థితికి వచ్చింది. ఇది చేతల ప్రభుత్వమో, కోతల ప్రభుత్వమో వారే నిర్ణయించుకోవాలి. ఈ ప్రభుత్వం రైతులందరికీ ఉచిత కరెంటునిస్తామని చెప్పారు. వ్యవసాయానికి పన్నెండు గంటలు ఇస్తామని ఒకప్పుడు అసెంబ్లీలో వీళ్లే చెప్పారు. మీకు చేత కాకపోతే మాకివ్వండి, మేం పన్నెండు గంటల కరెంట్‌నిస్తామని కోతలు కోసిన పెద్ద మనుషులు ఇప్పుడు ఏడు గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారు

అది కూడా రాత్రి సమయాలలో ఎక్కువ ఇచ్చి పగటి సమయాలలో తక్కువ ఇస్తే రైతులందరూ రాత్రంతా పంప్‌సెట్ల దగ్గర కాపురం పెట్టుకునే పరిస్థితికి వచ్చారు.

విద్యుత్ చార్జీలు 2000 సంవత్సరంలో మేం పెంచామని, మేం ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అది రోల్ బ్యాక్ చేస్తాం, 2000 సంవత్సరానికంటే ముందు ఏ రేట్లు ఉన్నాయో ఆ రేట్లు ఇస్తామన్నారు. దాన్ని గురించి ఎక్కడా మాట్లాడే పరిస్థితిలో లేరు. పేదలందరికీ ఉచిత బల్బులిస్తామన్నారు. అది కూడా ఇవ్వలేకపోయారు. ఆక్వా రైతులకు ఉచితంగా ఇస్తామన్నారు. ఎత్తిపోతల పథకాలకు మీరు పవర్ ఇవ్వాలి. మీకు ఒక అంచనా లేదు. ఒక పక్కన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులొస్తున్నాయి. దానికి ఎంత పవర్ కావాలనే దాన్ని గురించి అంచనా వేసే పరిస్థితిలో లేరు. అంటే ఈరోజు ప్రారంభమైన కరెంట్ కోత ఈ అంధకారం రాబోయే రోజులలో కూడా కొనసాగుతుందని చెప్పడానికే నేను ఇవన్నీ మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలోనే విద్యుత్ కనెక్షన్‌లన్నీ క్లియర్ చేస్తామన్నారు. ముప్పై రోజులలో కొత్త కనెక్షన్‌లన్నీ ఇస్తామన్నారు. పిపిఏలు సమీక్ష చేసి బాగా ధరలు తగ్గిస్తామని పిపిఏలు సమీక్షలు చేశారు గానీ ముడుపులు మాత్రం పెద్ద ఎత్తున తీసుకునే పరిస్థితికి వచ్చారు. మనకు 23 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులొస్తున్నాయి.

మ.1.00

(అంతరాయం)

(ట్రెజరీ బెంచీలలోని ఒక గౌ. సభ్యుని ఉద్దేశించి)నీకు సంబంధం లేదు. నీవు కూర్చో. ముడుపులు తీసుకొన్నారా? లేదా? అన్నది ఎస్టాబ్లిష్ చేస్తాం. నాకేం బాధ లేదు. అవన్నీ జరిగాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు, let us not divert the issue.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : 23 జిల్లాల్లో ఎతిపోతల పథకాలు ఉన్నాయి. 9407 మెగావాట్ల విద్యుత్ కావాలి. మాటలు చెప్పడం కాదు. ఈ రోజు మీరు చేసిన పనికి విద్యుత్ శాఖ పూర్తిగా దెబ్బతినే పరిస్థితికి వచ్చింది. భారత దేశంలో మొట్టమొదటి సారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకు వచ్చిన రాష్ట్రం మన ఆంధ్ర ప్రదేశ్. దీనిని కొనసాగించాల్సిన అవసరం ఉంది. 'డిస్కమ్స్' కి ఇవ్వాల్సిన రూ.13 కోట్లును మీరు రిలీజ్ చేయండి. అదే విధంగా జనరేషన్‌పైన, డిస్ట్రిబ్యూషన్ పైన శ్రద్ధ పెట్టండి. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. రిజర్వాయర్స్‌లో నీరు ఉంది. రిజర్వాయర్స్‌లో నీరు ఉన్నప్పుడే ఈ పరిస్థితి ఉంటే, కరంట్ కోత పెడితే, నీరు లేనప్పుడు విద్యుత్ పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒకసారి అర్థం చేసుకోవాలి. నాలుగు సంవత్సరాలు కరవు ఉన్నా, వర్షాలు పడకపోయినా, తొమ్మిది గంటలపాటు విద్యుత్ ఇస్తామని చెప్పి ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. మాటలు చెప్పడం కాదు. కోతలు కోయడం కాదు. నేను ఒకటే చెపుతున్నాను. ఇప్పటికైనా మీ అసమర్థతను వదిలి పెట్టి ఈ డిపార్ట్‌మెంట్‌ని ఛాలెంజ్ చేయడం కోసం, భవిష్యత్తు కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకొంటారో తీసుకోండి. ఈ డిపార్ట్‌మెంట్‌ని ఇదే మాదిరిగా దెబ్బతీసే పరిస్థితి వస్తే, రాష్ట్రాభివృద్ధి జరగదు. ఆ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర ఎస్.సి.): అధ్యక్షా, విద్యుత్‌పై చర్చ జరుగుతున్న సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకుడు కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఏవైనా చెపితే ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ, 'రెవ్యూ చేసే సందర్భంగా ముడుపులు తీసుకొన్నారని' చెప్పడం చాలా అభ్యంతరకరమైన మాటగా నేను భావిస్తున్నాను. మీరు పి.పి.ఏ. లు చేసే రోజుల్లో రేటు ఫిక్స్ చేసేప్పుడు మీరేమైనా ముడుపులు తీసుకొన్నారా? మీరేమైనా తీసుకొని ఉండి ఉంటే, మిగతా వారేమైనా ఆ విధంగా చేస్తున్నారన్న ఆలోచన మీకు ఉందని నేను భావించాల్సి వస్తోంది. నాకు తెలిసి మన ఆలోచనలు ఏ విధంగా ఉంటాయో, అవతల వారి ఆలోచనలు కూడా ఆ రకంగానే ఉంటాయనే భ్రమలో కూడా మనం ఉంటాం. అందుకోసమే వారు ఆ విధంగా చెప్పి ఉంటారు. వారు చెప్పే విషయాలు స్వీకరించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ప్రభుత్వ అసమర్థతవల్లే ఇవన్నీ ఏర్పడుతున్నాయని అన్నారు. దాని విషయంలో కూడా నేను చెప్పదలచుకొన్నాను. సమర్థత, అసమర్థత ఎవరికి ఉందనేది ఈ రాష్ట్ర ప్రజలు ఇప్పటికే నిర్ణయం చేసేశారు. మాకు సమర్థత ఉంది కాబట్టే, పనిచేయగలం అన్న నమ్మకం ఉంది. అందుకే, ఈ రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకు రాగలమనే నమ్మకం ఉంది. ఈ రాష్ట్రాన్ని గాడాంధకారంలోంచి బయటకు తీసుకురాగలమనే నమ్మకం ఉంది కాబట్టే, ప్రజానీకం మమ్మల్ని గెలిపించి ఇక్కడకు పంపించారు. గెలిపించిన తరువాత, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన అన్ని పనులను చేసింది.

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : (మైక్ లేకుండా) రెవ్యూ చేసిన పి.పి.ఏ.లను సభ ముందు పెట్టమనండి. చర్చిద్దాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అది అంతటితో వదిలేద్దాం. సభని సజావుగా జరుపుకొందాం.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారు, శ్రీ మల్లేశ్, వంగా గీత గారు, జూలకంటి రంగారెడ్డి గారు, జయప్రకాష్ నారాయణ్ గారు, జి.వి. రమణారెడ్డి గారు, పాషా ఖాద్రీ గారు, ప్రభాకర్ గారు, చంద్రబాబు నాయుడు గారు, భట్టి విక్రమార్క గారు పది మంది మాట్లాడారు.

ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కి అనుగుణంగా చేస్తున్న కార్యక్రమాలను వివరించడానికి ప్రయత్నం చేశాను. దీంట్లో వాదోపవాదాలు, లేదా ఇంకా ఎంతో బాగుచేయాలని ఆలోచనతో ముందుకు వస్తే బాగుండేది. కానీ, విమర్శలకు మాత్రమే తావిచ్చినట్లు రాజకీయాలు చొప్పించి చేయడం తప్ప నాకైతే పెద్దగా సూచనలు వచ్చినట్లు కనిపించలేదు.

(అంతరాయం)

ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ, నా స్టేట్‌మెంట్ ఇంతకు ముందు ప్రశ్నలకు సమాధానంగా ఇచ్చింది మాత్రం కాదని అన్నారు. ఆ తరువాత మూడు రోజులకే ఈ గ్రిడ్ ఫెయిల్యూరై, దాదాపు 1400 మెగా వాట్లు అవుటేజ్ కావడం వల్ల వచ్చిన దాన్ని సాకుగా చూపించి నేను చెప్పింది వాస్తవం కాదన్నారు. ఇది వాస్తవం కాదు. వారు చెప్పేది వాస్తవం. నేను ఆ రోజుగానీ, ఈనాడు గానీ, చెప్పేవన్నీ సాంకేతిక పరగంగా ఇప్పుడు లభిస్తున్న సమాచారం సేకరించిన దాన్ని బట్టి నేను తెలియజేస్తున్నాను. దానిపై అభ్యంతరాలు ఉంటే, అది కాదనుకొంటే , నేను ఆ రోజూ చెప్పాను, ఈ రోజు కూడా చెపుతున్నాను. మీకు ఎక్కడ ఏ ప్రదేశంలో ఎప్పుడు

ఎంత సమయం పోయిందో చెప్పమని అన్నాను. ఒకవేళ కనుక అదే నిజమైతే సవరించడానికి ప్రయత్నం చేస్తాను, లేకపోతే మెరుగు పరచడానికి ప్రయత్నం చేస్తానని చెప్పాను. కానీ అటువంటి ఉదాహరణలు మాత్రం రాలేదు.

(అంతరాయం)

దయచేసి మీరు వినాలి. మీ ఉద్దేశ్యంగానీ, మా ఉద్దేశ్యం గానీ, మీరు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి తప్పని సరిగా ప్రజల పక్షాన నిలబడ్డట్టుగా చేయాల్సిన బాధ్యతను మీరు తీసుకొంటున్నారు. మేము అంతకంటే పట్టుదలతో, విశ్వాసంతో ఆ కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెపుతున్నాము.

(అంతరాయం)

శ్రీ కె.ఇ. ప్రభాకర్ (ప్రత్తికొండ) (మైక్ లేకుండా) : పాషా ఖాద్రీ గారు రంజాన్ పండుగ రోజు కూడా కరెంట్ కట్ చేసినట్లు చెప్పారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను అందరూ చెప్పింది నోట్ చేసుకొన్నాను. వారడిగిన దానికి కూడా సమాధానం చెపుతాను. మీరు వారి తరఫున వత్తాసు పలకాల్సిన అవసరం లేదు. నేను వారికి ఏమి చేశానో, ఏమి చెప్పానో, ప్రభుత్వం ఏమి చేసిందో వారడిగిన ప్రశ్నలకు కూలంకషంగా సమాధానం చెపుతాను. వినే ఓపిక మీకు లేకపోతే నేనేమి చేస్తాను?

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Ignore the comments Minister Garu.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గోదావరి బేసిన్‌లో రిలయన్స్ గ్యాస్ ఉత్పత్తి 60 యూనిట్స్ నుండి 52 యూనిట్స్‌కి తగ్గి పోవడం వల్ల కేటాయింపులు తగ్గించారు. దాని కోసమే, సుమారు 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల్లో తక్కువగా ఉన్నందువల్ల దాన్ని పూరించడానికి, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ 'గెయిల్' 'రిలయన్స్' సంస్థలను కూర్చోపెట్టి ఒప్పించడానికి, వెంటనే గ్యాస్ సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని నేను ఇక్కడ మొదటే చెప్పాను. ప్రతి సంవత్సరం జరుగుతున్న విషయాలను చూసినట్లైతే, గత సంవత్సరం, గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ముందస్తుగా మార్చ్‌లో వెయ్యి మెగావాట్లు, ఏప్రిల్‌లో 800 మెగావాట్లు కొనడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, సదరన్ కారిడార్‌ని కూడా పూర్తి స్థాయిలో ముందస్తుగా బుక్ చేయడం కూడా జరిగిందని తెలియజేస్తున్నాను.. నిన్నటికి నిన్న 158.4 మిలియన్ యూనిట్ల డిమాండ్‌ని, రాష్ట్రంలో అప్రకటిత గానీ, ప్రకటిత గానీ, కోత లేకుండా సరఫరా చేసిన విషయాన్ని చెపుతున్నాను. ఇది పెరుగుతోంది. ఒకవేళ డిమాండ్ పెరిగితే కోత విధించాల్సిన అవసరం వస్తుందేమో అని ముందస్తుగా ఈ మాటలు చెపుతున్నాం కానీ, ఈ 158.4 మిలియన్ యూనిట్ల.....

MR.DEPUTY SPEAKER: 288 MU is what you have said earlier. Please correct yourself.

SRI PONNALA LAKSHMAIAH: Peak demand as of yesterday is 258.4 MU. This is the highest ever demand in the State of Andhra Pradesh and that was yesterday. Even then, we are able to meet it.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : 258 మిలియన్ యూనిట్స్ అని ముఖ్యమంత్రి గారు కరెక్ట్ చేస్తున్నారు.

SRI PONNALA LAKSHMAIAH: Yes 258.4 MU yesterday, and today it may also go up. ఇది కనుక పెరిగినట్లైతే, టోటల్ తప్పనిసరిగా ప్రకటించే అవకాశం ఉందనే మాట మనం తెలియజేయడానికి మాత్రమే ప్రకటనలో పొందుపరిచామే తప్ప ఏదో ముందస్తుగా చేయడం కాదు.

(అంతరాయం)

మ.1.10

అధ్యక్షా, వీరు ఈ రకంగానే మాట్లాడతారని, టి.వి.లలో వచ్చేది, వార్తలలో వచ్చేది, మనం చెప్పేది, మనం చేసేది, మనం రాయించేదీ.......... వాటికి నేనేం సమాధానం చెబుతాను? నేను కాదనేది లేదు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీ అందరూ కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, అసలు ప్రకటించారా లేదా? సదరన్ డిస్కం ఏదైతే వుందో అందులో కడప నుంచి, నెల్లూరు గాని, ప్రకాశం జిల్లా, గుంటూరు వరకూ వస్తుంది అధ్యక్షా. ఈ జిల్లాలన్నీ వస్తాయి. ఇక్కడ ప్రకటించారు. కోతలు పెట్టారు. అది కూడా వారు పెట్టిన దానిలో గ్రామాలలో రోజుకు 17 గంటలు వుంటుంది. మునిసిపల్ కార్పొరేషన్స్‌లో, పురపాలక సంఘాలలో రోజుకు రెండు గంటలు కోత పెడుతున్నాం. అదే విధంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి 6 గంటలు ఉదయం కరెంటు యిస్తామని మీరు చెప్పారు. ఓవరాల్‌గా మీరు చూస్తే ఆల్‌రెడీ పవర్ కట్స్ అఫిషియల్‌గా స్టార్ట్ చేశారు. అనఫిషియల్‌గా ప్రతిరోజూ వుంటున్నాయి. అది వేరే విషయం. లోడ్ రిలీఫ్ పేరుతో చాలా దిక్కుల్లో అనఫిషియల్ పవర్ కట్ జరుగుతున్నది. అవి చూస్తున్నాం. అవన్నీ మనం కూడా చూస్తున్నాం. ఈ రోజు మీరు కూడా చూస్తున్నారు. మనకు తెలియకుండా పవర్ పోతోంది. పవర్ వస్తోంది. ఒకొక్క సారి ఇష్ట ప్రకారం పెడుతున్నారు. నేను అడిగేది ఒకటే అధ్యక్షా. మీ డిపార్ట్‌మెంట్ సదరన్ డిస్కం అనౌన్స్ చేసిన తర్వాత కూడా ఈ హౌస్‌లో మేం పవర్ కట్ పెట్టలేదని మీరు ఏ విధంగా చెబుతారధ్యక్షా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మినిస్టరు గారూ చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : దయచేసి వినండి. నా దగ్గర ఈ 4 డిస్ట్రిబ్యూటరీ కంపెనీలు, సిపిడిసిఎల్, ఇపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ అండ్ ఎన్‌పిడిసిఎల్ వీటిలో ఫిబ్రవరి 2010 నుంచి జనవరి 2011 వరకూ ఏ

రకంగా సరఫరా చేశామన్నది నా దగ్గర డీటెయిల్సు వున్నాయి. మీరన్న దానిలో 8 వ తేదీ మార్చి నుంచి 12 తేదీ మార్చి వరకూ ఎప్పుడైతే ఈ 1400 మెగావాట్స్ పైచిలుకు మెగావాట్స్ విద్యుత్ అంతరాయం ఏర్పడిందో అప్పుడు డిస్ట్రిబ్యూషన్ డిస్కంలో సడన్‌గా పవర్ కట్ చేయవలసి వచ్చింది. వారు చెప్పింది కూడా వాస్తవమే. కాని నేనన్నది నిన్న 258.4 మిలియన్ యూనిట్స్ సరఫరా చేస్తున్నప్పటికీ కూడా ఈ అప్రకటితగాని, ప్రకటితగానీ వుండకుండా వుండే విధంగా చేసే పరిస్థితులు సృష్టిస్తున్నాం. ఇంకా డిమాండు పెరిగినట్లైతే అవసరం ఏర్పడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్: అసలు ప్రకటిత కోతలు వున్నాయా లేవా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నేను తెలుగులోనే మాట్లాడుతున్నాను. చాలా స్పష్టంగా మాట్లాడుతున్నా ను. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎక్కడా కూడా వ్యవసాయానికి యిబ్బంది లేకుండా చేయాలనే తపనతో పని చేస్తున్నది. దీనికి ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కంప్యూటర్స్ ద్వారా ప్రతి నిమిషం కూడా ఎక్కడ సరఫరా వుందీ లేనిదీ తెలుసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఉదాహరణకు నియోజకవర్గాల వారీగా, 7 గంటల పాటు ప్రతి చోటా పూర్తి స్థాయిలో కరెంటు యివ్వడానికిగాను చేసే ప్రయత్నంలో , నేను ఆ రోజు చెప్పాను, ఈ రోజు చెప్తున్నాను ఆ రోజు 9,200 పై చిలుకు ఫీడర్సులో 53 శాతం మేరకు ఒకే దఫాగా, దాదాపు 65 ఫీడర్సుకు మాత్రమే మూడు దఫాలుగా యివ్వడం జరిగింది. మీ ఇన్ఫర్మేషన్ కొరకు నిన్న 165 ఫీడర్సుకు మూడు దఫాలుగా యివ్వడం జరిగింది. మిగతా వాటన్నిటిలో 50 శాతం పైచిలుకు మేరకు ఒకే దఫా గాను, మిగిలిన చోట్ల దాదాపు 45 శాతం మేర రెండు దఫాలుగా యివ్వడం జరిగింది. దీనిలో ఒకవేళ వ్యవస్థ లోపంగా ఎక్కడైనా అవాంతరం ఏర్పడితే ,తక్కువ సరఫరా చేయబడితే ఆ రోజో మరొక రోజో దానిని కాంపెన్‌సేట్ చేయడానికి ఈ కంప్యూటర్ ప్రింటౌట్స్ కూడా వున్నాయి.

(అంతరాయం)

అయ్యా మీరు యిక్కడకు వచ్చి ఏమి మాట్లాడినా , ప్రజలకు ఉచిత కరెంటు యిస్తూ, ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడంలో మా విధి విధానాలు గాని, మా చిత్తశుద్ధిని గాని మీరు శంకిస్తే శంకించవచ్చుగాని రైతులు గాని, ప్రజలుగాని శంకించలేదు , శంకించరు కాబట్టే మేం యిక్కడున్నాం.

(అంతరాయం)

అధ్యక్షా, వారు ఏదో గొడవ చేసి, నిరశన తెలియజేసి రైతుల మద్దతు చూరగొనాలని, వినియోగ దారులకు బాసటగా నిలుస్తున్నామని చెప్పుకోవడానికి వారు ఈ విధంగా చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. నా సమాధానంలో లోటుపాట్లు లేవు. నా సమాధానం వినే ఓపిక వారికి లేనట్లుంది. ఇంత విద్యుత్ డిమాండు పెరిగినా దానికి అనుగుణంగా చేస్తున్న ప్రయత్నాల మూలంగానే కొంత ఉపశమనం కలుగుతున్న మాట వాస్తవం. మన రాష్ట్రంలోనే విద్యుత్‌లో అత్యంత తక్కువ లోటు వుందనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఇది కేవలం మాటలతో, అంకెలతో చెప్పేది కాదు అధ్యక్షా. చేతల చేయడం మూలంగానే మిగతా రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలో లోటు తక్కువుందని, అందువల్లనే ఈ సంవత్సరం ఎక్కువ కోత లేకుండా వుందనే విషయాన్ని

తెలియజేస్తున్నాను. దానిని అర్థం చేసుకోవాల్సిందిగా వారిని కోరుతున్నాను. వారు దానిని అర్థం చేసుకోకపోతే, జీర్ణించుకోలేకపోతే, రాజకీయ కోణంలో చూస్తే యిక నేనేం చేసేది లేదు అధ్యక్షా.

అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో ......... దాదాపుగా సభ్యులందరూ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి సభ్యులు అడిగారు. వారికి పూర్తి వివరాలు యిస్తాను. ఈ సంవత్సరం 10 మాసాలలో దాదాపుగా 50,997 ట్రాన్స్‌ఫార్మర్స్ యివ్వడం జరిగింది. రోలింగ్ స్టాక్ కూడా చాలా పెద్ద ఎత్తున పెట్టడం జరిగింది. Failure percentage of the transformers has come down drastically down to little over 6% compared to 12-13%. ఈ రకంగా వ్యవసాయదారులను, వినియోగదారులను ఆదుకోవడానికి మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి మేం చేసే ప్రయత్నాన్ని గుర్తించాలని కూడా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ఎవరు ఎక్కడ వున్నప్పుడు ఏం చేశారో , ఏం సాధించారో బేరీజు వేస్తే అన్నీ తెలుస్తాయి. అందువల్లనే నిన్న ఈ రోజు, గత వారంలో కూడా అక్కడ కేంద్ర మంత్రి స్వయానా గెయిల్‌ను, రిలయన్సును పిలిచి కూర్చుండబెట్టి మాట్లాడి సమస్య పరిష్కారం చేయడానికి కృషి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా సభ్యులు జి. మల్లేష్ గారు యిక్కడేదో పూర్తిగా దెబ్బతిన్నట్లుగా హౌస్ కమిటీ వేస్తే బాగుపుతుందని అంటున్నారు. హౌస్ కమిటీ వేయాల్సిన పని లేదు. అవసరం లేదు. గత 7 సంవత్సరాలుగా 7 గంటల ఉచిత కరెంటును ఈ ప్రభుత్వం యిస్తున్నది. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడానికి కరెంటును యివ్వడానికి సుమారుగా 14 వేల కోట్ల రూపాయలతో ఈ వ్యవస్థను మెరుగుపరచడానికి ఈ సంవత్సరం ప్రణాళికను వేసిన విషయాన్ని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఎక్కడైనా ఒక గంట ఆలస్యంగా అక్కడక్కడ మెట్ట ప్రాంతాలకలో కరెంటు వస్తున్నదని అంటున్నారు. అలాగే గ్యాస్ గురించి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలని, సప్లై మొదట మన రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ప్లాంటుకు యిచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా వారు చెప్పారు. దీనికి 2003 విద్యుత్ చట్టం గాని, లేక యిప్పటి వరకు చేసిన కార్యక్రమాలుగాని అందుకు నిదర్శనంగా వుంటాయి. 2003 విద్యుత్ చట్టం వివరాలన్నీ మనం చర్చించుకోవచ్చు.

శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు 9 గంటలు కరెంటు యిస్తామని చెప్పి దానిని 7 గంటలు కూడా యివ్వడం లేదని, దానికి సమాధానం చెప్పవలసిందిగా కోరారు. దానికి నేను సమాధానం చెప్పడం జరిగింది. రోలింగ్ సెట్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్సు గురించి వారడిగారు. పెద్ద ఎత్తున ఈ రోలింగ్ సెట్ ట్రాన్స్‌ఫార్మర్సును మేం వుంచడం జరిగిందనే విషయాన్ని వారికి తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

రాష్ట్రంలో దాదాపు 32 వేల డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఉంచడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను. దాదాపు 4 శాతం పైచిలుకు ట్రాన్స్‌ఫార్మర్స్ మనం పెట్టుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

సభ్యులు జయప్రకాష్ నారాయణ గారు విద్యుత్ అవసరం గురించి , అభివృద్ధి గురించి చాలా సుదీర్ఘంగా మాట్లాడారు. దాదాపు వారు 9 సలహాలు సూచనలుచేశారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలు అడిగారు. నీటి పారుదల , విద్యుత్ రంగాల ద్వారానే అభివృద్ధి ముడి పడి వుందనే విషయాన్ని వారు తెలిపారు. ఈ విషయాన్ని గురించి యిప్పుడు కాదు కాంగ్రెసు ప్రభుత్వం స్వాతంత్ర్యానంతరం ఈ రాష్ట్రంలో తీసుకున్న చర్యలు,పెట్టుబడులు , బడ్జెట్ కేటాయింపులు సాక్ష్యంగా మిగిలిపోతున్నాయి. సూచన మంచిదే యిది కొత్తది కాదు. పెరుగుతున్న అవసరాలకు, పెరుగుతున్న జనాభాకు, మెరుగైన జీవన ప్రమాణాలకు విద్యుత్ అవసరం ఎంతగా వుంటుందో గుర్తించడం వల్లనే వచ్చే ప్రణాళికలో దీనికి 18 వేల మెగావాట్స్ అంటే, ఇప్పుడు వున్న 12 వేల మెగావాట్స్, 13 వేల మెగావాట్స్‌కు అదనంగా 18 వేల మెగావాట్స్ ఉత్పాదనకు పథకం రచించే దిశలో వున్నదన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

అలాగే పర్చేజ్ కాస్ట్ గురించి అడిగారు. ఎ.పి. జెన్‌కో రూ. 2.23 పైసలు, ఐపి టి.సి రూ. 2.80 పైసలు, పవర్ ప్రొక్యూర్ మెంట్ ఫర్ మార్చ్ అండ్ ఏప్రిల్ పర్ మర్చంట్ పవర్‌ల నుండి రూ. 5.10 పైసలుగా తీసుకునే విషయాన్ని కూడా యిక్కడ తెలియజేస్తున్నాను. ఇంకా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టరీ గురించి అడిగారు. ఆ విషయాల వివరాలు నేను సమావేశాలు అయ్యేలోపు లేకపోతే వీలైతే ఒక గంట సమయంలో వారి ఇమెయిల్‌కు గాని లేకపోతే వారు యిక్కడ వున్నట్లైతే ఒక గంట సమయంలో గాని స్వయంగా మొన్న ప్రశ్నల సందర్భంలో వారికి యిచ్చినట్లుగా యిస్తాను.

మ.1.20

అదే విధంగా సదరన్ గ్రిడ్‌కు సంబంధించి నెలవారీ వివరాలు అడిగారు. ఈ వివరాలన్నీ కూడా వున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు firm allocation 1654, కర్ణాటక కు -1329, కేరళ-860, తమిళనాడు-2222, ఈ వివరాలన్నీ ఇందులో వున్నాయి. దీంట్లో unallocated portion ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 228.9, కర్ణాటక-266, కేరళ-271, తమిళనాడు-181, పాండిచ్చేరి-163, హెచ్‌విడిసి గాజువాక-2.3, హెచ్‌విడిసి తాల్చేర్-2, హెచ్‌విడిసి కోలార్-2, మొత్తం unallocated portion 1118 MW. Total allocation చూస్తే - మన రాష్ట్రానికి 1882.82, ఇది సెంట్రల్ ఎలోకేషన్‌లో 24.1శాతం, కర్ణాటక-1595/20.43శాతం, కేరళ-1132/14.5శాతం మాత్రమే, తమిళనాడు-2403/30.78శాతం, పాండిచ్చేరి-4.98శాతం, ఒరిస్సా-2.56శాతం, గోవా-1.28శాతం, మిగతా వాటికి 1.28 శాతం, 0.03 శాతం, 0.03శాతం, 0.03శాతం , 7810 MW Total allocation వున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మర్చంట్ ప్లాంట్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని రాష్ట్రానికే ముందుగా విద్యుత్ సరఫరా చేయాలని కోరడం జరిగింది. ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 2003లో వచ్చిన విద్యుత్ చట్టం కొంత అడ్డంకిగా మారుతోంది. అయినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలు చేస్తున్నది. హిందూజా విషయంలో ఇంతకు ముందు క్వశ్చన్ రూపంలో వచ్చినపుడు కూడా నేను క్లారిఫై చేశాను. 25 శాతం వాళ్లు ఇస్తామన్న దానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఒప్పుకోవడం లేదు. ఈ విషయంలో ఇంకా పూర్తి స్థాయి ఒప్పందాలు కుదుర్చుకోలేదు కాబట్టి, అది నెగోషియేషన్‌లో వుంది కాబట్టి దాని గురించి అంత పెద్దగా చెప్పనవసరం లేదని నేను భావిస్తున్నాను.

భవిష్యత్తుకు పునాదులు వేయడానికి, రాష్ట్రంలో 24గంటలు కరెంటు ఇవ్వడానికి, గుజరాతులో వున్న పరిస్థితులను ప్రస్తావించారు . దానికి రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు క్రింద వ్యవసాయ సరఫరాకు సెపరేట్ ఫీడర్లను వేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యలు పూర్తయితే తప్పనిసరిగా వినియోగదారులకు మేలైన సరఫరాతో 24 గంటలు కరెంటు ఇచ్చే విషయం ప్రభుత్వం పరిశీలనలో వుందని తెలియజేస్తున్నాను.

హైడల్ జనరేషన్‌కు సంబంధించి శ్రీశైలం ప్రాజెక్టులో నీళ్లు వృథాగా పోతున్నట్లుగా వారు అనుకుంటున్నారు. కానీ అందులో వాస్తవం లేదు. నాగార్జున సాగర్ నీటి సామర్థ్యం 405 టియంసిలు వుంది. అవసరమైన మేరకు కరెంటు ఉత్పత్తి చేస్తూ, క్రింద నీటిని ఆదా చేసుకోవడానికి నాగార్జునసాగర్ నుంచి మాత్రమే అవసరమైన మేరకే నీటిని విడుదల చేస్తూ విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా చేస్తున్నాము గానీ వృథాగా సముద్రంలోకి నీరు వెళ్లడం లేదు. గతంలోని ప్రభుత్వాలు ఆ విధంగా చేశాయోమో గానీ నేను దాని జోలికి వెళ్లదలుచుకోలేదు. ఇప్పుడు మాత్రం అటువంటి చర్యలు చేపట్టడం లేదు.

రమణారెడ్డిగారు మాట్లాడారు. ఖాద్రీ పాషా గారు ఓల్డ్ సిటీ గురించి మాట్లాడుతున్నపుడు ఏదో దయతో మరి కొంత మంది ఆయనకు మద్దతు పలుకుతూ – రంజాన్ రోజున కరెంటు పోయిందన్నారు. ఎలక్ట్రిసిటీకి సంబంధించి గతంలో వాళ్లు చెప్పిన సమస్యలపై ఒక సమావేశం ఏర్పాటు చేసి, కూలంకషంగా చర్చించి ఓల్డ్ సిటీలో తీసుకోవలసిన చర్యల గురించి ఒక కార్యక్రమాన్ని తీసుకున్నాం . దాంట్లో భాగంగానే వాళ్ల కార్యక్రమం చెప్పారు. రంజాన్ రోజు నేను వారిని అభినందిస్తున్న సమయంలో కరెంటు పోయిందని తెలియ డంతో, రంజాన్ అయిన వెంటనే సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నాం . ఓల్డ్ సిటీలో రూ.44 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి ఈ సంవత్సరం రూ.38కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2010-11లో మలక్‌పేటగంజ్, దుర్గానగర్, మోతీమహల్‌లో మూడు సబ్‌స్టేషన్స్ తీసుకోబడుతున్నాయి. Six numbers of sub-stations were taken up in the last five years. పేట్లబురుజు, యాకుత్‌పురా, పంజేషా, గుడిమల్కాపూర్, లంగర్‌హౌజ్, హకీంపేటగుంటలలో ఈ మూడు మాసాలలో అంటే వంద రోజుల పథకంలో భాగంగా తీసుకునే దాంట్లో టార్గెట్ పెట్టి 70 ట్రాన్స్‌ఫార్మర్స్‌ను అమర్చాం . చార్మినార్ దగ్గర రూ.19 కోట్లతో అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్ కంప్లీట్ చేయడం జరిగింది. రూ.252 కోట్లతో Restructured Accelerated Power Development Reforms Programme క్రింద ఓల్డ్ సిటీలో ఇవి తీసుకోవడం జరుగుతోంది. ఇవి 2013 నాటికి పూర్తి చేయడానికి, ఓల్డ్ సిటీలో మెరుగైన సరఫరా కోసం తీసుకునే దాంట్లో భాగంగా చర్యలు తీసుకుంటున్నాం .

ప్రభాకర్ గారు గ్రూపింగ్ గురించి చెప్పారు. అంకెల గారడీ చేయనవసరం లేదు. ఆ అంకెలు కంప్యూటర్‌లో వచ్చాయి కాబట్టి, కంప్యూటర్‌లో పొరపాటు జరిగినా సవరించుకునే అవకాశం ఉంది కాబట్టి స్పెసిఫిక్‌గా సమాచారం ఇవ్వమని కోరాను. ఆ రోజు ప్రకటిత కోతలు, అప్రకటిత కోతలు లేవని చెప్పిన తర్వాత నాకు రెండు ఫోన్ కాల్స్ వచ్చాయి. అవి నాకు కోతల గురించి రాలేదు. ఒక సబ్‌స్టేషన్ వున్న గ్రామంలో 24 గంటల కరెంటు ఇంకా ఇవ్వడం లేదు, మీరు ఇప్పించడని మారుమూల ప్రాంతం నుంచి రెండు ఫోన్లు చేశారు. ఇది నేను గొప్పలు చెప్పుకోవడానికి కాదు, మిమ్ములను కించపరచడం కోసం అంతకంటె కాదు. కానీ సమాచారం వున్న మేరకు రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థ పని తీరు మెరుగ్గా వుంది కాబట్టే అవార్డులు వస్తున్నాయనే విషయాన్ని చెప్పక తప్పదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రభాకర్ గారు రీగ్రూపింగ్

గురించి చెప్పారు. ప్రతి వారం కూడా వ్యవసాయ కనెక్షన్స్‌కు సంబంధించి ఏవైతే గ్రూపులున్నాయో వాటిని రొటేట్ చేస్తుంటారు, దీంట్లో ఇబ్బంది పడవలసిన పరిస్థితి వుండదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు సుదీర్ఘంగా మాట్లాడారు. సమాధానాలు వారికి తెలియనివి కావు. సరే, చట్ట సభలలో ప్రజల పక్షాన నిలబడడానికి, లోపాలు ఎత్తి చూపించడానికి ప్రయత్నం చేస్తే సంతోషిస్తాం గానీ రాజకీయంగా మాట్లాడితే నేనేమి చేయగలుగుతాను అధ్యక్షా! వారు చాలా బాగా చెప్పారు, రిఫార్మ్స్ తీసుకొచ్చి, కరెంట్ సర్‌ప్లస్ ఇచ్చి వెళ్లామని చెప్పారు. కరెంట్ సర్‌ప్లస్ ఇచ్చి వెళ్లామని చెప్పిన విషయాన్ని వారి విజ్ఞతకు, ప్రజల మనసుకు, ఇక్కడ వున్న ప్రజాప్రతినిధులకు విడిచిపెడుతున్నాను. నేను కామెంట్ చేయదలుచుకోలేదు. రిఫార్మ్స్ 1997లో ప్రవేశపెడితే, 1999 లో కాంగ్రెస్ పార్టీ ఉచిత కరెంట్ ఇస్తామంటే ఇవ్వకూడదని, సాధ్యం కాదని చెప్పిన పెద్ద మనిషి, 2004లో కూడా అదే మాట కాంగ్రెస్ పార్టీ చెబితే, కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవలసిన అవసరం వస్తుందని చెప్పిన పెద్ద మనిషి, సర్‌ప్లస్ ఇచ్చామని, కరెంటు బాగా ఇచ్చామని చెప్పుకుంటే దానికేమి సమాధానం చెప్పాలో నాకు అర్థం కావడం లేదు అధ్యక్షా!

(అంతరాయం)

ఒక విషయంలో మాత్రం వారితో ఏకీభవిస్తున్నాను. దేనికంటే – డిస్కంలకు ఇవ్వవలసిన డబ్బు ఏదైతే వుందో అది ఇంకా కొంత ఇవ్వవలసి వుంది. ఇది నిరంతరం అడ్జస్ట్ చేసుకునే పరిస్థితి, క్యాష్ ఫ్లోను బట్టి కొంత చేస్తారు. దాన్ని పెద్ద తప్పిదంగా చూపనవసరం లేదు. ఏ ప్రభుత్వంలో ఎక్కడైనా అడ్జస్ట్‌మెంట్స్ జరుగుతూనే వుంటాయి. దాన్ని గురించి అదేదో పెద్ద పాపం చేసినట్లుగా, లోపం వున్నట్లుగా చూపించి ప్రజలకు తప్పుడు సమాచారం చేరవేయడానికి చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.

లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారు. ఇవి భవిష్యత్తులో ఉపయోగంలోకి వస్తాయి కాబట్టే 18 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం పథకం చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతకు ముందు రాష్ట్రంలో, గత ఏడు సంవత్సరాల నుంచి 65 శాతం పెరిగినా కూడా, ఇంకా పెరుగుతున్న దిశలో కూడా దానికి అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ సంస్థ చేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఎట్టి పరిస్థితుల్లో రైతాంగానికి నష్టం కలగకుండా, పంటలు కాపాడడానికి ప్రయత్నం చేస్తాం . ఎన్ని వేల కోట్ల రూపాయలైనా గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం, ఈ సంవత్సరం గానీ రైతులను ఆదుకోవడానికి, పంటలు ఎండిపోకుండా ఉండడానికి, పంట నష్టం కాకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందనే విషయాన్ని మరొకసారి సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అక్కడక్కడ పంపిణీ వ్యవస్థలో వచ్చే లోపాల వల్ల పొరపాట్లు జరిగితే దాన్ని సరిదిద్దడమే గాకుండా ఆ టైము కంపెన్సేషన్‌కి ఫీడర్ల వారీగా గణాంకాలు చేరవేయడమే గాకుండా రైతాంగానికి నేను హామీ ఇస్తున్నాను, ఎక్కడైనా కరెంట్ తక్కువ సరఫరా జరిగితే మరుసటి రోజు మా అధికారులు దాన్ని compensate చేయడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప మరొకటి కాదు.

గౌరవ ప్రతిపక్ష సభ్యులలో కొంత మందికి బాగా తెలుసు, నేను చెప్పిన దాంట్లో నూటికి నూరు పాళ్లు నిజం వుందని వారికి తెలుసు గానీ చట్ట సభలలో, ప్రజల ముందు ప్రభుత్వాన్ని దోషిగా చూపెట్టడానికి ప్రయత్నం చేస్తారు, అది మాకు తెలుసు . ఖచ్చితంగా ప్రజల పక్షాన, రైతాంగం పక్షాన, వినియోగదారుల పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వం నిలబడి వుంది, వారి మేలు కోసం చేస్తున్నాం . ఈ రాష్ట్రంలో ఈ రకంగా ఉచిత విద్యుత్ 28.5లక్షల

పంపుసెట్లకు ఇస్తూ కూడా, it was said not to be practical, పెరుగుతున్న వినియోగానికి మరింత గట్టి పునాదులు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థ కృషి సలుపుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

ను. 1.30

వ్యవస్థ లోపాలను సరిదిద్దడానికి మేము ఎప్పుడూ అందుబాటులోనే ఉంటాము. ఖచ్చితమైన, స్పష్టమైన సమాచారంతో ప్రభుత్వానికి కాని, నాకు కాని ఎవరైనా వివరాలు ఇస్తే దానిని సవరించడానికి మేము ముందుంటామని తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఎమ్ఐఎమ్ పార్టీ వారికి కూడా అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః మంత్రిగారు చాలా ఎలాబరేట్‌గా ఆన్సర్ చేయడం జరిగింది. 8వ తేదిన ఉత్పత్తికి విఘాతం కలిగి 1420 మెగావాట్సు ఉత్పత్తి తగ్గింది. ఒకేసారి ఆరేడు జనరేషన్ స్టేషన్సులో ఇబ్బంది వచ్చింది. 12 వ తేది వరకు 1260 మెగావాట్సు వరకు దానిని రెక్టిఫై చేయడం జరిగింది. వ్యవసాయానికి ఈ నాలుగు రోజులు మాత్రం ఇబ్బందికరంగా ఉంది. అప్పుడు అగ్రికల్చర్‌కు రెండు, మూడు స్పెల్స్‌లో కొన్ని చోట్ల ఫీడర్సుకు ఇవ్వలేదనేది వాస్తవము. ఇంకా 60 మెగావాట్సుకు సంబంధించి ఓవర్ హాలింగ్ చేస్తున్నారు. కొన్ని రోజులలో రెస్టోర్ అవుతుంది. అందువల్ల డెఫిసిట్ వచ్చింది. రిలయెన్స్, గెయిల్ రెండు సంస్థలకు ఒప్పందాలలో డిస్ప్యూట్ వచ్చినందువల్ల మనకు రావలసిన ఉత్పత్తి 3600 మెగావాట్సు తగ్గి 2600 మెగావాట్సు అయింది. గ్యాస్ రాకపోవడం వల్ల ఇబ్బంది వచ్చింది. రేపటి నుండి వస్తుంది. మన రాష్ట్రానికి సంబంధించిన జైపాల్ రెడ్డి గారితో మాట్లాడాము. దీనికి సంబంధించి ఈ రోజు డ్రాఫ్ట్ అగ్రిమెంట్ తయారు అవుతుంది. రేపు అగ్రిమెంట్ అవుతుంది. అప్పటికి ఇది కూడా సార్టవుట్ అవుతుందని ఆశిస్తున్నాము. ఇబ్బంది అవుతుందని 1000 మెగావాట్సు ముందే కొన్నాము. సౌత్ ఇండియాకు 1500 మెగావాట్సు మాత్రమే ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఉంటే దానిలో 1000 మెగావాట్సు మనమే తీసుకున్నాము. అడ్వాన్సుగా తీసుకున్నాము కాబట్టి తక్కువ రేటుకు, ఇబ్బంది లేకుండా వచ్చింది. ఒక రోజు అయితే మనం కొన్న మెగావాట్సు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల మార్చి పీక్ సీజన్ కాబట్టి 1000 మెగావాట్సు, ఏప్రిల్‌కు సంబంధించి 800 మెగావాట్సు, ఏప్రిల్ 20 తరువాత రబీ క్రాప్ అవుతుంది కాబట్టి కొంత తగ్గుతుందని ముందే కొనుగోలు చేయడం జరిగింది. మే నెలలో ఇంకొంచెం తగ్గుతుంది. వానలు పడి నీళ్లు ఉన్నాయి కాబట్టి కన్‌జమ్షన్ పెరగడం జరిగింది. వీటిలో లాస్ట్ ఇయర్ థర్మల్ క్రింద 81.6 మిలియన్ యూనిట్సు ఉత్పత్తి చేస్తే, ఈ సంవత్సరం 105.2 మిలియన్స్ యూనిట్సు ఉత్పత్తి చేస్తున్నాము. అంటే 22 శాతం పెరిగింది.

మనకు 9214 ఫీడర్సు ఉంటే ఏడు గంటలకు సంబంధించి సింగిల్ స్పెల్‌లో 4445 ఫీడర్సుకు, డబుల్ స్పెల్‌లో 4972 ఫీడర్సుకు , మూడు స్పెల్సులో 197 ఫీడర్సుకు ఇచ్చారు. 13వ తేదిన రెక్టిఫై అయిన తరువాత ఏడు గంటలలో రాష్ట్రం అంతా ఇవ్వడం జరిగింది. 8వ తేదిన డిస్టర్బెన్స్ వచ్చింది. 9వ తేదిన 9214 ఫీడర్సు ఉంటే సింగిల్ స్పెల్‌లో 2780 ఫీడర్సుకు, డబుల్ స్పెల్‌లో 5345 ఫీడర్సుకు, రెండు కంటే ఎక్కువ వచ్చిన ఫీడర్సుకు ఏడు గంటలలో 1050 ఫీడర్సుకు ఇచ్చారు. 39 ఫీడర్సుకు ఏడు గంటలు కూడా ఇవ్వలేదు. ఒక రోజు 90 ఫీడర్సుకు ఏడు గంటలు ఇవ్వలేదని తెలియచేస్తున్నాను. ప్రజల అపోహలను తొలగించడానికి 1వ తేది నుండి ఈ వివరాలన్నీ వెబ్‌సైట్‌లో పెడతాము. ఎందుకంటే మనకు ఎన్ని గంటలు వస్తుంది, ఎక్కడ వస్తుంది మొదలైన విషయాలన్నీ ఏప్రిల్ 1వ తేది నుండి వెబ్‌సైట్‌లో పెట్టమని ఆదేశాలు ఇవ్వడం

జరుగుతుంది. ప్రతి ఒక్కరూ చూడడానికి, ఇలా బురద చల్లడానికి ఆస్కారం లేకుండా ఉంటుంది. ప్రభుత్వం స్పష్టంగా ఉంది. పొరపాటు జరిగితే రెక్టిఫై చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. మేము సరి చేసుకుంటాము. ప్రజల మేలు కోసం మేము అన్ని చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ నుండి చప్పట్లు)

అన్నీ బాగా చేసుంటే మీరు ప్రతిపక్షంలో ఎందుకు కూర్చున్నారు? 2004లో మేము అధికారంలోకి వచ్చాము. దానికి కరెంట్ ప్రధానమైన కారణము.

(ఈ దశలో ప్రతిపక్షం నుండి అంతరాయం)

ఎవరు ఎక్కడ కూర్చోవాలో సమయం చెబుతుంది. చంద్రబాబు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను 20 సంవత్సరాలు అధికారంలో ఉంటానని చెప్పే వాడు. లింగారెడ్డి గారు అప్పుడు లేరు. మనం ఎవరం, ఎక్కడ కూర్చోవాలో ఎంత టైమ్ కూర్చోవాలో నిర్ణయం చేసేది ప్రజలు. మనం ప్రజలకు జవాబుదారీ . పొరపాటు అయితే ఖచ్చితంగా పొరపాటు అయిందని ప్రజలకు చెప్పే ధైర్యం మాకుంది. ప్రజలకు మేలు చేయడానికి, ట్రాన్స్‌పరెంట్‌గా ఉండడానికి సిద్ధంగా ఉన్నాము. కాంగ్రెస్ పార్టీ అన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం అన్నా ప్రజలకు నమ్మకం ఉంది. అందువల్ల మేము పాలకపక్షంలో ఉన్నాము. మీరు ఆల్ ఫ్రీ అన్నా ప్రతిపక్షంలోనే ఉన్నారు. మనం ఎంత మోసం చేయడానికి ప్రయత్నం చేసినా ప్రజలు మాత్రం అంత అమాయకులు కాదు. ప్రజలు ఎవరిని ఎక్కడ కూర్చో పెట్టాలో అక్కడ కూర్చో పెడతారు. ఓల్డ్ సిటీ గురించి చెప్పారు. ఓల్డ్ సిటీ అభివృద్ధి జరగడం లేదని చెప్పారు. ఎపిడిఆర్‌పిలో రూ.800కోట్లు జిహెచ్ఎంసికి వస్తే రూ.250 కోట్లు మనం ఓల్డ్‌సిటీకి పెడుతున్నాము.

మ.1.40

ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయో మీకన్నీ డీటెయిల్స్ ఇస్తాము. మీకు తెలియకుండా పెడుతున్నారేమో నాకు తెలియదు. నేను 100 డేస్ ప్రోగ్రామ్ అప్పుడు మీటింగ్ పెట్టాను. గత మూడున్నర నెలలలో 70 ట్రాన్స్‌ఫార్మర్స్ ఓల్డ్ సిటీలో పెట్టాము. ఇప్పటికే ఎరక్షన్ జరిగింది. ఆ పర్టిక్యులర్స్ మీకు ఎక్కడ కావాలంటే అక్కడ ఇస్తాను. రూ.19.5కోట్ల రూపాయలు కేవలం కేబుల్స్ కోసమే ఖర్చుపెట్టారు. ఒక సబ్‌స్టేషన్‌కి స్థలం ఉంది, ఇంకా సబ్‌స్టేషన్స్‌కి స్థలం కావాలంటే ..... I think మీ నాయకుడు అసదుద్దీన్ ఒవైస్ గారు ఆ మీటింగ్‌కి అటెండ్ అయ్యారు. ఇంకొక సబ్‌స్టేషన్‌ని పెడతామని వారికి చెప్పడం జరిగింది. ఓల్డ్ సిటీని ఎట్టి పరిస్థితులలో ఈ ప్రభుత్వం నెగ్లెక్ట్ చేయదు. కచ్చితంగా అభివృద్ధి పనులు చేస్తాము. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కి బిల్లులు కట్టే విధంగా చూడమని కోరుతున్నాను. అదొక్కటే మా కోరిక. అది మీ చేతుల్లో కూడా లేదని నాకు తెలుసు కాని బిల్లులు కట్టేవిధంగా చూడాలని అందుకు సహకరించాలని కోరుతున్నాను. ఇప్పుడు చేస్తున్న దానికి అదనంగా ఓల్డ్ సిటీలో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉంది ఈ ప్రభుత్వం, కచ్చితంగా చేస్తాము. బిల్లులు కట్టించడం మీ చేతుల్లో లేదు, కాని వీలైనంతవరకూ ప్రజలను ఎంకరేజ్ చేసి బిల్లులు కట్టేటట్లు చూడాలని నేను కోరుతున్నాను. మనకు టెంపరరీగా ఈ ప్రాబ్లమ్ వచ్చింది. అది మన చేతుల్లో, మన పరిధిలోనిది కాదు. ఈ సమ్మర్‌కి సంబంధించి ఈ ప్రభుత్వం ప్లానింగ్ చేసింది. ఇటువంటి బ్రేక్ డౌన్స్ ఉంటే తప్ప పవర్ కట్స్ లేకుండా చూసేటట్లు చర్యలు తీసుకుంటాము. అప్పుడప్పుడు అన్ షెడ్యూల్డ్ పవర్ కట్స్ అంటే లోడ్ ఉన్నప్పుడు

ఆటోమేటిక్‌గా అది తగ్గించవలసిన అవసరం ఉంది. లోడ్ రిలీఫ్ అంటారనుకుంటా. మనం పవర్ కట్ అంటాము. యూసేజ్ ఒకటేసారి పెరిగినప్పుడు దానిని కంట్రోల్ చేయడానికి లోడ్ రిలీఫ్ కచ్చితంగా అవసరం ఉంది. రీస్ట్రక్చరింగ్ కూడా బాగా చేస్తున్నాము. అన్ని జిల్లాలలో ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకోమని చెప్పడం జరిగింది. రోలింగ్ స్టాక్ పెట్టుకోమన్నాము. ఎక్కడైనా కాలిపోతే ఇమ్మీడియేట్‌గా మార్చుకోవచ్చు. రైతుల సమస్యల పట్ల మన ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఈ సమ్మర్ అంతా బాగా జరుగుతుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు పొలిటికల్ విమర్శ చేశారు. అది మాట్లాడదాము. దాని కంటే ముందు, మొత్తం డిపార్ట్‌మెంట్‌ని కంప్లీట్‌గా కంట్రోల్ చేసింది ఆయనే అన్నట్లు మాట్లాడారు. పాపం, నాలుగు నెలలు కూడా కాలేదు. అప్పుడే ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌లో మొత్తం చేసినట్లు మాట్లాడుతున్నారు. ఒకప్పుడు రిఫార్మ్స్ తీసుకొచ్చి డిపార్ట్‌మెంట్‌ని పూర్తిగా ప్రక్షాళన చేసి, సిస్టమ్స్‌ని ఎస్టాబ్లిష్ చేసాము కాబట్టి ఆ డిపార్ట్‌మెంట్ ఈ విధంగా ఉంది. ఈ ఏడు సంవత్సరాలలో మీరు చేసిన పనికి రాబోయే రోజులలో ప్రజలు హెవీ ప్రైస్ పే చేసే పరిస్థితి వస్తుంది. పెట్టుబడులు పెట్టకుండా కొన్ని రోజులు జరుగుతాయి. ఎందుకంటే పాత స్ట్రెంగ్త్‌తో ఆ రోజు తీసుకున్న రిఫార్మ్స్ వల్ల, ఆ రోజు తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని రోజులు జరుగుతాయి. 13,517 కోట్ల రూపాయలు ఆ రోజు ఇన్వెస్ట్‌మెంట్ పెడితే, ఎనిమిది సంవత్సరాలలో 2300 కోట్ల రూపాయలు పెట్టారు. ఈ రోజు రెండు వేల మంది రైతులు, కరెంట్ తీగలు పడిపోయి, డిస్ట్రిబ్యూషన్ లేనందువల్ల చనిపోయే పరిస్థితి వచ్చింది. ఎక్కడ చూసినా భయంకరమైన పరిస్థితి ఉంది. మీరు పూర్తిగా నెగ్లెక్ట్ చేసారు. నేను ఎరియర్స్ గురించి ఒక మాట అడిగాను. దాని గురించి చెప్పలేదు. మీరు రెగ్యులేటరీ కమీషన్‌కి 2008-09 సంవత్సరంలో 15,181 కోట్లు సబ్మిట్ చేశారు. మీరు పే చేసింది 3586 కోట్ల రూపాయలు. ఇంకా 13 వేల కోట్ల రూపాయలు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు పే చేయాలి. మీరు బాండ్స్ తెచ్చుకోమంటున్నారు లేకపోతే అప్పులు తెచ్చుకోమంటున్నారు. ఈరోజు అప్పులు తీసుకొచ్చి చేస్తే ఫర్దర్‌గా కొలాప్స్ అవ్వడం మానదు. ఆ విషయం మాట్లాడడం లేదు.

MR. DEPUTY SPEKER: Hon'ble Minister has answered.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అప్పు ఎంత ఉందో చెప్పమనండి. రెగ్యులేటరీ కమీషన్ ప్రకారం మీరు ఎంత పే చేయాలో చెప్పండి. ప్రజలని అర్థం చేసుకోనివ్వండి. మీరు అది చెప్పలేరు. మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎనిమిది సంవత్సరాలలో ఎంత పవర్‌ని జనరేట్ చేశారు? ఈరోజు అడిషనల్‌గా కరెంట్ ఉత్పత్తి వచ్చిందంటే, ఆ రోజు తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన ప్రాజెక్ట్స్ వల్లే. కొత్తగా మీరు ప్రారంభించినవి లేవు. ఇది యదార్థం. ఇంకొక పక్క మీ సామర్థ్యం ఎంత గొప్పదంటే మీరు, మీ మినిస్టర్లు, మీ ఎం.ఎల్.ఏలు ఎంత గొప్పవారంటే .... సింహాద్రి, ఎన్.టి.పి.సి తెలుగుదేశం పార్టీ హయాంలో 100 శాతం మనకు తీసుకొచ్చాము. 1040 మెగావాట్ల విద్యుత్‌ని ఆంధ్రప్రదేశ్‌కి పూర్తిగా వచ్చే విధంగా, మొట్టమొదటిసారిగి భారతదేశంలో తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధ్యక్షా. ఫేజ్–IIలో మీ చేతకాని తనం వల్ల వెయ్యి మెగావాట్లు అదనంగా ప్రొడక్షన్‌కి పోతే నాలుగు రాష్ట్రాలకు మళ్లీ డిస్ట్రిబ్యూట్ చేసే పరిస్థితికి వచ్చారు. సెంట్రల్ నుండి ఎన్.టి.పి.సి నుండి మనకు వచ్చే కోటా, ఆల్ ప్రాజెక్ట్స్ పు ట్ టు గెథర్ అధ్యక్షా మనకు రావలసిన కోటా కూడా రావడం లేదు. అది కూడా మీరు తెప్పించలేకపోతున్నారు. ఇంకొక పక్క మన ప్రాజెక్టులు. ఈ రాష్ట్రంలో పెట్టిన ప్రాజెక్టులు, మన అవసరాలకు మనం ఉపయెగించుకోకుండా, మనకు కరెంట్ ఇచ్చే పని లేకుండా వేరే రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారు. రాబోయే రోజులలో ఇంకా ఇబ్బంది తీసుకొచ్చే పరిస్థితికి తెస్తున్నారు. గ్యాస్

అలకేషన్ అని చెప్పారు. గ్యాస్ అలకేషన్‌లో, సెంట్రల్ లో మన రాష్ట్రానికి సంబంధించిన మంత్రి ఉండి సకాలంలో గ్యాస్ ఇవ్వలేకపోయారంటే దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలో మీరే ఆలోచించాలి. వీటన్నింటి వల్ల పవర్‌కట్ వచ్చింది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : ఆ డిస్‌ప్యూట్ వచ్చింది గెయిల్, రిలయన్స్ వారి మధ్యలో అధ్యక్షా. ఇందులో మినిస్టర్‌కి సంబంధం లేదు. ఆ డిస్‌ప్యూట్ సార్ట్ అవుట్ చెయ్యాలి. మనకు ఇచ్చింది ఏమిటి, గెయిల్ నుండి వచ్చింది ఏమిటో చూసి రిలయన్స్‌కి ఇచ్చి రిలయన్స్ నుండి మనం తీసుకుంటున్నాము. వారి మధ్య డిస్‌ప్యూట్ రావడం వల్ల మనకు షార్టేజ్ వచ్చింది. మినిస్టర్ గారు ఇంటర్‌ఫియర్ అయి, వాళ్లతో మాట్లాడి సార్ట్ అవుట్ చేసి అగ్రిమెంట్ అవ్వమని చెప్పాము. I think రేపటికి అయిపోతుంది. అలాట్‌మెంట్‌లో మినిస్టర్ నుండి ఎటువంటి పొరపాటు లేదు. వారికి వచ్చిన డిస్‌ప్యూట్ వల్ల మనకు ఇబ్బంది వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, గ్యాస్ షార్టేజ్ వచ్చిందని అన్నారు. మంత్రి అనుకుంటే ఆ నాలుగు రోజులు కట్ లేకుండా ఇచ్చే అవకాశాలున్నాయి. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. వాళ్లిద్దరి మధ్యలో డిస్‌ప్యూట్ రావచ్చు. ఇలాంటి సందర్భాలలో చాలా చేసాము. వాళ్లిద్దరి మధ్యలో డిస్‌ప్యూట్ ఉంది కాబట్టి మాకు కరెంట్ రాలేదని ఎక్స్‌క్యూజ్ చేయమనే పరిస్థితికి వచ్చారు. నేను మీ విజ్ఞతకి వదిలిపెడుతున్నాను. ఏప్రిల్ మొదటి తేదీ నుండి ఇవన్నీ నెట్‌లో పెడతామని, టెక్నాలజీని ఉపయోగించామని చెబుతున్నారు. ఈ టెక్నాలజీ ఆ రోజు నుండీ ఉంది. హైదరాబాద్‌లో ఇక్కడ కూర్చుంటే రిమోట్ ఏరియాలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఆన్ చేయడం, ఆఫ్ చేయడం, మీటర్ రీడింగ్ ఇక్కడి నుండి చూసే టెక్నాలజీ ఆ రోజులలోనే ఉంది. లక్ష్మయ్య గారు ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. ఇవన్నీ పవర్ సెక్టార్‌లో మీరు తీసుకున్న నిర్ణయాల వల్ల, మీ అసమర్థత వల్ల, మీరు సమయానికి డబ్బులు ఇవ్వనందువల్ల డిపార్ట్‌మెంట్ నిర్వీర్యం అయ్యింది. డిపార్ట్‌మెంట్ దెబ్బ తిన్నది. గ్రామీణ ప్రాంతాలలలో కూడా మీరు రాత్రి పూట కరెంట్ ఇస్తున్నామంటున్నారు లేదంటే పగటి పూట అయిదు గంటల కరెంట్ ఇస్తామంటున్నారు. మీరు ఒక హౌస్ కమిటీని వెయ్యండి. ఆల్ పార్టీస్ నుండి పంపించండి. మీరు జిల్లాలకు పంపించండి. రైతాంగం, గ్రామీణ ప్రాంత ప్రజలు కరెంట్ బ్రహ్మాండంగా వస్తుంది అని అంటే నేను క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఎక్కడా కరెంట్ రావడం లేదు. చాలా ఇబ్బందులున్నాయి. మీకు ధైర్యం ఉంటే మనమే వెళ్దాము రండి. వాస్తవాలు తెలుసుకునే అవకాశాలున్నాయి. ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఆయనేదో పాపం ప్రజల నుండి ఎన్నుకున్నారని, బ్రహ్మాండంగా చెప్పారు. ఒక్కసారి కూడా మీ పేరుతో ఎలక్షన్స్ జరగలేదు. యస్, నేను బాధ్యత తీసుకుంటున్నాను. ఒక పార్టీ అధ్యక్షుడిగా మంచి చెడులకు నేను బాధ్యత తీసుకుంటున్నాను. మొన్న కూడా మీరు చూసారు. రాజకీయ పార్టీల గురించి మాట్లాడుతున్నారు. 1994-2004 వరకూ మీరు గెలవ లేదు. 1994 సంవత్సరంలో మీరు 26 సీట్లు గెలిచారు. ప్రతిపక్ష పార్టీ హోదా కూడా రాలేదు. కేంద్రంలో ఇదే కాంగ్రెస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు పవర్‌లో రాలేదు. సెంట్రల్‌లో మీరు చూస్తే ఎన్.డి.ఏ వంటి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. మూడవ విషయం గుర్తుపెట్టుకోవాలి.

మ.1.50

ఈరోజు కూడా మీరు ఒక మాట అన్నారు. మీకు సోనియా గాంధీ దయవల్ల ముఖ్యమంత్రి పదవి వచ్చింది తప్ప ప్రజల దయ వల్ల కాదు. నేను పెద్ద నాయకుడినని అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి అయి

నాలుగు నెలలు గడవక ముందే ఎగిరెగిరి పడుతున్నారు కిరణ్‌కుమార్ రెడ్డి గారూ. ఆ విషయం గుర్తు పెట్టుకోండి. మీతో నాకు పోటీ లేదు, కంపారిజన్ అంతకన్నా లేదు. సోనియా గాంధీ అనుకొంటే ముఖ్యమంత్రిగా ఉంటారు, ఆమె అంగీకారం లేకపోతే ముఖ్యమంత్రిగా ఉండరు. ప్రజల ఆమోదంతో ప్రజల సహకారంతో నేను ముఖ్యమంత్రిని అవుతాను తప్ప ఎవరి దయా దాక్షిణ్యాలవల్ల కాదని తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులు చప్పట్లు కొట్టసాగారు)

(అధికార పక్ష సభ్యులు అంతరాయం కలిగించసాగారు)

మాకు హైకమాండ్ ప్రజలు. ఈ ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీకి హైకమాండ్ ఢిల్లీలో ఉండే సోనియా గాంధీ తప్ప ఇంకొకరు కాదు. అలాంటి విషయాలు గుర్తు పెట్టుకోండి, రాజకీయాలు మాట్లాడవద్దండీ. మీ చేతగానితనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు. ప్రజలు కష్టాలు పడుతున్నారు. ప్రజలు మాకు ఏ బాధ్యత అప్పగిస్తే ఆ బాధ్యతలు నిర్వర్తించడానికి నేను సిద్ధంగా ఉన్నాను తప్ప నాకు భేషజాలు లేవు. ఇవన్నీ గుర్తు పెట్టుకోవాలని నేను ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైంది. కరెంట్ విషయంలో ఈ ప్రభుత్వం ఇంకా దారుణంగా విఫలమైంది. సభలో ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవం కాదు. ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్ రంగం పూర్తిగా ఫెయిల్ కావడం అనేది వాస్తవం. ఆ విధంగా మీరు చూసినపుడు భారతదేశంలోనే ఒక ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని ఈరోజు ఈ ప్రభుత్వ విధానాల వల్ల, వీరు చేసిన నిర్లక్ష్యాల వల్ల పూర్తిగా నష్టపోయింది. రైతులు నష్టపోతున్నారు , వినియోగదారులు నష్టపోతున్నారు. పరిశ్రమలు నష్టపోయే పరిస్థితి వచ్చింది. మీరు చాలా భయంకరమైన పరిస్థితిని తీసుకొచ్చారు. మేం ఎంత చెప్పినా, ఎన్ని కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇచ్చినా ఈ ప్రభుత్వం లెక్కచేయకుండా, లక్ష్య పెట్టకుండా రాజకీయంగా దాడులు చేయాలనుకుంటున్నది. అదే చేయాలనుకుంటే ఇంకా ఎక్కువగా మేం చేయగలుగుతాం . ఈ ప్రభుత్వ విధానాల వల్ల, అసమర్థత వల్ల, అవినీతి వల్ల విద్యుత్ రంగంలో చాలా సమస్యలు వచ్చాయి. ప్రజలు నష్టపోతున్నారు. వీరి విధానాలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(తెలుగుదేశం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అసెంబ్లీ సంప్రదాయం ప్రకారం వారు సభనుంచి వెళ్లిపోయిన తరవాత నేను మాట్లాడకూడదు. వారు ఉన్నప్పుడే మాట్లాడతాను. నేను వాస్తవంగా కాంగ్రెస్ దయవల్ల, సోనియా గాంధీ దయ వల్ల నేను ముఖ్యమంత్రి అయ్యాను. పార్టీని నమ్ముకొని ఉన్నాను కాబట్టే ముఖ్యమంత్రిని అయ్యాను. నేను పిల్లను ఇచ్చిన మామను మోసం చేసి, వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రిని కాలేదు.

(అధికార పక్ష సభ్యులు చప్పట్లు కొట్టసాగారు)

పార్టీ బలం పైన పార్టీ చేసింది కాబట్టే అయ్యాను. పార్టీ సోల్జర్‌ను కాబట్టే ముఖ్యమంత్రినయ్యాను. నేను వెన్నుపోటు వల్ల కాలేదు, పిల్లను ఇచ్చిన మామను మోసం చేసి కాలేదు. ఎవరైతే రాజకీయ భిక్ష పెట్టారో ఆయనను మోసం చేశారు, ఎవరైతే పిల్లను ఇచ్చి రాజకీయంగా భిక్ష పెట్టారో వారిని మోసం చేశారు. నేను ఆయన దగ్గర నీతులు నేర్చుకోవలసిన అవసరం లేదు. ప్రత్యేకంగా నాకైతే అసలే లేదు. పార్టీ కోరినంత వరకు

మా శాసన సభ్యులు కోరినంత వరకు, సోనియా గాంధీ గారు కోరినంత వరకు నేను ముఖ్యమంత్రిగా ఉంటాను. వారు వద్దు అంటే నేను ఒక్క క్షణం కూడా ఉండను. పార్టీకి కట్టుబడి ఉన్నవాడిని, రాబోయే కాలంలో కూడా పార్టీకి కట్టుబడి ఉంటాను. నేను వలస పక్షిని కాదు. పార్టీ మార్చేవాడిని కాదు. కాన్‌స్టిట్యుయెన్సీ మార్చేవాడిని కాదు. ఎవరి దగ్గరా మోసం చేసేవాడిని కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

శ్రీ జి.మల్లేశ్: అధ్యక్షా, అతి ముఖ్యమైన సమస్యపైన గౌరవ ముఖ్యమంత్రి గారు, అదే విధంగా మంత్రి పొన్నాల లక్ష్మయ్య గారు చాలా చక్కటి జవాబు చెప్పారు. మీరు ముఖ్యమంత్రిగా నైనా, మరో పదవిలో ఉన్నా మంచి పేరు తెచ్చుకోవాలని నేను విశ్వసిస్తున్నాను. అయితే ముఖ్యమంత్రి గారు పదవిని అలంకరించిన సందర్భం కిరికిరి. కిరికిరితో వచ్చిన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు కష్టాలలో ఉన్నారనే మాట వాస్తవం. నేనొక విషయం మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు అంతరాయం కలిగించసాగారు)

దానివలన ప్రజలకు మంత్రి గారు చెప్పిన దానిలో ఎక్కడా ఎలాంటి సమస్యలు లేవు, అంతా సవ్యంగా జరుగుతోందని, ధగ ధగా మెరిసిపోతుందనే మాదిరిగా సహజ ధోరణితో చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల సమీపంలో ఎల్లంపల్లి దగ్గర విద్యుత్ టవర్లు కూలిపోయి తూర్పు జిల్లా అంతా 14 లక్షల మంది 12 రోజులు అంధకారంలో ఉన్న మాట వాస్తవం కాదా? అదే రకంగా అనేకమైన ప్రాంతాలలో విద్యుత్ ఉద్యోగులు సరైన సంఖ్యలో లేక, మూడు ఫేజుల విద్యుత్ ఇవ్వక, విద్యుత్ సంస్థలలోని ఇంజనీర్లను సరిగా నియమించక కరెంటు లేక రైతులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం.

( సభ్యులు శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డిచే అంతరాయం)

మాకు ఇమ్మిడియట్‌గా ప్రభుత్వాన్ని బద్నాం చేసి అధికారంలోకి వచ్చే శక్తి లేదు. అందుకోసం నేను ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. వాస్తవానికి అనేక సమస్యలు విద్యుత్ రంగంలో ఉన్నాయి. సరైన కింది స్థాయి ఇంజనీరింగ్ సిబ్బంది లేక, ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయకపోవడంతో వ్యవసాయదారులు చాలా కష్టాలు పడుతున్నారు. విద్యుత్ కోతల వల్ల పరిశ్రమలకు కూడా ఇబ్బంది ఎదురవుతున్నది. మీకూ మంచిది, మాకూ మంచిది, ప్రజలకు మంచిది కాబట్టి విద్యుత్ సమస్యల మీద హౌస్ కమిటీని వేయాలని కోరాం. ప్రభుత్వం అందుకు అంగీకరిస్తుంది కాబట్టి మేం కూడా వాకౌట్ చేస్తున్నాం.

(సీపీఐ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: హౌస్ కమిటీ వేయమని వాకౌట్ చేస్తున్నారా మీరు? Very strange.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రం మొత్తంలో కరెంటు కోత సమస్య పైన రైతాంగం గానీ, ఇతర ప్రజలు కానీ బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ కోతలను నివారించడానికి చేపట్టవలసిన చర్యలు ఏమిటి? రైతులు నష్టపోకుండా వారు నష్టపోకుండా ఏ విధంగా కాపాడాలనే దాని మీద ఇక్కడ చర్చించుకుంటున్నాం. చివరకు ఎవరి పవర్ ఎంత అని అసలు పవర్ సమస్యను పక్కన పెట్టి మీ పవర్ ఎంత, మా పవర్ ఎంత అనే దాకా వచ్చింది. అందుకని దానిపైన కూడా పవర్ ఏమిటో చూపించుకున్నారు. ఎవరి పవర్‌ను వారు గట్టిగానే మాటల ద్వారా చూపించారు. ముఖ్యంగా దయచేసి ఈ సమావేశాల తర్వాత జిల్లాల వారీగా ఇక్కడ ఉన్న

అధికారులు వెళ్లి రైతులతో మాట్లాడి వాస్తవంగా కరెంట్ కోత ఉన్నదా, లేదా? పంటలు పాడవుతున్నాయా, లేదా అని తెలుసుకోమని ఆదేశించండి. వెంటనే తెలంగాణ, రాయలసీమ జిల్లాలో కరెంట్ మీద ఆధారపడి ఎక్కడెక్కడ వ్యవసాయం చేస్తున్నారో అక్కడ మేం చెప్పింది వాస్తవమా, కాదా అని మీరు చూడండి. రైతులు కూడా కరెంట్ మాకు అవసరం లేకుండా ఎక్కువ ఇవ్వండని కోరినా, ఇస్తే వారు ఏమి చేసుకుంటారు? తింటారా, తాగుతారా? పంటలు నష్టపోకుండా అవసరమైన కరెంటును సప్లై చేయాలని కోరుతున్నారు. మంచి నీటి పథకాలలో నీరు ఉండి, పైప్‌లైన్లు ఉండి, ఓవర్ హెడ్ ట్యాంక్ ఉండి పవర్ సప్లై లేకపోవడంతో పథకాలు నడవడంలేదు. ఉదాహరణకు మా దగ్గర వాడపల్లిలో 50 గ్రామాలకు కృష్ణా నది నుంచి తాగునీరు సరఫరా అయ్యే పథకం కరెంట్ సరఫరా లేక పది గ్రామాలకు కూడా సరఫరా చేయలేకపోతున్నారు. నేను ఆ స్కీం గురించి సంవత్సరన్నర కాలం నుంచి చెబుతున్నాను. కనీసం 16 గంటలపాటైనా ఆ స్కీముకు విద్యుత్ ఇచ్చినట్లయితే తాగునీరు ఆ గ్రామాలకు అందుతుందని కోరాను, కానీ ఆ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. మంచినీటి పథకాలకు గానీ, రైతులకు వ్యవసాయం కోసం గానీ, విద్యార్థులకు చదువుల కోసం అవసరమైన విద్యుత్‌ను అందించకపోవడంవల్ల విద్యార్థులతో పాటు సామాన్య ప్రజలు, రైతులు నష్టపోతున్నారు. మేం చెప్పేది వాస్తవం అవునో, కాదో జిల్లాల వారీగా, ప్రాంతాల వారీగా వెళ్లి స్వయంగా సమీక్ష చేయండి. అవసరమైన కరెంటు కోత లేకుండా ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా విద్యుత్ సంస్థలలో అవసరమైన సిబ్బంది లేరు. అసిస్టెంటు ఇంజనీర్లు, లైన్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉండడంతో చాలావరకు ఇబ్బంది ఎదురవుతున్నది. ఇపుడు బడ్జెట్ సమావేశాలు ఏ విధంగా కొద్దిసేపు నడవడం, వాయిదా పడడం, మరలా కాసేపు నడవడం, తిరిగి వాయిదా పడడం జరుగుతోందో, అలాగే కరెంటు కూడా అదే పద్ధతుల్లో సరఫరా అవుతోంది. కొద్ది సేపు సరఫరా కావడం, బ్రేక్ రావడం, మరలా రావడం, తిరిగి బ్రేక్ రావడం జరుగుతుంది. ఇది వాస్తవం. కాబట్టి సరిపోయినంత సంఖ్యలో సిబ్బందిని అనగా ఏ.ఇ., లైన్‌మెన్లను నియమించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మ.2.00

9 గంటల కరెంట్ సప్లై గురించి మేము అడిగాం. కానీ గౌరవ మంత్రి గారు గానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు గానీ ఆ విషయమే ప్రస్తావనకు తీసుకు రావడం లేదు. మీరు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకున్నారు. గత ముఖ్యమంత్రి గారు కూడా ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు కూడా చెప్పారు. 9 గంటల కరెంట్ సప్లై ఇవ్వడానికి కావలసిన ప్రయత్నం చేస్తున్నారా, లేదా ఆ విషయం కూడా చెప్పలేదు. ముందస్తు ఆలోచన లేకపోవడం వలన సాంకేతిక లోపాల వల్ల కొన్ని పవర్ ప్రాజెక్ట్‌లో జనరేషన్ జరగడం ఆగిపోయింది. ఈ పరిస్థితి రాకుండా ఎందుకు మీరు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేక పోయారో చెప్పలేదు. అందువల్ల అడిగిన వాటికి సరియైన సమాధానం రాలేదు కాబట్టి నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు)

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): جناب ڈپٹی اسپیکر صاحب! میری دو ہی باتیں ہیں، ایک تو یہ کہ City MLAs کی میٹنگ فوری بلائی جائے۔ کون سے کام کئے گئے، اور کون سے کام نہیں کئے گئے، تفصیلی رپورٹ ہم اس میٹنگ میں آپ کے سامنے رکھیں گے۔ اور اہم بات تو یہ ہے کہ چیف منسٹر صاحب نے ابھی برقی بلس کی وصولی کے بارے میں کہا۔ ہمارے علاقہ میں کام نہیں ہو رہے ہیں، اور ہم کو خاص طور پر avoid کیا جا رہا ہے۔ اس کا ثبوت یہ ہے کہ چیف منسٹر صاحب کو بھی عہدہ داروں نے misguide کردیا ہے کہ پرانے شہر سے برقی بلس کی وصولی برابر نہیں ہو رہی ہے۔ ابھی دس ممبروں نے یہاں برقی سربراہی کے موضوع پر بات کی، لیکن چیف منسٹر صاحب نے کسی کو بھی نہیں کہا کہ وہ collection کریں۔ پبلک میں یہ تاثر دیا جا رہا ہے کہ پرانے شہر سے برقی بلس کا کلکشن برابر نہیں ہو رہا ہے۔ ہم کو بدنام کرنے کے لئے عہدہ داروں نے چیف منسٹر صاحب کو بھی misguide کردیا ہے۔ کون سے کام کئے گئے، کون سے نہیں کئے گئے، ہم ان کو میٹنگ میں رکھیں گے۔

جناب ڈپٹی اسپیکر صاحب (Mr. Deputy Speaker): تھوڑے اچھے طریقہ سے collection ہوئے جیسا مدد کرنے کے لئے چیف منسٹر صاحب نہ آپ سے کہا۔

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): صاحب! کلکشن کتنا آرہا ہے، وہ نہیں بتاتے، صرف سال بھر سے ہماری ہر بات پر آپ یہی جواب دیتے ہیں کہ کلکشن میں اضافہ ہونا چاہئے۔ کیا آپ اسی لئے پرانے شہر میں کوئی کام نہیں کر رہے ہیں؟ یہ ثبوت ہے آپ کے کام نہ کرنے کا۔ میں منسٹر صاحب سے کہوں گا کہ وہ ایک میٹنگ بلائیں، ہم میٹنگ میں سب باتیں رکھیں گے۔

جناب ڈپٹی اسپیکر صاحب (Mr. Deputy Speaker): چیف منسٹر صاحب آپ کو clarify کریں گے۔

جناب این کرن کمار ریڈی (Sri N.Kiran Kumar Reddy): نہیں، میں کیا بولا صاحب؟ پرانے شہر کے لئے جو development کرنا ہے، وہ ہم پورا کریں گے۔ جو بلس pay کرنا ہے، وہ کم آرہے ہیں، لیکن یہ مسئلہ آپ کے ہاتھ میں نہیں ہے، یہ مجھے معلوم ہے۔ صرف لوگوں کو تھوڑا encourage کرنا ہے تا کہ وہ بلس pay کریں تا کہ پرانے شہر کو زیادہ develop کرنے کے لئے معاون ہو۔ چونکہ پرانے شہر میں illegal connections زیادہ ہیں، اس کے علاوہ میں نے کوئی غلط بات نہیں کی۔ اس حقیقت کو میں نے اسد الدین اویسی صاحب کے سامنے بھی رکھ کر ان سے بھی گزارش کی تھی، اس لئے کہ 800.00 کروڑ میں سے 252.00 کروڑ ہم پرانے شہر میں خرچ کر رہے ہیں۔ اگر system تھوڑا develop ہو تو سب کے لئے اچھا ہوگا۔

میں نے آپ کوصرف ایک مشورہ دیا۔ آپ کو fix کرنے یا criticize کرنے کے لئے میں نے ایک بات بھی نہیں کہی۔ ہوسکتا ہے کہ آپ کوتلگو میں سمجھ میں نہ آیا ہو۔

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): صاحب اس ہاؤز میں 2008ء میں سابقہ منسٹر جناب شبیر علی صاحب نے وعدہ کیا تھا کہ وہ تیس دن میں پرانے شہر میں ٹرانسفارمر ریپیر سنٹر قائم کریں گے، لیکن آج تک وہ سینٹر قائم نہیں کیا گیا۔ پرانے شہر کے ساتھ ایسی بہت سی ناانصافیاں ہیں، آپ ایک میٹنگ بلائیے، ہم پوری تفصیل سے آپ کو رپورٹ دیں گے۔

جناب ڈپٹی اسپیکر صاحب (Mr. Deputy Speaker): ضرور۔

MR.DEPUTY SPEAKER: Minister garu, please note that the point for a meeting with the Honourable Members. Jaya Prakash Narayan garu, straight to the clarifications please.

డా. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా నేను సమయం ఎక్కువ తీసుకోను. ముందుగా కొరత ఉన్నప్పుడు ఖచ్చితంగా యంత్రాంగం రాత్రింబగళ్లు పనిచేస్తున్నారని నాకు తెలుసు. లేకపోతే ఇంత కొరత ఉన్నప్పుడు, ఇన్ని ఒత్తిళ్లు ఉన్నప్పుడు దీన్ని తట్టుకోవడం కష్టం. అందుచేత ఇవాళ, రేపు ఏమి చేస్తారు అనే విషయంలోకి నేను వెళ్లను. ఏదో తంటాలు పడుతున్నాం. గంతకు తగ్గ బొంత. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి నేను కొన్ని నిర్దిష్టమైన అంశాలు తెలియచేస్తాను. దయచేసి ఒకసారి ఆలోచించండి. ఈ క్షణాన సమాధానం నేను ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు.

మొట్టమొదటిది 30 వేల నుంచి 40 వేల మెగావాట్ల మర్చంట్ పవర్ ప్లాంట్స్ 2003 చట్టంను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలోకి వస్తున్నాయి. ప్రతిసారీ మనం దాన్ని గురించి మాట్లాడుకుంటున్నాం. అధ్యక్షా, ఖచ్చితంగా మన రాష్ట్ర అవసరాలు ఎంత మేరకున్నాయి? మర్చంట్ పవర్ ప్లాంట్స్ 2003 చట్టం ప్రకారం రావాలంటే వాళ్లను ఏదో రకంగా ఇరుకున పెట్టడానికి మనకు మార్గాలున్నాయి. ప్రభుత్వం మన చేతుల్లో ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ దగ్గర నుంచి పవర్ ట్రాన్స్‌మిషన్ బిల్లింగ్ అగ్రిమెంట్ దాకా మన చేతుల్లో ఉంది. వాళ్లు ఆకాశం నుంచి తీసుకోవడం లేదు. కాబట్టి విధిగా first right of refusal ఇచ్చి ఈ రాష్ట్రానికి అవసరమైతే మనం ముందుగానే నిర్దేశించిన రేటుకు కొనుక్కునే ఏర్పాటు చేసి ఆ తరువాతనే అమ్ముకునేట్లు చేయటం ఒకటి. రాష్ట్రంలో పొల్యూషన్ లేకుండా ఉండే రీతిన మినిమమ్ పొల్యూషన్ ఉండే రీతిలో 30, 40 వేల మెగావాట్ల నుంచి చాలా గణనీయంగా తగ్గించడం రెండవది. అధ్యక్షా, ఈ రెండూ ఖచ్చితంగా మన అధికార్లు, మన ప్రభుత్వం చేతుల్లో ఉన్నాయి. మనం అంత నిరాశ పడనక్కర్లేదు. దయచేసి దాన్ని లోతుగా పరిశీలించండి. ప్రతిసారీ మనం ఫైరింగుల దాకా వెళ్లడం, పొల్యూషన్ పొందడం, విద్యుత్తును మాత్రం ఎక్కువ రేటుతో కొనడం ఈ పద్ధతి సరియైనది కాదు.

రెండవ విషయం మంత్రి గారి సమాధానంలో, తమిళనాడుకు 31 శాతం సెంట్రల్ సదరన్ గ్రిడ్ నుంచి వెళుతుంటే మనకు 24 శాతం మాత్రమే వస్తున్నది. తమిళనాడు కంటే మనది పెద్ద రాష్ట్రం. పారిశ్రామికంగా వాళ్లు ముందున్న మాట వాస్తవమే. కానీ నాకు గుర్తున్నంత వరకూ.... అది కరెక్ట్ కూడా కాకపోవచ్చు, 29 లేదా

30 శాతం మనకు వచ్చేది. అంటే మనకు వచ్చే శాతం తగ్గినట్లు కనబడుతున్నది. దయచేసి పునః పరిశీలించి మన రాష్ట్రానికి వాటా పెంచే ఏర్పాటు చేయాలి. అది వెంటనే జరగదని నాకు తెలుసు కానీ కనీసం కొత్తగా వచ్చిన జనరేషన్ కెపాసిటీలో మనకు వచ్చినట్లైతే ఆ మేరకు మన జనాభా దామాషా వచ్చేట్లుగా గట్టిగా పోరాటం చేస్తే మనకు న్యాయం జరుగుతుంది. మూడవ విషయం హిందూజాకు సంబంధించి ఇప్పటికి కూడా మంత్రి గారు స్పష్టంగా చెప్పడం లేదు. 25 శాతం ఆఫర్ ఇస్తామంటున్నారు మేము ప్రయత్నం చేస్తున్నాం, ఆపుతున్నాం కుదరలేదని చెబుతున్నారు. ఇందులో రెండు అంశాలున్నాయి. ఒకటి షేర్, ఎంత ప్రభుత్వానికి కొనుగోలు ఒప్పందం ద్వారా వస్తుంది? రెండు ఏ రేటుకు వస్తుంది? నాకు నిర్దుష్టమైన హామీ ఈ సభ నుంచి కావాలి, ఈ సభకు కావాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖపట్నంలో కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి NTPC ఏర్పాటు చేసినటువంటి సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ ఫిక్స్డు కాస్ట్ కంటే ఎక్కువ లేకుండా ప్రతి యూనిట్‌కు పొందుతామా? 25 శాతమా, 30 శాతమా లేదా 70 శాతమా ఆ హామీ రాకపోతే ఇది ఖచ్చితంగా అసంపూర్ణమైన అంశమే. లేకపోతే కొన్ని వేల కోట్ల రూపాయలు నష్టపోతాం.

నాలుగవ విషయం మంత్రి గారు మొన్న అడిగారు, మరలా అడిగారన్నారు. అధ్యక్షా ఇంకో వంద సార్లైనా అడుగుతాను. 24 గంటలు విద్యుత్తును పొందే హక్కు ఈ రాష్ట్ర ప్రజలకు ఉండాలి. ఒక్కరోజులో మీరు అది చేయలేరు. ఒక్క రాత్రితో వచ్చేది కాదు. ముఖ్యమంత్రి గారి నుంచి స్పష్టమైన పథకం కావాలి. అధికార యంత్రాంగం మీద ఒత్తిడి కావాలి. దానికి వనరుల కేటాయింపు కావాలి. ఇదేమీ ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం లేదు. మీరు పెట్టే వెయ్యి కోట్ల పెట్టుబడికి రెండు వేల కోట్ల రూపాయల లాభం వస్తుంది. విద్యుత్తును 24 గంటలు సప్లై చేసే శక్తి మీకు ఉంటే విద్యుత్తుకు వచ్చే రెవెన్యూ ఆదాయం కావచ్చు, పారిశ్రామికీకరణ వల్ల వచ్చే ఆదాయం కావచ్చు, ఉపాధి పథకం వల్ల వచ్చే ఆదాయం కావచ్చు. రాజకీయ లబ్ధి కావచ్చు. అవన్నీ మనకు లాభమే. కాబట్టి దీన్ని ఏదో చేస్తున్నాం, చూస్తున్నాం, ఒక పైలట్ ప్రాజెక్ట్ పెట్టాం, తరువాత ఆలోచిస్తాం, తాత్కాలికంగా ప్రతిపక్ష నాయకులు ఈపూట ఏదో అన్నారని ఈ పూట చూస్తాం...... అధ్యక్షా, ప్రతీ పూటా పరగడుపే. ఈపూటకు చాలా సమస్యలుంటాయి. ఈపూట సమస్యలు రేపటికి ప్రతిబంధకాలైతే ఖచ్చితంగా తప్పే. అది ఈ మాట ఎవరో ఒకరు చెప్పాల్సిన అవసరం ఉంది. దానికి మంత్రి గారు నొచ్చుకోవలసిన అవసరం లేదు. మాకు తెలుసు, విద్యుత్ అవసరాలన్నీ మాకు తెలియదా అంటున్నారు. అధ్యక్షా, తెలిస్తే వెయ్యి యూనిట్ల లోపల మనకు విద్యుత్ వినియోగం ఉండదు. తెలిస్తే ఇప్పటికే బాగా చేస్తున్నామనే భావం మనలో ఉండదు. తెలిస్తే ఈ రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో వేలాది మెగావాట్ల సొంత జనరేషన్ కెపాసిటీ ఉండదు. ఇవేళ రాష్ట్రంలో పరిశ్రమలు పెడితే సొంత జనరేషన్ లేకుండా పరిశ్రమలను పెట్టేవాళ్లున్నారేమో చూడండి. ఒక్కళ్లను ధైర్యం చేయమనండి. కిరణ్‌కుమార్ రెడ్డి గార్ని అడగండి. వారికి పారిశ్రామిక రంగం గురించి పూర్తిగా తెలుసు. ఎవరన్నా ఒక్కళ్లు పరిశ్రమ పెట్టాలంటే గవర్నమెంటు మీద ఆధారపడకుండా సొంతంగా పెట్టిన దమ్ములున్నాయా? అధ్యక్షా, పరిశ్రమలను పెట్టలేకపోతే ఎట్లా? డబ్బులిచ్చేది వాళ్లు. సంపద సృష్టించేది వాళ్లు. ఉపాధిని కల్పించేది వాళ్లు. ఆదాయాన్ని కల్పించేది వాళ్లు. కాబట్టి ఖచ్చితంగా పారిశ్రామిక రంగంలో ఈవేళ రాష్ట్రంలో ఎంత జనరేషన్ కెపాసిటీ సొంతంగా వాళ్లు పెట్టుకోవలసి వచ్చింది, ఆ వివరాలు దయచేసి సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

మెట్రోపాలిటన్ వాటర్ సప్లై బోర్డు అధ్వాన్న స్థితిలో ఉంది. దయచేసి ఎలక్ట్రిసిటీ బోర్డుల దగ్గర, డిస్కమ్‌ల దగ్గర ఉన్న బిల్లింగ్ డేటా వాటర్ సప్లై బోర్డుకిచ్చి... ఎందుకంటే వాటర్ సప్లై ఉంటే వాళ్లకు విద్యుత్తు సప్లై కూడా ఉంటుంది. విద్యుత్ సప్లై విషయంలో వారిని మెచ్చుకోవాలి. అక్కడక్కడ కొన్ని పొరపాట్లు

జరుగుతున్నా వాటర్ సప్లైతో పోలిస్తే మీటరింగ్, బిల్లింగ్ ప్రాపర్‌గా ఉంది. వాటర్ సప్లై బోర్డు అధ్వాన్నంగా ఉంది. ఈ రెండూ reconcile చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు వాటర్ సప్లై బోర్డుకు అధ్యక్షులు కూడా కాబట్టి ప్రత్యేకంగా ఆ పని చేపట్టవలసిందిగా కోరుతున్నాను. చివరగా మా సొంత నియోజక వర్గానికి చెందినది. 220 కిలోవాట్ల సబ్‌స్టేషన్‌కు సంబంధించి సంవత్సరమున్నర నుంచి నేను శతధా పోరుతున్నాను. ఇంత వరకూ దాని పని ప్రారంభం కాలేదు. అక్కడ కోట్లాది రూపాయల రెవెన్యూ వస్తోంది. అధ్యక్షా, మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియచేస్తున్నాను, అక్కడెవరన్నా బిల్లులు కట్టక పోతే విద్యుత్ అధికారులతో బిల్లు కట్టక పోతే మీరు విద్యుత్తును కట్ చేసేయండి, తప్పు చేస్తే శిక్షించండి అని నేనే చెబుతున్నాను. ఇల్లీగల్ కనెక్షన్లుంటే జైలుకు పంపించండి అని నేనే చెబుతున్నాను. కానీ విద్యుత్తుకు మేము డబ్బులు కడుతున్నప్పుడు మాకెందుకు 220 కిలోవాట్ల సబ్‌స్టేషన్ ఇవ్వడం లేదు? ఎందుకని శాంక్షన్ ఉంది, ప్లాన్‌లో ఉందని చెబుతున్నారు. వెంటనే అది ప్రారంభం కావాలి. ఆరు నెలల్లో పని పూర్తి కావాలి. ఆ హామీ నిర్దిష్టంగా మంత్రి గారిని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మ.2.10

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, క్లారిఫికేషన్స్‌లో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, జి. మల్లేష్ గారు, జూలకంటి రంగారెడ్డి గారు ముగ్గురూ మాట్లాడారు. సరే వాళ్లు ముగ్గురూ బయటకు వెళ్లిపోయారు. వెళ్లిపోయినా ఇదేదో హౌస్ కమిటీ వేయడం లేదనే ఉద్దేశంతో ఒక సభ్యుడు, వాడపల్లి కృష్ణా వాటర్ సప్లై విషయంలో చాలా రోజుల నుంచి చెప్పినా 10 గ్రామాలకు కూడా నీళ్లు రావడం లేదనే కారణం చూపెడుతూ, కరెంటు విషయం కాదంటూ రంగారెడ్డి గారు బయటకు వెళ్లిపోయారు. ఈ వాడపల్లి విషయంలో నేను వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను సరిచేసే ప్రయత్నం చేస్తాను. ఒక ఐసోలేటెడ్ ఇన్సిడెంట్‌ను ఆ రకంగా చూపెట్టడం భావ్యమా అని నేను అడుగుతున్నాను.

అదే విధంగా పాషా ఖాద్రీ గారు 2008 లో ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ల విషయంలో ఒక కేంద్రం కావాలన్నారు, ఆ విషయంలో మాట్లాడతాము. గతంలో మాదిరిగా ఇప్పుడు చేస్తున్న పనుల గురించి ఇంకా వారి సూచనలు తీసుకోవడానికి వెంటనే ఒక సమావేశం కూడా ఏర్పాటు చేసి వారితో చర్చించి పూర్తి చేస్తాం. తరువాత జయప్రకాశ్ నారాయణ్ గారు దాదాపు 7 అంశాల మీద ప్రశ్నలు అడిగారు. 32, 40 వేల మెగావాట్ల మర్చంట్ పవర్ ప్లాంట్ల విషయంలో ఫస్ట్ రైట్ రాష్ట్రానికుండాలని, కానీ ఈ విషయంలో 2003 విద్యుత్ చట్టం అడ్డంకిగా మారుతున్న విషయాన్ని దృష్టిలో వుంచుకుని రాష్ట్ర ప్రభుత్వం కొంచెం ఒత్తిడి తీసుకురావడానికి చేసే ప్రయత్నం కూడా జరుగుతున్నదనే విషయాన్ని తెలియజేస్తూ, అదే విధంగా no pollution or no pollution వుంటే మంచిదనే విషయాన్ని కూడా అంగీకరిస్తూ, ఆ దిశలో చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని చెబుతున్నాను. అదే విధంగా తమిళనాడుకు 34 శాతం, మనకు 28, 29 శాతం పవర్ డిస్ట్రిబ్యూషన్ వుంది, మరి ఇది ఏ రకంగా వచ్చిందంటే దాని వివరాలు ఖచ్చితంగా చెప్పాలంటే ఏ రకంగా సెంట్రల్ పవర్ అలోకేట్ అవుతుందో, ఆ ఫార్ములా ప్రకారం చేస్తున్నారే తప్ప, విచక్షణాధికారంతో చేసే కార్యక్రమం కాదని నేను అనుకుంటున్నాను. ఆ రకంగా స్పష్టమైన సమాచారం నేను అందజేస్తాను.

అదే విధంగా హిందూజా విషయం మళ్లీ అడుగుతున్నారు. 1997 లో ఆలోచన వచ్చిన ఈ ప్రాజెక్టు 2001 లో ప్రారంభించడానికి సంకల్పించి కార్యక్రమాలు మొదలుపెడితే, 2003 లో కొత్త చట్టం వచ్చిన

నేపథ్యంలో ఇది వివాదాల మధ్య నలిగిపోవడం వల్ల సెంట్రల్ ఎలక్ట్రికల్ అథారిటీ ఆ ప్రాజెక్టు కాస్టు ఎక్కువగా వుందని అంగీకరించని నేపథ్యంలో, ఆ ప్రాజెక్టు కాస్టు సింహాద్రితోబాటుగా మనం 2004 కంటే ముందే ఒప్పందం చేసుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, తదుపరి కొత్త చట్టం రావడం, తరువాత ఆ ఒప్పందం అమలులో లేకపోవడం, దాన్ని రెవ్యూ చేయకపోవడం, రెవ్యూ చెయ్యాల్సిన పరిస్థితులు లేకపోవడం వల్ల జరుగుతున్న వివాదమనే విషయాన్ని తెలియజేస్తూ, అలాగే న్యాయస్థానాలలోకి వెళ్లే విషయాల్లో ఇది కాలయాపన జరిగింది. అయినప్పటికీ కొత్త చట్టం వచ్చిన తరువాత కూడా వాళ్లు 25 శాతం పవర్ ఇస్తామని చెప్పినప్పటికీ కూడా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు దాని మీద ఒప్పుకోకుండా ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నది. ఈ విషయంలో కోర్టు నుండి తుది నిర్ణయం వచ్చిన తరువాత ప్రభుత్వ ప్రకటన వుంటుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఇండస్ట్రియల్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, బిల్లింగ్ డేటా ఈ రెండు విషయాలతోబాటు, 220 K.V. Electricity sub-station at JNTU కి సంబంధించి సైట్ అవైలబిలిటీ విషయంలో కొంత సమస్య ఉత్పన్నమౌతున్నందున ఆలస్యమౌతున్నది. దీన్ని పరిష్కరించే విషయంలో సభ్యుల సహకారం కూడా తీసుకుంటాము. ఈ సమస్య పరిష్కారమైతే, వెంటనే 220 కె.వి. సబ్ స్టేషన్ తప్పనిసరిగా ఆ ప్రాంతంలో నిర్మించడానికి అవకాశాలున్నాయని చెబుతున్నాను.

తరువాత చంద్రబాబు నాయుడు గారు as usual గా రిఫార్మ్స్ నేనే తీసుకువచ్చాను. రిఫార్మ్స్ వల్లనే ఇవన్నీ జరుగుతున్నాయి అని చెబుతూ పూర్తి సమాచారం వినకుండా, ఏదో నిరసన రూపంలో ముఖం చాటేసే రీతిలో సభ నుండి బయటకు వెళ్లిపోవడం వారికే చెల్లుతుంది తప్ప మరొకటి కాదు. సుదీర్ఘ రాజకీయ అనుభవం వుండి, ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని నిలదీసే రీతిలో చేస్తుండే పరిస్థితిలో, ప్రభుత్వ విధానాలను గాని, ప్రభుత్వ కార్యక్రమాలను గాని వినలేని పరిస్థితుల్లో అంటే దానికి అర్థం మరొకటి కాదేమో! ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు. వారేదో లెక్కలు చెప్పారు. ఇంత ఖర్చుబెట్టారు, అంత ఖర్చుబెట్టారు, ప్రభుత్వం తక్కువ ఖర్చుబెట్టిందని చెప్పారు. 1989 నుండి 2009-2010 వరకు నా దగ్గర వివరాలున్నాయి. మరి ఆ వివరాలను మీ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందని చెబుతూ, ఈ సమాచారాన్ని వారికి కూడా నేను అందజేస్తాను. ఇటువంటి అసంబద్ధపు, అవాస్తవ మాటలు చెబుతుంటే నేను మళ్లీ గతంలోకి వెళ్లాల్సి వస్తుంది, ఆ ప్రయత్నం చేయకూడదని సెలవిస్తున్నాను.

ఈ 7 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ట్రాన్స్‌మిషన్ మెరుగుదలకు 3,172 కోట్లు, డిస్ట్రిబ్యూషన్ విషయంలో 10,219 కోట్లు వెరసి 13,394 కోట్లు దాదాపు 6 సంవత్సరాల కాలంలో until 2009 & 2010 కాలంలో ఖర్చుబెడితే, 9 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం ప్రభుత్వంలో కేవలం 7,400 కోట్లు అంటే సగటున ఎంతౌతుందనేది మీకు లెక్కలు వేసి చూపించాల్సిన అవసరం లేదనుకుంటాను. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 2006-2007 నుంచి 2010-2011 వరకు, 2006-2007 లో 14 వందల 5 కోట్ల ట్యారిఫ్ సబ్సిడీ, అదే విధంగా 2007-2008 లో 11 వందల 75 కోట్ల సబ్సిడీ, 2008-2009 లో 12 వందల 2 కోట్ల సబ్సిడీ, 2009-2010 లో 3 వేల 5 వందల 5 కోట్ల సబ్సిడీ, 2010-2011 లో 3 వేల 945 కోట్ల సబ్సిడీ అంటే 11,232 కోట్ల రూపాయలు ఈ 5 సంవత్సరాలకు గాను కేటాయించిన విషయం గుర్తుచేస్తున్నాను. రైతులను ఆదుకోవడానికి పీక్ లోడ్ సమయంలో కరెంటు సరఫరాలో అంతరాయం కలగకుండా వుండటానికి, పంటలు ఎండిపోకుండా వుండటానికి, రైతులను ఆదుకోవడానికి 2007-2008 లో 1,250 కోట్లతో ఎక్కువ ధరకు కరెంటు కొనడం, 2008-2009 లో 2,183 కోట్లకు కరెంటు కొనుగోలు చేయడం, 2009-2010 లో 2,535

కోట్లు ఖర్చుపెట్టడం, 2010-2011 లో 550 కోట్లు అంటే 6,523 కోట్లతో ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేసి, రైతాంగాన్ని ఆదుకున్న చరిత్ర, సాక్ష్యం ఈ ప్రభుత్వానిదని గుర్తించాల్సిన అవసరముంది. అంటే ఈ 5 సంవత్సరాల కాలంలో 17,755 కోట్ల రూపాయలు ఈ 28 లక్షల పంపుసెట్ల మీద ఆధారపడి వున్న రైతాంగానికి ప్రభుత్వపరంగా అందజేస్తున్న సహాయాన్ని గుర్తించమని కోరుతున్నాను.

పెద్దలు ప్రతిపక్ష నాయకులు రిఫార్మ్స్ అంటాడు, విజన్ అంటాడు, 2020 అన్నాడు, బడ్జెట్ బాగా పెరిగిందనే మాట కూడా చెబుతున్నాడు. దానికి అనువైన రీతిలో కరెంటు కోసం ఖర్చుపెట్టడం లేదనే రీతిలో నిందారోపణలు చేస్తున్నాడు. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇంత విజన్ వున్నవాడివైతే చంద్రబాబూ.. 2003-2004 నుండి మీ హయాంలో 35 వేల కోట్ల బడ్జెట్ వుంటే, ఇప్పుడు 1 లక్షా 28 వేల కోట్ల బడ్జెట్ అవుతుందనే వ్యూహం గాని, అంచనా గాని, విజన్ గాని మీకు అప్పుడు లేదా? 17,755 కోట్ల రూపాయల సబ్సిడీ రైతులకు అందజేసే అవసరం ముందుగానే మీరు ఊహించినట్లైతే, మాకంటే ముందుగా మీరే ఉచితంగా కరెంటు ఇస్తామనే వాళ్లు కదా**!** మీరు చెప్పేదానికి పొంతన లేదు. ఏదో ఒకటి చెబుతుంటాడు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను నేనే గొప్పగా చేశామంటాడు. నాకు ఒకటి జ్ఞాపకం వస్తోంది. రెండు సంవత్సరాల క్రిందట నేను మా గ్రామానికి వెళితే, నాకు ఓనమాలు దిద్దిన టీచర్ కనపడ్డారు. ఆయన కాళ్లకు నమస్కారం చేస్తే – నువ్వింత పెద్దవాడివయ్యావు, మంత్రివయ్యావు, నాకు చాలా సంతోషంగా వుందని అన్నాడు. కానీ, మొత్తం నేనే చేశాను అని ఆయనంటే దానికేమన్నా అర్థముంటుందా అధ్యక్షా! ఆ రోజు ఒక ఆలోచన చేశాడు. ఈ రోజు ఇన్ని డబ్బులు ఖర్చుబెట్టి, ఇంతమందికైనా మేము సహాయం చేస్తుంటే, ఇది నిరంతరం చేయాల్సిన ప్రక్రియలో భాగంగా, మెరుగైన విధానంతో, మేలైన విధానం కోసం చేసే కష్టం, డబ్బులు కేటాయించడం, ఖర్చుబెట్టడం, పెరుగుతున్న డిమాండుకు అనుగుణంగా చేస్తున్న ప్రక్రియ. ఇదంతా తాను చేసిన దానివల్ల వచ్చిందని చెప్పుకుని కాలం గడపడానికి ప్రయత్నం చేస్తే, ఈ కార్యక్రమాలు అప్పుడెందుకు చేయలేదని అడిగితే వారి నుండి సమాధానం రాదు. ఈ పొంతన లేని వాదన బంద్‌చేసి, ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి ఈ జిమ్మిక్కులు, మాయమాటలు కాకుండా వాస్తవాలు చర్చించడానికి, ఇంకా ఏవైనా మంచి సూచనలిస్తే తప్పనిసరిగా ప్రభుత్వం స్వీకరిస్తుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: The House Adjourned to meet again at 9-00 am to-morrow.

(At 2-18 pm. the House was adjourned to meet again at 9-00 a.m. on 16th March, 2011.)